ఆటల్లో అవినీతి!

క్రీడా నిధుల్లో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ చేతివాటం

- స్కూల్ గేమ్స్ నిర్వహణ ఖర్చులు, బస్ చార్జీలు చెల్లించకుండా దోపిడీ
- కోఆర్డినేటర్‌లకు మొండిచెయ్యి
- విచారణ చేస్తే వెలుగులోకి వాస్తవాలు



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో అవినీతి విజయం సాధించింది. క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే ఎస్‌జీఎఫ్ పోటీలు సెక్రటరీకి వరంగా మారాయి. మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో స్కూల్ గేమ్స్ నిర్వహణకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు స్వాహా చేశారు. తన ఖాతాలో జమ చేసుకున్నారు. దీంతో కోఆర్డినేటర్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ మండల జట్లు విజేతలుగా నిలవాలన్న పట్టుదలతో అవసరమైన శిక్షణ, పోటీలు నిర్వహించిన వారికి మొండిచెయ్యి చూపడం విమర్శలకు తావిస్తోంది.

ఒంగోలు, కార్పొరేషన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతా అస్తవ్యస్తంగా తయారైంది. ఆటల పోటీల నిర్వహణ విషయంలో సెక్రటరీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల స్థాయిలో కోఆర్డినేటర్‌లకు ఇవ్వాల్సిన నిధులు సగం మాత్రమే చెల్లించడంతో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ తీరును పలువురు తప్పుబడుతున్నారు. తమకు రూ.5వేల చొప్పున ఇవ్వాల్సి ఉండగా 2,500 మాత్రమే చెల్లించడం పట్ల ఆవేదన చెందుతున్నారు.

స్కూల్ గేమ్స్ లక్ష్యమిదీ..!

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వారికి తగిన శిక్షణ ఇవ్వడంతోపాటు, అవసరమైన సహకారాన్ని అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసింది. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగా, చెస్, అథ్లెటిక్స్‌తోపాటు 30 విభాగాల క్రీడా పోటీలు ఏటా

మిగతా 6వ పేజీలో

స్మార్ట్ కార్డులు వచ్చేస్తున్నాయ్..

- జిల్లాకు రానున్న 6.61 లక్షల కార్డులు
- చెన్నై నుంచి నేరుగా మండలాలకు చేరిక
- 25 నుంచి పంపిణీకి సన్నాహాలు



ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : తెల్ల రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు జిల్లాకు వస్తున్నాయి. వాటిని మండలాల వారీగా అందించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న తెల్ల రేషన్ కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ కార్డులను ఇవ్వాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో 1,392 రేషన్‌షాపుల పరిధిలో 6,61,141 కార్డులు ఉండగా వాటి స్థానంలో స్మార్ట్ కార్డులను ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. వీటి ప్రింటింగ్‌ను చెన్నైలో ఒక సంస్థకు ప్రభుత్వం అప్పగించగా అది పూర్తిచేసింది. ఈనెల 25వ తేదీ

మిగతా 6వ పేజీలో



రామతీర్థం వద్ద ఉన్న గెలాక్సీ గ్రానైట్ క్వారీలు

గ్రానైట్ పరిశ్రమపై పిడుగు

మన ఎగుమతులపై 50శాతం సుంకం విధించిన ట్రంప్

గెలాక్సీ గ్రానైట్ పరిశ్రమపై ట్రంప్ పిడుగు పడింది. కరోనా, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, గత వైసీపీ ప్రభుత్వ అసంబద్ధ విధానాలతో గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయింది. తద్వారా ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో దక్కాల్సిన ఆదాయంలో సైతం భారీగా కోత పడింది. అలాంటి పరిస్థితుల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న పరిశ్రమకు 'మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు' అన్న చందంగా భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు పెనుభారం అయ్యాయి. ఈ గండం నుంచి ఎలా బయటపడాలో అర్థంకాక ఫ్యాక్టరీల యజమానులు తలలు పట్టుకుంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే గ్యాంగ్‌సా పరిశ్రమలు నడపడం కష్టమనే భావనకు వచ్చేశారు.

- అమలులోకి వచ్చిన 25శాతం పెంపు
- మరో 25శాతం 27నుంచి వసూలు
- గ్యాంగ్‌సా శ్లాబులపై పెనుభారం
- గెలాక్సీతోపాటు ఇంజనీర్డ్ స్టోన్స్‌పై తీవ్ర ప్రభావం
- చైనా బయ్యర్లకు వీసాలు ఇస్తున్నా ముఖంచాటేస్తున్నవైనం
- ముడిరాళ్ల ఎగుమతులపైనా ఎఫెక్ట్



గ్యాంగ్‌సా సైజు స్టోన్ కటింగ్ యంత్రం

గ్యాంగ్‌సా శ్లాబుల ఎగుమతిపై ప్రభావం



అమెరికా విధించిన సుంకాల భారం గ్యాంగ్‌సా శ్లాబుల ఎగుమతిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 50శాతం సుంకాలతో కొనుగోలుకు బయ్యర్లు ముందుకురావడం గగనమైంది. ఈ భారం ఉత్పత్తిదారుడిపై పడుతుంది. అప్పుడు లాభాల సంగతి అటుంచితే ఉత్పత్తి ఖర్చు కూడా దక్కదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులు ఏర్పడతాయని ఊహించ లేదు.

\- శిద్దా బాలాజీ, ఎస్‌వీబీ ఎక్స్‌పోర్ట్స్ యజమాని

చీమకుర్తి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఇప్పటికే కుదేలైన గ్రానైట్ పరిశ్రమపై మరో భారం పడింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒక్కసారిగా పెంచిన సుంకాలతో ఎగుమతులపై భారీ దెబ్బ పడుతోంది. భారతదేశం నుంచి ఎగుమతి అవుతున్న వాటిపై ఇప్పుడు వసూలు చేస్తున్న వాటికి ఏకంగా 50శాతం అదనపు సుంకాలను అమెరికా విధించింది. గురువారం నుంచి 25శాతం అదనం అమల్లోకి వచ్చింది. మిగతా 25శాతం ఈనెల 27 నుంచి అమలు చేయనున్నారు. గెలాక్సీ, కలర్ గ్రానైట్, క్వార్ట్జ్ తోపాటు ఇంజనీర్డ్ స్టోన్స్‌తో తయారయ్యే గ్యాంగ్‌సా సైజు (300బై180ఎఫ్) శ్లాబులు అమెరికాకు ఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. సుంకాల పెంపుతో ఆయా ఉత్పత్తులపై భారం పడుతుంది. గ్రానైట్ కన్నా ఇంజనీర్డ్ స్టోన్స్ ఎగుమతుదారులపై ఎక్కువ ప్రభావం చూపుతోంది. ఇరుదేశాల

మిగతా 6వ పేజీలో



కంభం చెరువులో పెళ్లినాటి దండలను వదులుతున్న నూతన దంపతులు

వైభవంగా తేరాతేజీ ఉత్సవం

- కంభం చెరువు వద్ద ఘనంగా కార్యక్రమం
- అధిక సంఖ్యలో తరలివచ్చిన ముస్లింలు

7



టీచర్ల జీతాలకు లైన్‌క్లియర్

బదిలీ అయిన వారికి పొజిషన్ ఐడీలు సిద్ధం

- పాఠశాల విద్యాశాఖలో కొత్త కేడర్ స్ట్రెంగ్త్
- బకాయిల బిల్లుల సమర్పణకు అవకాశం

ఒంగోలు విద్య, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలో జూన్‌లో బదిలీ అయిన, ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయల జీతాల చెల్లింపులకు ఎట్టకేలకు లైన్‌క్లియర్ అయింది. పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ, టీచర్ల పునఃకేటాయింపుతో వారికి జీతాల చెల్లింపులో జాప్యం జరిగింది. జిల్లాలో 5,248 మంది టీచర్లు బదిలీ కాగా ఉద్యోగోన్నతుల ద్వారా 394 మందికి స్థానచలనం కలిగింది. పాఠశాలల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో ఆరు రకాల స్కూళ్లు తొమ్మిది రకాలుగా మారాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మోడల్ ప్రైమరీ స్కూళ్లకు శ్రీకారం చుట్టింది. కొత్తగా 1, 2 తరగతులను అదనంగా కలిపి హైస్కూళ్లను 1 నుంచి పది తరగతులకు పెంచింది. దీంతో పాఠశాల కేడర్ స్ట్రెంగ్త్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ కారణంగా టీచర్లకు రెండు నెలలుగా జీతాల చెల్లింపులో జాప్యం జరిగింది. ఈ క్రమంలో కొత్త కేడర్ స్ట్రెంగ్త్‌ను నిర్వహించింది. సిబ్బంది, టీచర్లు, హెచ్‌ఎంలకు కొత్త పొజిషన్ ఐడీలు క్రియేట్ కావడంతో జీతాల చెల్లింపునకు సంబంధించిన సమస్య ఒక కొలిక్కి వచ్చింది. ప్రస్తుతం డీడీవోల లాగిన్‌లోని పాత క్యాడర్ స్ట్రెంగ్త్‌ను ఉపసంహరించారు. కొత్త క్యాడర్ స్ట్రెంగ్త్‌ను కేటాయించాలని ఉన్నతాధికారులు సూచించారు. డీడీవో సంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయాలకు

మిగతా 6వ పేజీలో



ఒంగోలు మంగమూరు డొంకలోని అచలానంద ఆశ్రమంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

వైభవంగా వరలక్ష్మీవ్రతం

వరలక్ష్మీ వ్రతాన్ని జిల్లావ్యాప్తంగా మహిళలు శుక్రవారం వైభవంగా జరుపుకున్నారు. వేకువజాము నుంచే పెద్దఎత్తున ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. కొన్నిచోట్ల సామూహిక వ్రతాలు ఆచరించారు.

\- ఆంధ్రజ్యోతి, ఒంగోలు కల్చరల్



అద్భుత్‌కుమార్, పవన్ మృతదేహాల వద్ద బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులు

మృత్యుగుంత

- ఈతకు దిగి ఇద్దరు విద్యార్థుల మృతి
- తల్లడిల్లుతున్న రెండు కుటుంబాలు
- జమ్మిదొర్నాలలో విషాదం

పెద్దదోర్నాల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : చెరువులోని నీటి గుంత ఇద్దరు విద్యార్థులను బలి తీసుకుంది. మండలంలోని చిన్నగుడిపాడులో శుక్రవారం జరిగిన ఈ దుర్ఘటనలో జమ్మిదోర్నాల గ్రామానికి చెందిన పులిగుజ్జు అద్భుత్‌కుమార్ (16), పులిగుజ్జు పవన్ (14) మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జమ్మిదోర్నాల ఎస్సీకాలనీకి చెందిన అద్భుత్‌కుమార్ దోర్నాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, పవన్

మిగతా 6వ పేజీలో

మళ్లీ పెద్దపులి పంజా

వెలగలపాయ ఫారెస్టులో 2 ఎద్దులపై దాడి

- చంపి లోయలోకి లాక్కెళ్లిన వైనం
- 3 నెలల్లో 10కిపైగా మృత్యువాత

కంభం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులి మరోసారి పంజా విసిరింది. బుధవారం రాత్రి గన్నేపల్లి, వెలగలపాయ గ్రామాల మధ్య పోలేరమ్మకొండ (చింతమానుకుంట) అటవీ ప్రాంతంలోకి మేతకు వెళ్లిన రెండు ఎద్దులపై దాడి చేసింది. వాటిని చంపి సుమారు 500 మీటర్లకు పైగా కొండపైన లోయలోకి లాక్కెళ్లింది. ఈమేరకు ఫారెస్టు ఆఫీసర్ అబ్దుల్‌గఫార్ నిర్ధారించారు. వెలగలపాయ గ్రామానికి చెందిన అనుమలకొండ ఏసయ్య, దున్న రమణయ్య తమ రెండు ఎడ్లను మేత కోసం బుధవారం ఉదయం పొలాల్లోకి తోలుకెళ్లారు. కొద్దిసేపటికి వర్షం కురవడంతో రైతులిద్దరూ ఇంటికి వచ్చారు. పొద్దుపోయినా ఎద్దులు ఇంటికి రాకపోవడంతో గురువారం ఉదయం వాటి కోసం అడవిలో గాలించారు. కొండలోయలో రెండు ఎద్దుల కళేబరాలు కనిపించాయి. ఫారెస్టు అధికారులకు తెలియజేయడంతో శుక్రవారం వచ్చి పరిశీలించారు. పెద్దపులి పాదముద్రలు సేకరించారు. సమీప ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నష్టపోయిన వారికి పరిహారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం

మిగతా 6వ పేజీలో



పెద్దపులి చంపిన ఎద్దు కళేబరాన్ని పరిశీలిస్తున్న అటవీ అధికారులు



వెనక్కి పంపినవే అధికం!

- దక్షిణాది పొగాకు మార్కెట్లో విచిత్ర పరిస్థితి
- కలిగిరిలో 56.85శాతం బేళ్ల తిరస్కరణ
- పలు కేంద్రాల్లో భారీగానే..

ఒంగోలు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : దక్షిణాది పొగాకు మార్కెట్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. నిత్యం పెద్దసంఖ్యలో బేళ్ల తిరస్కరణలు, వాటిలో 90శాతానికిపైగా నోబిడ్‌లు ఉంటున్నాయి. శుక్రవారం ఒక వేలం కేంద్రంలో ఏకంగా 56.85శాతం

మిగతా 6వ పేజీలో



రక్షానుబంధం

- అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమకు ప్రతిరూపం
- తరాలుమారినా తరగని సంప్రదాయం
- నేడు రాఖీ పౌర్ణమి

7లో

ఆటల్లో అవినీతి

(5వ పేజీ తరువాయి)

నిర్వహించి వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చేయడమే ఎస్‌జీఎఫ్ లక్ష్యం. మొదట మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో అండర్-14, 17 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. అందుకోసం కోసం ప్రభుత్వం మండల స్థాయికి రూ.5వేలు కేటాయించింది.

ఎస్‌జీఎఫ్ సెక్రటరీ చేతివాటం

గతేడాది జరిగిన స్కూల్ గేమ్స్ పోటీలలో మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి నుంచి వెయ్యి మంది వరకు వివిధ విభాగాల్లో పోటీలలో పాల్గొని ప్రతిభ చాటారు. అయితే ప్రభుత్వం విడుదల చేసే నిధులపైనే ఆధారపడకుండా, దాతల ప్రోత్సాహంతో పోటీలను ఆయా మండల కోఆర్డినేటర్‌లు నిర్వహించారు. ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన సొమ్ము ఐదు నెలల క్రితమే ఎస్‌జీఎఫ్‌కు విడుదలైంది. అయితే జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాధ్యతలు నిర్వర్తించే ఇన్‌చార్జి సెక్రటరీ చేతివాటం చూపారన్న విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో 38 మండల కోఆర్డినేటర్‌లకు ఇవ్వాల్సిన రూ.5వేలలో రూ.2,500 మాత్రమే చెల్లించి మిగిలిన మొత్తాన్ని బొక్కేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు రాష్ట్ర, జాతీయ పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు బస్ చార్జీలు ఇవ్వడంతోపాటు, వారితోపాటే వెళ్లి జాగ్రత్తగా తీసుకొచ్చే బాధ్యత సెక్రటరీపై ఉంది. అయితే ఏ ఒక్క జట్టుకు చార్జీలు ఇవ్వకపోవడంతోపాటు క్రీడా జట్లతో కలిసి సెక్రటరీ ఇతర ప్రాంతాల్లో జరిగే పోటీలకు వెళ్లలేదని సమాచారం. దీంతో క్రీడాకారులే సొంతంగా చార్జీలు భరించగా, మరికొందరు దాతల సహాయంతో పోటీలకు హాజరైనట్లు సమాచారం. అనేక వ్యయప్రయాసాలకోర్చి, కొందరు కోఆర్డినేటర్లు అప్పుడు చేసి మరీ పోటీలు నిర్వహించగా, వారికి చెందాల్సిన నగదును సెక్రటరీ దోచేయడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది జరిగిన స్కూల్ గేమ్స్‌కు నిధులు మంజూరు, పోటీల నిర్వహణకు అయిన ఖర్చులు, కోఆర్డినేటర్‌లకు చెల్లింపులపై విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు అంటున్నారు.

మద్యం మత్తులో కిందపడి వ్యక్తి మృతి

వేటపాలెం(చీరాల), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మద్యంమత్తులో కట్టెలపై పడి మృతి చెందిన ఘటన వేటపాలెం మండలంలోని అనుమల్లిపేటలో శుక్రవారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన తన్నేపల్లి జగదీష్(48) రోజువారీ కూలీ. ఈక్రమంలోనే మద్యం సేవించి ఆ మత్తులో ఇంటి పరిసరాల్లో ప్రమాదవశాత్తు జారివెనుక వైపు ఉన్న కట్టెలపై పడ్డాడు. దీంతో తలకు వెనుక భాగంలో కట్టెలు గుచ్చుకొని అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనపై వేటపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

గోతుల రోడ్డులో ట్రాక్టర్ బోల్తా

- బల్లికురవ-మార్టూరు రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం



గోతిలో పడిన ట్రాక్టర్

బల్లికురవ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): గోతులలో అదుపు తప్పి క్రషర్ల వైపు నంచి మార్టూరు వైపు వెళుతున్న ట్రాక్టర్ బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంతో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. బల్లికురవ నుంచి మార్టూరు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు నాలుగు కిలోమీటర్ల మేర పూర్తిగా దెబ్బతింది. శుక్రవారం స్టోన్‌క్రషర్ల నుంచి ముక్కలోడ్‌తో మార్టూరు వెపు వెళుతున్న ట్రాక్టర్ నక్కబొక్కలపాడు గ్రామ పొలిమేర డొంక సమీపంలో ట్రక్కు టైరు గోతిలో పడింది. దీంతో ఒక్కసారిగా అదుపు తప్పి నడిరోడ్డుపై ట్రక్కు బోల్తా కొట్టింది. దీంతో బల్లికురవ మార్టూరు రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గ్రానైట్ ముడిరాయి లారీల రాక పోకలు నిలిచిపోయాయి. తరచు గోతుల దెబ్బకు రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ప్రజలు పేర్కొంటున్నారు.

ఎంఈవో-2గా శ్రీనివాసరావు బాధ్యతలు

అద్దంకి, ఆగస్టు 8(ఆంధ్ర జ్యోతి): అద్దంకి మండల ఎంఈవో-2గా కేవీ. శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన చక్రాయపాలెం హైస్కూల్ హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

గ్రంథ పఠనంతో విజయం

- కానిస్టేబుల్ కొలువు సాధించిన ఎనిమిది మంది యువకులు
- వేటపాలెం గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాల అధ్యయనం

చీరాల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వారంతా పేద కుటుంబాలకు చెందిన యువకులు. తల్లిదండ్రులు కూలీనాలీ చేసి చదివించారు. వీరికోసం అప్పులు కూడా చేశారు. అయితే పెద్దల కష్టాన్ని వమ్ము చేయకూడదనే నిశ్చయించుకున్నారు. ఎలాగైనా పోలీసు కొలువు సాధించాలనే ధృడసంకల్పంతో చీరాల శాఖ గ్రంథాలయాన్ని కేరాఫ్‌గా మార్చూరుకున్నారు. పట్టిందే పట్టుగా పుస్తక పఠనం సాగించారు. ఇక్కడి కాంపిటేటివ్ పుస్తకాలపై కుస్తీపట్టి ఎనిమిది మంది యువకులు ఇటీవల విడుదలైన ఫలితాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. దీంతో విజ్ఞాన వెలుగులు పేదిట్లో ప్రసరించాయి.

గ్రంథాలయంతో ప్రయోజనం

గ్రేడ్-2 చీరాలశాఖ గ్రంథాలయం 1956 ఏర్పడింది. ఆనాటి నుంచి ఎంతో మంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది ఉన్నతంగా రాణించారు. అలాగే పుస్తక ప్రియులు, చిన్నారులు సైతం ఇక్కడ జ్ఞాన సంపాదన కోసం ఇక్కడకు వస్తుంటారు.

అందుకు అనుగుణంగా నిర్వాహకులు కూడా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించి ఉత్సాహపరుస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా గ్రంథాలయం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు శాశ్వత భవనం లేక ఇప్పటికే పలుచోట్లకు మారింది. ఈక్రమంలో నేటికీ కూడా అదే అద్దె భవనంలో నిర్వహణ కొనసాగుతుంది. పైగా ప్రస్తుతం పైఅంతస్థులో ఉండడంతో చాలా వరకు పాఠకులు అసౌకర్యం చెందుతున్నారు. ప్రయోజనకరమైన గ్రంథాలయాన్ని అనుకూలమైన ప్రదేశంలో నిర్మిస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.



గ్రంథాలయంలో పుస్తకాలను చదువుతున్న యువకులు

గ్రంథాలయం చక్కని ప్లాట్ ఫాం



మత్స్యకార కుటుంబంలో జన్మించాను. అనుకోని రీతిలో అనారోగంతో నాన్న మృత్యువాత పడ్డారు. దీంతో అమ్మ కష్టపడి రోజువారీ కూలీతో నన్ను, తమ్ముడిని చదివించింది. అమ్మకష్టం వృధా కాకూడదని భావించాను. కొంతమంది పెద్దల సూచనలతో చీరాల గ్రంథాలయంలో రోజు పుస్తకాలు చదవడం ప్రారంభించాను. కష్ట పడ్డాను. దీంతో ఇటీవల ఏపీ ఎస్పీ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాను. లైబ్రరీతో చక్కని ప్రయోజనం ఉంది. ఇంకా సౌకర్యాలు మెరుగు పరిస్తే యువకులకు ప్రయోజనం.

- బలగం వెంకటేష్, వాడరేవు

లైబ్రరీ చక్కని అవకాశం



అమ్మా, నాన్న కూలీ నాలీచేసి చదివించారు. ఎలాగైనా ఉద్యోగం సాధించాలని అనుకున్నాను. అయితే శిక్షణ పొందేందుకు ఆర్థిక లేమి వెంటా డింది. అయితే వ్యక్తిగత క్రమశిక్షణతో చీరాల శాఖ గ్రంథాలయానికి పాఠకునిగా మారాను. ప్రతి అంశంపై తరువుగా దృష్టి సారించాను. దీంతో సివిల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందా ను. లైబ్రరీ నా జీవితంలో ఓ మధుర జ్ఞాపకం. అయితే వసతులు మెరుగు పరిస్తే ఎంతోమంది యువతీ యువకులకు లైబ్రరీ ఉపయోగపడుతుంది.

- దాసరి నవీన్, చీరాల

కాంపిటేటివ్ బుక్స్‌కు కొన్నిసార్లు ఇబ్బందులు



ఉద్యోగ ప్రయత్నాల్లో భాగంగా ఇక్కడ లైబ్రరీలో పుస్తకాలు చదివేందుకు కొంతకాలం రోజు పర్చూరు నుండి వచ్చాను. దూరాభారంతో స్థానికంగా గదిని అద్దెకు తీసుకుని లైబ్రరీలో పుస్తకాలు చదివా. జనరల్ నాలెడ్జ్, కాంపిటేటివ్ పుస్తకాలు ప్రయోజనాన్ని ఇచ్చాయి. కొన్నిసార్లు అప్‌డేట్ పుస్తకాలకు అగచాట్లు తప్పలేదు. దాతలు సహకరించడంతో పరిస్థితి చక్కబడింది.

- సాయికుమార్, పర్చూరు

గ్రానైట్ పరిశ్రమపై పిడుగు

(5వ పేజీ తరువాయి)

మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు పునరుద్ధరణ జరిగితే తప్ప ఈ సుంకాల భారం తొలగిపోయే అవకాశం కనిపించడం లేదు. అప్పటి వరకూ ఉత్పత్తి ప్రక్రియపై సుంకాల ఎఫెక్ట్ పడనుంది.

గ్యాంగ్‌సా శ్లాబుల్లో 80శాతానికి పైగా అమెరికాకు ఎగుమతి

జిల్లాలోని చీమకుర్తి, రామతీర్థం పరిసర ప్రాంతాల్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గెలాక్సీ గ్రానైట్ పరిశ్రమ విస్తరించింది. ఇక్కడ 40కిపైగా క్వారీల్లో నిత్యం క్వారీయింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తూ గ్రానైట్ ముడిరాయిని వెలికితీస్తున్నారు. ఈ ముడిరాళ్లలో నాణ్యమైనవి సింహభాగం చైనాకు ఎగుమతి అవుతుంటాయి. అక్కడ వీటిని వారు ప్రాసెసింగ్ చేసి శ్లాబులుగా మార్చి అమెరికా, ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. గెలాక్సీ గ్రానైట్ పరిశ్రమకు అనుబంధంగా కటింగ్ అండ్ పాలిషింగ్ ఫ్యాక్టరీలు జిల్లాలో దాదాపు వెయ్యి వరకూ విస్తరించాయి. వీటిపై ఇప్పుడు విధించిన సుంకాల ప్రభావం పడలేదు. ఎందుకంటే ఈ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అయ్యే చిన్నసైజు శ్లాబులు అమెరికాకు పెద్దగా ఎగుమతి కావు. ఆసియా, యూరప్ దేశాలకు వెళుతుంటాయి. నాణ్యమైన ముడిరాళ్ల నుంచి ఉత్పత్తి అయ్యే గ్యాంగ్‌సా శ్లాబులు మాత్రం 80శాతానికిపైగా అమెరికాకు ఎగుమతి అవుతాయి. వీటిని ఉత్పత్తి చేసే బడా ఫ్యాక్టరీలు చీమకుర్తి, గుండ్లాపల్లి ప్రాంతాల్లో దాదాపు 20 వరకూ ఉన్నాయి. ఇప్పుడిప్పుడే వీటి సంఖ్య పెరుగుతూ వస్తోంది.

ఏడాదికి రూ.45కోట్ల భారం

గ్యాంగ్‌సా ఫ్యాక్టరీల్లో గ్రానైట్ శ్లాబులతోపాటు క్వార్ట్‌తో తయారు చేసే ఇంజనీర్డ్ స్టోన్ శ్లాబులను ఉత్పత్తి చేస్తారు. ఇటీవల కాలంలో వీటి ఎగుమతులు అమెరికాకు గణనీయంగా పెరిగాయి. ఈ పరిస్థితుల్లో విధించిన అదనపు సుంకాలు ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గ్యాంగ్‌సా ఫ్యాక్టరీలలో తయారయ్యే శ్లాబులతో కూడిన కంటైనర్లు దాదాపు 500 వరకూ అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. ఒక్కో కంటైనర్‌లో నాలుగు వేల అడుగుల శ్లాబులు రవాణా అవుతాయి. వీటి విలువ సరాసరిన రూ.15లక్షలు వరకూ ఉంటుంది. విలువ ఆధారితంగా సుంకాలు విధిస్తారు. ప్రస్తుతం కేవలం రెండు నుంచి మూడు శాతం మాత్రమే దిగుమతి సుంకం వసూలు చేస్తున్నారు. కానీ ఇప్పుడు విధించిన 50శాతం అదనపు సుంకం పెనుభారంగా మారనుంది. ఒక్కో కంటైనర్‌కు రూ.75వేల చొప్పున నెలకు 500 కంటైనర్లపైన రూ.3.75కోట్ల భారం పడుతుంది. ఇదేవిధంగా కొనసాగితే ఏడాదికి రూ.45కోట్ల భారం పరిశ్రమపై పడుతుంది. దీంతో ఉత్పత్తిదారులకు గిట్టుబాటు కాక పక్రియను నిలిపివేయాల్సి వస్తుంది. దీంతో వేల మంది ఉపాధికి విఘాతం కలగటమే కాక ప్రభుత్వానికి వచ్చే విదేశీమారక ద్రవ్యం లభించకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుంది.

క్వారీల్లో కనిపించని బయ్యర్లు..

గెలాక్సీ గ్రానైట్ క్వారీల నుంచి నాణ్యమైన గ్యాంగ్‌సా ముడిరాళ్లను దిగుమతి చేసుకొని వాటిని శ్లాబులుగా మార్చి అమెరికాకు ఎగుమతి చేసే చైనాపై కూడా 50శాతం సుంకాన్ని ట్రంప్ విధించడంతో పరిశ్రమపై నేరుగా ప్రభావం చూపుతోంది. గెలాక్సీ గ్రానైట్ ముడిరాళ్లు 70శాతానికిపైగా చైనాకు ఎగుమతి అవుతుంటాయి. కానీ సుంకాల ప్రభావంతో చైనా నుంచి బయ్యర్లు వచ్చి కొనుగోలు చేయడానికి వెనుకాడుతున్నారు. గత కొంతకాలంగా చైనా వారికి వీసాలు ఇవ్వటానికి ఇండియా నిరాకరించడంతో రాలేకపోయిన అక్కడి బయ్యర్లు.. ఇప్పుడు వీసాలు మంజూరు చేస్తున్నా సుంకాల విధింపుతో ఇక్కడికి వచ్చి కొనుగోలు చేసేందుకు సుముఖత చూపడం లేదు. దీంతో క్వారీల్లో కూడా ఉత్పత్తి ప్రక్రియ మందగించింది. దీని ప్రభావం గ్రానైట్ పరిశ్రమ మొత్తంపై చూపుతోంది. కోట్ల రూపాయలు వెచ్చించి గ్యాంగ్‌సా శ్లాబులు ఉత్పత్తి చేసే బడా ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసిన ఓనర్లకు సుంకాల విధింపు అశనిపాతంలా మారింది.

ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యకు పరిష్కారం

- ఏడేళ్లగా ఎదురుచూసిన రైతులకు ఎట్టకేలకు పరిష్కారం
- మంత్రి చొరవకు రైతుల కృతజ్ఞతలు

సంతమాగులూరు ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మిన్నేకల్లు గ్రామంలోని వ్యవసాయ బోర్లకు ప్రభుత్వం విద్యుత్ కనెక్షన్లు ఇచ్చింది. ఏడేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో పరిష్కారం లభించిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మిన్నేకల్లు గ్రామానికి చెందిన 25 మంది రైతులు తంగేడుమల్లి మేజర్ చివరి ఆయకట్టులో భూములు ఉన్నాయి. ఇక్కడకు సక్రమంగా నీరు సరఫరా కాకపోవడంతో రైతులే వ్యవసాయ బోర్లు ఏర్పాటు చేసుకున్నారు. అయితే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం వీరు ఏడేళ్లుగా అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారు. దీంతో చేసేది లేక బోర్లలోని నీటి ట్రాక్టర్ల జనరేటర్లు, ఆయిల్ ఇంజన్ల ద్వారా తోడుకొంటున్నారు. దీంతో ఏటా ఒక్కో ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు అదనపు ఖర్చు వస్తోంది. దీంతో ఈ విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన అధికారులతో మాట్లాడారు. మొత్తం 2.5 కిలోమీటర్ల నూతన లైన్ ఏర్పాటు చేయడం, లోవోల్టేజీ రాకుండా ఏడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమని గుర్తించారు. ఆ మేరకు రూ. 30 లక్షల మేర ఖర్చవుతుందని అంచనా వేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 మంది రైతుల దరఖాస్తు చేసుకోగా, రైతులకు ప్రభుత్వం ఇంత మొత్తం వెచ్చించే అవకాశం లేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి ఆమోదింపజేశారు. ప్రతి రైతు కేవలం తన వాటాగా రూ.6,200 డీడీ ద్వారా తీసుకొన్నారు. మిగిలిన నిధులను ప్రభుత్వం వెచ్చించింది. విద్యుత్ శాఖ అద్దంకి డీఈ నల్లూరి మస్తాన్‌రావు, సంతమాగులూరు ఏఈ దీపక్ రెడ్డిల పర్యవేక్షణలో రెండున్నర నెలల కాలంలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల అమర్చి పనులు పూర్తి చేశారు. వ్యవసాయ సీజన్‌కు ముందే విద్యుత్‌సరఫరా రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నూతన ట్రాన్స్‌ఫార్మర్‌తో మిన్నేకల్లు రైతులు, అధికారులు

అనారోగ్య బాధితులకు ఎల్‌వోసీ అందజేత

మార్టూరు, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని పేదకుటుంబాలకు చెందిన, అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులకు వైద్యఖర్చులు నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నిధులు రూ.6 లక్షలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంజూరు చేయించారు. అందుకు సంబంధించి, ఒక్కొక్కరికి రూ.2 లక్షల నిధులు మంజూరు కాగా, వాటి ఎల్‌వోసీలను శుక్రవారం మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో బాధితులకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు అందజేశారు. వారిలో పర్చూరు మండలం గోరంట్లవారిపాలేనికి చెందిన తొండెపు పార్వతమ్మ, యద్దనపూడి మండలం జాగర్లమూడికి చెందిన మొరస తిరుపతిరాయుడు, మార్టూరు మండలం డేగరమూడికి చెందిన దాసరి గాయత్రికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ప్రతినిధులు వెంకట్, అఖిల్‌లు పాల్గొన్నారు.



ఎల్ఓసీలను అందజేస్తున్న క్యాంపు కార్యాలయ ప్రతినిధులు

యువ ఆంధ్ర ప్రో కబడ్డీకి రిఫరీగా శ్రావణి

వేటపాలెం(చీరాల), ఆగస్టు 8 (ఆంధ్ర జ్యోతి) : యువ ఆంధ్ర ప్రో కబడ్డీ సీజన్-1 పోటీలకు వేటపాలెం జిల్లా పరిషత్ వ్యాయామ ఉపాధ్యాయినీ జరుబుల శ్రావణి ఎంపికయ్యారు. ఉమ్మడి ప్రకాశం నుండి సుమారు 30 జాతీయ స్థాయి పోటీల్లో శ్రావణి సత్తాచాటారు. దీంతో శ్రావణిని రిఫరీగా ఎంపిక చేస్తూ ఆంధ్ర కబడ్డీ రిఫరీస్ బోర్డ్ శుక్రవారం ప్రకటించింది. ఈ నెల 15 నుండి 25 వరకు పోటీలను నిర్వహించనుననట్లు శ్రావణి తెలిపారు. పోటీలకు సంబంధించి వైజాగ్, విజయవాడలో వేదికలను పరిశీలిస్తున్నట్లు శ్రావణి తెలిపారు. ఆమెను పలువురు అభినందించారు.



జరుబుల శ్రావణి

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినులు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వేటపాలెం(చీరాల), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జాతీయ క్రీడాదినోత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలు గుంటూరులో సోమవారం నుంచి గురువారం వరకు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు వేటపాలెం బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు ఎంపికయ్యారు. వాలీబాల్ విభాగంలో గాయత్రి, బిందు, కబడ్డీ పోటీలకు షేక్ నస్రీన్, ఎల్ వైష్ణవిలు ఎంపికయ్యారు. బాపట్లలో శుక్రవారం ఆ మేరకు జరిగిన సెలక్షన్స్‌లో వీరు ప్రతిభ చాటారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని సరోజని, వ్యాయామ ఉపాధ్యాయులు దేవభిక్షం, శ్రావణి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

అదనపు క్రమబద్ధీకరణ గడువు పొడిగింపు

అద్దంకి, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అదనపు లోడును క్రమబద్ధీకరించుకునే గడువును డిసెంబర్ 31 వరకు ప్రభుత్వం పొడిగించినట్లు అద్దంకి డివిజన్ విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు తెలిపారు. మార్చి 2025 నుండి జూన్31 వరకు అద్దంకి డివిజన్‌లో 2982 సర్వీసులు అదనపు లోడు క్రమబద్ధీకరించుకున్నారన్నారు.

అవీఇవీ

మృత్యుగుంత

(5వ పేజీ తరువాయి)

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు. సెలవులు కావడంతో వారు ఇంటికి వచ్చారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి చిన్నగుడిపాడు చెరువులోని గుంతల్లోకి నీరు చేరిందని తెలుసుకుని అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురు స్నేహితులతో కలిసి మధ్యాహ్నం సమయంలో చెరువు వద్దకు ఈతకు వెళ్లారు. తొలుత అద్భుత్‌కుమార్, పవన్ గుంతలోకి దిగారు. ఆ వెంటనే లోపలికి జారిపోయారు. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో మిగిలిన ముగ్గురూ పరుగెత్తుకుంటూ గ్రామంలోకి వెళ్లి విషయం స్థానికులకు తెలిపారు. కొందరు ఈతగాళ్లు నీటి గుంతలోకి దిగి ఇద్దరు చిన్నారుల మృతదేహాలను బయటకు తీశారు. బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై మహేష్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేశారు. రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు. అద్భుత్‌కుమార్‌కు తల్లిదండ్రులు పెద్ద పోలయ్య, మేరిరాణి,తమ్ముడు, చెల్లి ఉన్నారు. పవన్ తండ్రి నాలుగేళ్ల క్రితమే చనిపోయాడు. తల్లి రాగట అంధురాలు. తమ్ముడు, చెల్లి ఉన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

చేతికంది వచ్చిన కొడుకు కన్నీటిని మిగిల్చాడు

పులిగుజ్జు అద్భుత్‌కుమార్ కుటుంబం కూలికి వెళ్తేనే రోజు గడిచేది. తల్లి సమీప గ్రామాల్లో కూలి పనులకు వెళ్తుంది. తండ్రి పెద్ద పోలయ్య శ్రీశైలంలో హమాలీగా పనిచేస్తున్నాడు. అద్భుత్‌కుమార్‌తో పాటు మరో కుమారుడు పవన్ దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. కుమార్తె గ్రేసియా 6వ తరగతి కస్తూర్బా గురుకుల పాఠశాలలో చదువుతోంది. విషయం తెలుసుకొని శ్రీశైలం నుంచి గ్రామానికి చేరుకున్న తండ్రి విగతజీవిగా పడి ఉన్న కుమారుడిని చూసి చేతికంది వచ్చిన బిడ్డను ఇలా చూస్తాననుకోలేదని రోదించడం అందరినీ కలిచి వేసింది. తల్లి మేరి దుఃఖానికి అవధుల్లేకుండా పోయింది.

నాకు దిక్కెవరురా... తండ్రీ

నీటిగుంతకు బలైన మరో విద్యార్థి పులిగుజ్జు పవన్‌కు తండ్రి నాలుగేళ్ల క్రితమే మృతి చెందాడు. తల్లి అంధురాలు. ఆమె కూలి పనికి కూడా వెళ్లలేని పరిస్థితి. పవన్ చెల్లెలు పావని కస్తూర్బా స్కూలులో 6వ తరగతి చదువుతోంది. తమ్ముడు భరత్ గ్రామంలోనే ఎలిమెంటరీ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. ఇంటికి పెద్ద కుమారుడైన పవన్ అర్థంతరంగా చనిపోవడంతో తల్లి రాగట తల్లడిల్లిపోయింది. నీటిగుంతకు బలైయ్యావా కొడుకా... నాకు దిక్కెవరురా తండ్రీ... అంటూ కన్నీరుమున్నీరైంది.

కుటుంబాలను ప్రభుత్వం దత్తత తీసుకోవాలి

చెరువులో అక్రమ తవ్వకాల వల్ల ఏర్పడ్డ గుంతకు బలైన ఇద్దరు విద్యార్థులు ఇంటికి పెద్ద వారు కావడం గమనార్హం. రెండు కుటుంబాలు కూలి చేస్తేనే పూట గడిచేది. కూటమి ప్రభుత్వం పేదరికాన్ని రూపుమాపేందుకు చేపట్టిన పీ4 ద్వారా ఈ రెండు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మళ్లీ పెద్దపులి పంజా

(5వ పేజీ తరువాయి)

ఫారెస్టు అధికారులు అబ్దుల్‌గఫార్, మంగే నాయక్‌లు గ్రామస్థులతో మాట్లాడుతూ అడవిలోకి మేత కోసం గేదెలు, ఆవులు, ఎద్దులను తోలవద్దని, మనుషులు కూడా కొద్ది రోజులు ఈ ప్రాంతాలలో తిరగవద్దని సూచించారు.

3 నెలల్లో 10 పశువులను చంపిన పెద్దపులి

మూడు నెలల కాలంలో పెద్దపులి అర్ధవీడు మండలంలో 10 పశువులను చంపింది. పాపినేనిపల్లి, బొల్లుపల్లి, కొత్తూరు, వీరభద్రాపురం, వెలగలపాయ, గన్నేపల్లి, అచ్చంపేట లోయల్లో 4 గేదెలను, 4 ఎద్దులను, 2 ఆవులను పెద్దపులి చంపింది. వీటన్నింటినీ ఒకే పెద్దపులి చంపిందని భావిస్తున్నారు. దీనిపై ఫారెస్టు అధికారి మంగే నాయక్‌ను వివరణ కోరగా పెద్దపులి ఆహార అన్వేషణ కోసం రోజుకు 50 కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తుందని, అయితే వీటన్నింటినీ ఒకే పెద్దపులి దాడి చేసి చంపిందని చెప్పలేమన్నారు. పాదముద్రలు సేకరించి వాటిని పరీక్షించిన తరువాత ఒక పులా, రెండు పులులా అనేది చెప్పగలమన్నారు. గ్రామస్థులు జాగ్రత్తగా ఉండాలని, చీకటి పడగానే ఇళ్లకు చేరుకోవాలని సూచించారు.

వెనక్కి పంపినవే అధికం

(5వ పేజీ తరువాయి)

బేళ్లు వెనక్కి వెళ్లాయి. అంటే రైతులు తెచ్చిన బేళ్లలో కేవలం 43.15శాతం మాత్రమే అమ్ముడుపోయాయి. వివిధ కారణాలతో 56.85శాతం తిరస్కరణకు గురయ్యాయి. వాటిలో నోబిడ్‌లు 51.11శాతం వరకు ఉన్నాయి. ఈపరిస్థితి ఎస్ఎల్ఎస్ రీజియన్‌లోని కలిగిరి వేలం కేంద్రంలో చోటుచేసుకొంది. ఆ కేంద్రానికి శుక్రవారం 540 బేళ్లను రైతులు అమ్మకానికి తీసుకురాగా 233 (43.15శాతం) మాత్రమే అమ్ముడుపోయాయి. వివిధ కారణాలతో 307 బేళ్లను(56.89శాతం) వ్యాపారులు తిరస్కరించారు. వాటిలో 276 బేళ్లు (51.11శాతం) నోబిడ్ అయ్యాయి. ఇతర పలుకేంద్రాల్లోనూ శుక్రవారం భారీగానే బేళ్ల తిరస్కరణలు జరిగాయి. రెండు రీజియన్లలోని 11 వేలం కేంద్రాల్లో 7,349 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా 4,873 బేళ్లను మాత్రమే కొనుగోలు చేశారు. అదేసమయంలో 1,896 బేళ్లు (26.29శాతం) అధికారులు సూచించిన ధరలకు బయ్యర్లు కొనుగోలు చేయక నోబిడ్ అయ్యాయి. మరో 580 బేళ్లను వివిధ కారణాలతో రైతులు (ఆర్ఆర్), కంపెనీలు (సీఆర్) తిరస్కరించారు. ఆయా వేలం కేంద్రాలలో పరిశీలిస్తే అత్యధికంగా కలిగిరిలో ఏకంగా 51.11శాతం నోబిడ్‌లు ఉన్నాయి. ఒంగోలు-1 కేంద్రంలో 34.87శాతం, కనిగిరిలో 32.02శాతం, వెల్లంపల్లిలో 31.82శాతం, పొదిలిలో 28.49శాతం, డీసీపల్లిలో 29.47వాతం నోబిడ్ అయ్యాయి. ఇతర కేంద్రాల్లో 25శాతానికి పైగా ఉన్నాయి.

స్మార్ట్ కార్డులు వచ్చేస్తున్నాయ్..

(5వ పేజీ తరువాయి)

నుంచి రేషన్‌షాపుల వారీగా స్మార్ట్‌కార్డులను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే జిల్లాలోని 38 మండలాల వివరాలను స్మార్ట్ కార్డులు ప్రింట్ చేసిన ప్రతినిధులకు అందజేశారు. అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో నేరుగా మండలాలకు పంపనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇస్తున్న స్మార్ట్ కార్డులు ఏటీఎం తరహాలో ఉంటాయి. అందులో ఇంటి యజమాని పేరు ఉంటుంది. స్మార్ట్ కార్డుపై రాజకీయ నేతల ఫొటోలు, రంగులు ఉండవు. దీన్ని ప్రజలు ఇతర కార్డులమాదిరిగా వినియోగించుకునే విధంగా రూపొందించారు. వేలిముద్ర పడకపోయినా స్మార్ట్ కార్డుపై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి రైస్ తీసుకోవచ్చు. ఈనెల 25వతేదీ నుంచి ఆయా రేషన్‌షాపుల పరిధిలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో కార్డుదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీకి రెవెన్యూ శాఖ ఏర్పాట్లు చేస్తోంది.

టీచర్ల జీతాలకు లైన్‌క్లియర్

(5వ పేజీ తరువాయి)

వెళ్లి అక్కడ వేలిముద్రలు వేసి మళ్లీ సీఎఫ్ఎంఎస్ సైట్‌లో లాగిన్ కావాల్సి ఉంది. వీరు ఆసైట్‌లోకి లాగిన్ అయిన వెంటనే సిబ్బంది, టీచర్ల వివరాలన్నీ డిస్‌ప్లే అవుతాయి. వాటిని పరిశీలించి తమ పాఠశాలల్లో వాస్తవంగా ఉన్న సిబ్బంది, సైట్‌లో చూపిస్తున్న సిబ్బందిని సరిపోల్చుకొని ధ్రువీకరించుకోవాల్సి ఉంది. అన్నీ సక్రమంగా ఉన్నట్లు తేలితే వెంటనే గత రెండు నెలల అరియర్ జీతాలు బిల్లులను సిద్ధం చేసి సమర్పించాల్సి ఉంటుంది. అలా చేస్తేనే ఈనెల రెగ్యులర్ బిల్లులు డ్రా చేసేందుకు వీలవుతుంది. శనివారం వెబ్‌సైట్‌లో ఆ బిల్లుల స్వీకరణ ఎనబుల్ అవుతుంది.

3,049 పాఠశాలలకు కొత్త కేడర్ స్ట్రెంగ్త్

ఉమ్మడి జిల్లాలో పునర్వ్యవస్థీకరించిన 3,049 పాఠశాలలకు కొత్త క్యాడర్ స్ట్రెంగ్త్‌ను ప్రకటించారు. 117 జీవో రద్దు అనంతరం జిల్లాలో 6 రకాల స్కూళ్లను 9 రకాలుగా చేశారు. శాటిలైట్ స్కూళ్లు-3, ఫౌండేషన్ స్కూళ్లు 351, బేసిక్ ప్రైమరీ స్కూళ్లు, 1,433, మోడల్ ప్రైమరీ స్కూళ్లు 713, అప్పర్ ప్రైమరీ స్కూళ్లు 86, హైస్కూళ్లు (6నుంచి10) 310, హైస్కూల్ ప్లస్ బేసిక్ ప్రైమరీ స్కూళ్లు (1నుంచి 10) 61, హైస్కూల్ ప్లస్ మోడల్ ప్రైమరీ స్కూళ్లు (1నుంచి 4) 92, హైస్కూలు ప్లస్‌లు ఏర్పాటు చేశారు. బేసిక్ ప్రైమరీ స్కూళ్లలో ఫౌండేషన్ స్కూళ్లు, మోడల్, యూపీ స్కూళ్లకు సంబంధిత ఎంఈవోలు జీతాలు చెల్లిస్తారు. హైస్కూళ్లకు 1నుంచి 10 తరగతులున్న చోట 1నుంచి5తరగతులకు బోధించే ఎస్‌జీటీలకు కూడా హైస్కూలు హెచ్‌ఎంలు జీతాలు చెల్లిస్తారు.

రక్షానుబంధం



అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమకు ప్రతిరూపం

• తరాలుమారినా తరగని సంప్రదాయం • నేడు రాఖీ పౌర్ణమి



దేవతలకూ రక్షాబంధన్

రాఖీపండుగ యుగయుగాలుగా వస్తున్న పవిత్రమైన పర్వదినం. ఒకనాడు దేవతలందరూ దేవేంద్రుడి చేతికి కట్టిన రక్షతో అతనిలో సమరోత్సాహం కలిగి రాక్షసరాజును సంహరిస్తాడు. అదేవిధంగా ద్వాపరయుగంలో ద్రౌపది తన సోదరుడైన శ్రీకృష్ణుని చేతికి రక్షను కడుతుంది. దుర్యోధనుని అహంకారంతో దుశ్శాసనుడు ద్రౌపది వస్త్రాపహరణానికి పూనుకున్నప్పుడు ఆమెను శ్రీకృష్ణుడు అభయమిచ్చి కాపాడి ఈ జగతిలో అన్నాచెల్లెళ్ల బంధం ఎంతగొప్పదో చాటిచెబుతాడు. బలిచక్రవర్తి చేతికి శ్రీమహాలక్ష్మి రక్ష కట్టి, పాతాళంలో ఉండిపోయిన తన భర్త శ్రీమహావిష్ణువును వైకుంఠానికి తీసుకెళ్తుంది. అందుకే రాఖీపండుగ రోజున సోదరి సోదరుని చేతికి రాఖీ కట్టేటప్పుడు 'యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేనత్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల' అని చదువుతూ కట్టాలంటారు.

ఒంగోలు కల్చరల్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి) : మన పండుగల్లో ప్రకృతి శక్తులు, వివిధ దేవతల అనుగ్రహం, ఆధ్యాత్మిక దృక్పథంతోపాటు ఆత్మీయానురాగాలకు పెద్దపీట వేశారు. వీటన్నింటి కలయికతో శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజు ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా, ఆత్మీయంగా జరుపుకునే పండుగ 'రాఖీపౌర్ణమి'. దీన్నే 'రక్షాబంధన్' అని కూడా పిలుస్తుంటాం. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా ఈ పండుగ నాడు సోదరుల చేతికి రాఖీ కట్టి, వారు చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని ఆశిస్తుంటారు. ఆడపిల్లకు తండ్రి తర్వాత అంతటి రక్షణగా నిలిచే వ్యక్తి సోదరుడు. తండ్రి ఉన్నా లేకపోయినా 'పుట్టినింటి ప్రేమ'ను పంచే వ్యక్తి సోదరుడు. ఆ సోదరుడి క్షేమాన్ని, ఉన్నతిని కోరుకుంటూ సోదరుని చేతికి 'రక్ష'ను సోదరి కడితే, ఆ రక్ష కట్టిన సోదరికి జీవితాంతం రక్షణగా నిలుస్తానని, తన సోదరి జీవితం తియ్యగా సాగిపోవాలని ప్రేమతో సోదరికి మిఠాయి తినిపిస్తాడు సోదరుడు. అన్నదమ్ములు లేనివారు కూడా తాము సోదరులుగా భావించే వ్యక్తులకు రాఖీ కడతారు.

• చరిత్రపరంగా కూడా...

చరిత్రపరంగా చూసినపుడు ఈ రాఖీకి ఎంతో ప్రాధాన్యం ఉంది. అలెగ్జాండర్ మహాచక్రవర్తి భార్య రోక్సానా, తక్షశిల రాజైన పురుషోత్తముడిని తన సోదరునిగా భావించి రాఖీ పంపుతుంది. జీలం, చినాబ్ నదుల మధ్య ఉన్న దేశాలపై దండయాత్ర చేస్తున్న అలెగ్జాండర్, పురుషోత్తముడికి చిక్కినప్పటికి సోదరిసమానురాలైన రోక్సానా కోరిక మీద అతను అలెగ్జాండర్‌ను విడిచిపెడతాడు. ఆ విధంగా అలెగ్జాండర్‌ను కాపాడింది ఈ రాఖీనే.

• ఆధునిక కాలంలోనూ ఎంతో ప్రాధాన్యం

ఆధునిక కాలంలోనూ రాఖీ పండుగ మరింత విశిష్టతను సంతరించుకుంటోంది. ఒకప్పుడు కేవలం ఉత్తర భారతదేశంలోనే జరుపుకునే ఈ పండుగ కొన్ని దశాబ్దాలుగా మనమూ ఘనంగా చేసుకుంటున్నారు. ఈ రోజుల్లో ఆన్‌లైన్‌లోనూ వివిధ రకాల రాఖీలు లభ్యమవుతున్నాయి. గతంలో ఉమ్మడికుటుంబాలు ఉన్నప్పుడు అన్నాచెల్లెళ్లు ఒకే చోట ఉండేవారు. ప్రస్తుతం ఇద్దరూ చెరొకచోట ఉద్యోగాలు, చదువుల్లో ఉంటున్నారు. అయినప్పటికీ ఈ పండుగ జరుపుకుంటున్నారు. దూరాన ఉన్న సోదరునికి ఫలానా రకం రాఖీ పంపాలని సోదరి ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే రాఖీపండుగ రోజున అది వారికి అందుతుండడం గమనార్హం.

జంధ్యాల పౌర్ణమి



శ్రావణ పౌర్ణమి కేవలం సోదరిసోదరుల అనురాగబంధానికి చిహ్నంగా మాత్రమే కాకుండా వేద పరిరక్షణను గుర్తుచేసే ఒక పవిత్రదినంగా కూడా పురాణాల్లో పేర్కొన్నారు. ఈ శ్రావణ పౌర్ణమి రోజునే వేదాధ్యయనం, వేదపఠనం వంటి కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అదేవిధంగా శ్రావణమాసానికి ముందు 'ఉపనయనం' అయిన వారు ఈ శ్రావణపౌర్ణమి రోజున 'ముంజవిడుపు' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇక ఉపాకర్మకు అర్హులై జంధ్యం ధరించే ప్రతి ఒక్కరూ ఈ శ్రావణపౌర్ణమి రోజున నూతన యజ్ఞోపవీతాన్ని ధరించాలి.

యువకుడి హత్య కేసులో వీడని మిస్టరీ

అగ్రహారం వద్ద లభ్యమైన మృతదేహంపై అనేక అనుమానాలు

అతను నవీనేనని గుర్తించలేని తల్లి

దుర్వాసన వస్తుండడంతో ఖననం చేసిన పోలీసులు

రెండు కేసుల నమోదు

డీఎన్ఏ పరీక్షకు మృతుని శరీరభాగాలు

ఒంగోలు క్రైం, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి) : హత్యకు గురైంది నవీన్ అవునా.. కాదా..! అనేక సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. మృతదేహాన్ని నీటి కుంటలో పడేయడంతో శరీరం అంతా ఉబ్బి గుర్తు పట్టలేని స్థితిలో కుళ్లిపోయిఉంది. దీంతో నవీన్ తల్లి, బంధువులు రిమ్స్‌లో ఉన్న యువకుడు మృతదేహాన్ని చూసి అనుమానం వ్యక్తం చేశారు. నవీన్‌కు సంబంధించి కచ్చితమైన ఆధారాలు చెప్పలేకపోయారు. దీంతో మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వస్తుండడంతో పోలీసులు శ్మశానవాటికలో ఖననం చేశారు. ఆ సమయంలో నవీన్ తల్లి బంధువులు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. హత్యకు గురైంది నవీన్ అని సరైనా ఆధారాలు పోలీసులకు లభించలేదు. ఈ మేరకు ఆ మృతదేహం నుంచి ముఖ్యమైన శరీర భాగాలను తీసి డీఎన్ఏ పరీక్షకు పంపించారు.

నేను బతికే ఉన్నా.. నవీన్ సెల్‌ఫోన్ నుంచి ఇన్‌స్టాగ్రాం సందేశాలు

నెల్లూరు జిల్లా బోగోలు మండలం చెన్నరాయునిపాలేనికి చెందిన ధన్యాశి నవీన్ గత నెల 27న అదృశ్యమైనట్లు అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అతను ఆచూకీ తెలియలేదు. కొత్తపట్నం మండలంలో ఓ గ్రామానికి చెందిన యువతితో నవీన్‌కు పరిచయం ఇన్‌స్టాగ్రాంలో పరిచయమైంది. ఆ యువతి కోసం అనేకమార్లు ఆ గ్రామానికి వచ్చి వెళ్లినట్లు సమాచారం. గత నెల 27న మాత్రం ఆ యువతి బంధువులు నవీన్ గ్రామంలో పట్టుకొని దాడి చేసి అతని వద్ద ఉన్న మోటార్ సైకిల్, బ్యాగ్‌ను తీసుకున్నారని, వాటిని పోలీసులకు అప్పగించారని తెలిసింది. ఈనెల 6న ఎన్.అగ్రహారంలోని జగనన్న లేవుట్లకు వెళ్లే దారిలో ఓ నీటి కుంటలో గుర్తుతెలియని యువకుని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతదేహంపై బలమైన గాయాలు ఉండటంతోపాటు శరీరం అంతా ఉబ్బినీటిపై తేలియాడింది. అదృశ్యమైన నవీన్ హత్యకు గురయ్యాడనే విషయంలో ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. నవీన్ బంధువులు చెప్పిన గుర్తులు మృతదేహంపై కనిపించలేదు. హత్యకు గురైంది నవీన్ అవునా.. కాదా అనే సందేహాలు తలెత్తాయి. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉండటంతో గురువారం పోలీసులు ఖననం చేశారు. ఆ సమయంలో అనుమానిస్తున్న నవీన్ బంధువులు కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే నవీన్ సెల్ ఫోన్ నుంచి మాత్రం కొత్తపట్నానికి చెందిన యువతి సెల్‌ఫోన్‌కు ఇన్‌స్టాగ్రాంలో తాను బతికే ఉన్నాను అనీ మెసేజ్‌లు రావడం చర్చనీయాంశంగా మారింది. సుమారు 10రోజులుగా నవీన్ కోసం గాలిస్తున్న బంధువులకు ఎలాంటి సమాచారం లేదు. దీంతో గుర్తుతెలియని యువకుడు హత్య మిస్టరీగా మారింది.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు(ఫైల్)

మరో కోణంలో విచారిస్తున్న పోలీసులు

అదృశ్యమైన నవీన్‌కు తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాకు చెందిన యువతితో వివాహమైంది. కొత్తపట్నం మండలానికి చెందిన యువతితో నవీన్‌కు పరిచయం ఉందని తెలుసుకొని అతని భార్య గొడవపడి అత్తింటి నుంచి పుట్టింటికి వెళ్లింది. ఆమెకు గుర్తు తెలియని యువకుడు మృతదేహం ఫొటోలను పోలీసులు పంపించి విచారించారు. అతను తన భర్త కాదు అని చెప్పినట్టు తెలిసింది. ఈ మేరకు మిస్టరీని ఛేదించేందుకు పోలీసు బృందం కరీంనగర్ వెళ్లింది. డీఎన్ఏ పరీక్షలో మిస్టరీ వీడే అవకాశం ఉంది. అదే సమయంలో కొత్తపట్నం మండలానికి చెందిన యువతి బంధువులను పోలీసులు విచారిస్తున్నారు. అందుకు సంబంధించి నవీన్ అదృశమయ్యాడు అనీ అయన తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో కొత్తపట్నం పోలీసులు విచారణ చేపట్టారు. అదే సమయంలో నీటి కుంటలోపడి గుర్తుతెలియని యువకుడు హత్యకు గురయ్యారని కొప్పోలు వీఆర్వో భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒంగోలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా తేరాతేజీ ఉత్సవం



దీనాషావలి దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఉత్సవంలో పాల్గొన్న ముస్లింలు

కంభం చెరువు కట్టపై ఘనంగా కార్యక్రమం

అధిక సంఖ్యలో తరలివచ్చిన ముస్లింలు

కంభం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): చారిత్రాత్మక కంభం చెరువుపై ముస్లింలు తేరాతేజీ (గరికతొక్కుడు) పండుగను శుక్రవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు ముస్లింలు పాల్గొన్నారు. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి వేలాది మంది తరలి వచ్చారు. ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న కంభం చెరువులో పుష్కలంగా నీరు ఉంటే గరికతొక్కుడు పండుగ చేసుకుంటారు. ప్రస్తుతం కంభం చెరువు నీరు 5 అడుగుల మేర ఉంది. తేరాతేజీ మాసంలో కొత్తగా పెళ్లైన దంపతులు 13 రోజులపాటు దూరంగా ఉంటారు. పుట్టింటికి చేరిన నూతన వధువుకు వరుడి ముఖం కూడా చూపరు. 13వ రోజు ఆహ్లాదాన్ని కలిగించే ప్రదేశానికి వెళ్లి అక్కడ కలుసుకోవడం ఆనవాయితీ. బంధువులు, మిత్రులంతా ఒకచోట చేరుకుని వంటలు చేసుకుని ఆనందంతో గడుపుతారు. పెళ్లినాటి దండలు, వస్త్రాలను దంపతులు చెరువు నీటిలో వదిలివేస్తారు. చెరువుకు నీరు వచ్చి పొలాలు సస్యశ్యామలంగా ఉండాలని దీనాషావలి దర్గా వద్ద పూజలు చేస్తారు. చెరువులో స్నానాలు చేసిన అనంతరం భోజనాలు చేసి సేదతీరుతారు.

సౌకర్యాలు లేక ఇబ్బందులు

ఏటా తేరాతేజీ పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి కంభం చెరువుకు వేలాదిగా జనం వస్తారని తెలిసినా అధికారులు వారికి ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు. చెరువుకట్టకు వెళ్లే దారిలో రైల్వేట్రాక్ ఉండడం వలన కూడా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వాహనాలు నిలిపేందుకు స్థలం లేక ఇబ్బందులు పడ్డారు. కంభం, అర్ధవీడు, బేస్తవారపేట పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఫ్యాప్టో రాష్ట్ర స్థాయి ధర్నా వాయిదా

ఒంగోలు విద్య, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన తలపెట్టిన ధర్నాను వాయిదా వేస్తున్నట్లు ఫ్యాప్టో చైర్మన్ ఎల్ సాయిశ్రీనివాస్, సెక్రటరీ జనరల్ ఎస్. చిరంజీవిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈనెల 11నుంచి సెల్ఫ్‌అసెస్‌మెంట్ మోడల్ పేపర్-1 పరీక్షలు ప్రారంభమవుతున్నందున 12న ధర్నాను వాయిదా వేస్తున్నామని పేర్కొన్నారు. తర్వాత ధర్నా ఎప్పుడు నిర్వహించేది తేదీని త్వరలో ప్రకటిస్తామని వారు తెలిపారు.

డబ్బులిస్తేనే గుర్తింపుపై వివరణ కోరిన డైరెక్టర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఒంగోలు విద్య, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు మంజూరులో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జరుగుతున్న బేరసారాలపై ఈనెల 3న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'డబ్బులిస్తేనే గుర్తింపు' శీర్షికపై పాఠశాల విద్యా డైరెక్టర్ స్పందించారు. దీనిపై జిల్లా విద్యాశాఖాధికారిని వివరణ కోరినట్లు తెలిసింది. డీఈవో కిరణ్‌కుమార్‌పై పలు అవినీతి ఆరోపణలు చేస్తూ విచారణకు డిమాండ్ చేస్తూ ఏపీ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బిల్లా వసంతరావు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు లేఖ రాశారు. ఆ లేఖ పత్రాలను పాఠశాల విద్యా డైరెక్టర్, కలెక్టర్లకు కూడా పంపినట్లు తెలిసింది. ఈ రెండు అంశాలకు సంబంధించి ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం, బిల్లా వసంతరావు ఫిర్యాదు లేఖలను డీఈవో పాఠశాల విద్యా డైరెక్టర్‌కు పంపినట్లు తెలిసింది.

కొండపి సీహెచ్‌సీలో తొలి సిజేరియన్ డెలివరీ

తల్లీబిడ్డ క్షేమం

అభినందనలు తెలిపిన మంత్రి స్వామి

కొండపి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కొండపిలోని సీహెచ్‌సీలో వైద్యుల బృందం మొదటిసారిగా సిజేరియన్ కాన్పును విజయవంతంగా చేసింది. మండలంలోని గుర్రప్పడియ గ్రామానికి చెందిన గౌతమి పురిటినొప్పులతో గురువారం రాత్రి సీహెచ్‌సీకి వచ్చారు. సాధారణ కాన్పు కాకపోవడంతో వైద్యశాల గైనకాలజిస్టు కె.నాగమణి సారథ్యంలో వైద్యులు గీత, నిఖిల్, వరుణ్‌తేజ్ శుక్రవారం సిజేరియన్ చేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని వారు తెలిపారు. కొండపి సీహెచ్‌సీలో కాన్పులను ప్రోత్సహించే కార్యక్రమాన్ని ప్రజాప్రభుత్వం వచ్చాక రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చేపట్టారు. ఇందుకోసం ఆశాలకు ప్రోత్సాహకాలను కూడా అందిస్తున్నారు. ఈక్రమంలో కొండపి సీహెచ్‌సీలో సిజేరియన్ డెలివరీ జరగడం పట్ల గర్భిణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొండపి సీహెచ్‌సీలో సిజేరియన్ కాన్పు చేసిన వైద్యుల బృందానికి మంత్రి స్వామి ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీహెచ్‌సీలో వైద్య వసతులు మెరుగుపరచామన్నారు. రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదని చెప్పారు.

క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విశాఖలో ముగిసిన రాష్ట్ర స్థాయి అండర్-19 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు



విజేతలతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖలోని 65వ వార్డు పరిధి వికాస్‌నగర్ రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్, శాప్ సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించిన అండర్-19 బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

షటిల్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో ఎండీ కరమత్ (ప్రకాశం జిల్లా), డి.దీపిక (గుంటూరు) ప్రథమ స్థానంలో, టి.కౌశిక్ (కర్నూలు), డి.స్రవంతి (గుంటూరు) ద్వితీయ స్థానంలో నిలిచారు.

తిరుపతి-పూరీ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి పట్టివేత

• 3 కిలోలు స్వాధీనం

• ఐదుగురిని అదుపులోకి తీసుకున్న ఈగల్ టీమ్

ఒంగోలు క్రైం, ఆగస్టు8(ఆంధ్రజ్యోతి): తిరుపతి వెళుతున్న పూరీ ఎక్స్‌ప్రెస్‌లో ఈగల్ టీమ్ తనిఖీలు నిర్వహిచి 3 కిలోలు గంజాయి స్వాధీనం చేసుకొని ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం ఒంగోలు రైల్వేస్టేషన్‌లో ఈగల్ టీం సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈక్రమంలో పూరీ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీలు నిర్వహిస్తుండగా బ్యాగ్‌లో గంజాయి దొరికింది. అక్కడే ఉన్న అనుమానితులను అదుపులోకి తీసుకొని ఒంగోలు రైల్వే పోలీసులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీమ్ ఇన్‌చార్జి సీఐ సుధాకర్, ఎస్ఐలు ఆంజనేయులు, శ్రీకాంత్, మధుసూధనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అన్నా, చెల్లెలుకు గాయాలు

మార్టూరు, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో అన్నా చెల్లెలకు గాయాలైన ఘటన గురువారం రాత్రి 10 గంటల సమయంలో మండల పరిధిలోని డేగరమూడి సర్వీసు రోడ్డులోని పెట్రోలు బంకు ఎదురుగా జాతీయరహదారిపై ఒంగోలువైపు జరిగింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... తాళ్లూరు మండలం తూర్పు గంగవరం గ్రామానికి చెందిన వెంకటపవన్‌కుమార్‌రెడ్డి కాటూరి మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్‌గా చేస్తున్నాడు. ఆయన చెల్లెలు చంద్రసహజారెడ్డి విజయవాడలో ఇంటర్ చదువుతోంది. అయితే గురువారం సాయంత్రం ఆయన తన సోదరితో కలిసి ద్విచక్రవాహనంపై తుర్పుగంగవరంలోని ఇంటికి వెళుతున్నారు. ఈ క్రమంలో సర్వీసు రోడ్డు నుంచి జాతీయరహదారిపైకి వెళ్లే సమయంలో, ఒంగోలువైపు వెళుతున్న కారు వెనుక నుంచి ఢీకొట్టింది. కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారు యజమాని హర్యానాకు చెందిన గ్రానైట్ మార్కర్ అనిల్‌గా పోలీసులు గుర్తించారు. ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు విచారణ చేస్తున్నట్లు ఎస్సై సైదా తెలిపారు. కాగా క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లోని చిలకలూరిపేటలోని ప్రైవేటు ఆస్పత్రికి, తరువాత మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరులోని మరో ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

ప్రేమించకపోతే చంపేస్తా...!

• ఒంగోలులో మైనర్ బాలిక వెంట పడుతున్న ఆకతాయి

• కేసు నమోదు చేసిన పోలీసులు

ఒంగోలు క్రైం, ఆగస్టు8(ఆంధ్రజ్యోతి) : నన్ను ప్రేమించకపోతే చంపేస్తా.. అంటూ ఓ మైనర్ బాలిక వెంటపడుతున్న ఆకతాయిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒంగోలు నగరం చంద్రయ్యనగర్‌లో నివాసం ఉంటున్న బాలిక ఓ ప్రైవేటు స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. అయితే చంద్రనగర్‌లో నివాసం ఉండే కరీమ్ జులాయిగా తిరుగుతూ ఆ బాలిక వెంట పడుతూ నిత్యం వేధిస్తున్నాడు. వారం రోజుల క్రితం బాలికను తన మోటర్‌సైకిల్‌తో ఢీకొట్టాడు. ఈమేరకు బాధిత బాలిక తన తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పి విలపించింది. ఈ క్రమంలో గురువారం కరీమ్ మరోమారు రెచ్చిపోయాడు. తనను ప్రేమిచకపోతే చంపేస్తానంటూ బాలిక వెంటపడ్డాడు. ఈ విషయాన్ని బాధిత బాలిక.. తల్లిదండ్రులకు చెప్పింది. ఈ మేరకు బాలిక తండ్రి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిపై పోక్సో సెక్షన్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచారచట్టం కింద కేసు నమోదు చేసినట్లు తాలుకా సీఐ విజయకృష్ణ తెలిపారు.

మంగమూరు పంచాయతీకి ఎన్నికలు నిర్వహించాలి

• నీటిసంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు



మంగమూరు సచివాలయ భవనం

సంతనూతలపాడు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామ పంచాయతీకి ఎన్నికలు నిర్వహించాలని టీడీపీ నాయకుడు, నీటిసంఘం అధ్యక్షుడు అబ్బూరి శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మంగమూరు పంచాయతీకి ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో ఈ పంచాయతీని ఒంగోలు కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ ఎన్నికలు నిర్వహించాలని అధికారులు చర్యలు చేపట్టగా తాను కోర్టుకు వెళ్లడంతో పంచాయతీ కిందే ఎన్నికలు నిర్వహించాలని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాగా గత 13 సంవత్సరాలుగా కోర్టులో మంగమూరు గ్రామపంచాయతీకి ఎన్నికల వివాదం కొనసాగిందని తెలిపారు. ఈఏడాది జూన్‌లో మంగమూరు పంచాయతీకి సంబంధించి కోర్టులో పెండింగ్ కేసులు ముగిసినట్లు వివరించారు. ఇటీవల కొండపి పంచాయతీకి అధికారులు మంగమూరుతో పాటు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని తెలిపారు. కొండపి పంచాయతీకి ఎన్నికలు నిర్వహించి ఎటువంటి పెండింగ్ కేసులు లేకున్నా మంగమూరు పంచాయతీకి ఎన్నికలు నిలిపివేశారని పేర్కొన్నారు. ఈ పంచాయతీకి ఎన్నికలు నిర్వహించాలంటూ ఈమేరకు కోర్టు పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు

● ఆలయాలకు పోటెత్తిన మహిళా భక్తులు

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వరలక్ష్మీవ్రతం పండుగను శుక్రవారం మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరంలోని పలు దేవాలయాలలో సైతం సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిగాయి. స్థానిక మంగమూరు రోడ్ అచలానంద ఆశ్రమంలో ఏర్పాటుచేసిన వరలక్ష్మి వ్రతాలలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీపరిపూర్ణ సిద్ధానంద స్వామి ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన చేశారు. అదేవిధంగా బీవీఎస్ హాలు దగ్గర ఉన్న శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో వరలక్ష్మీవ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొనగా ఆలయ అర్చకులు వారి చేత వ్రతాలను నిర్వహింపజేశారు. ఇక కేశవస్వామిపేట శ్రీవిజయదుర్గా దేవస్థానం, లాయర్‌పేట శ్రీ సాయిబాబా మందిరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం, సంతపేట సాయిబాబా మందిరంలోని శ్రీనాగలక్ష్మి దేవస్థానం మొదలైన పలు దేవాలయాలకు మహిళలు పెద్దసంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

మద్దిపాడు మండలంలో..

మద్దిపాడు: మల్లవరంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు నారాయణం వెంకటాచార్యులు, రాజశేఖర్ ఆచార్యులు ఆధ్వర్యంలో జరిగిన వ్రతాలలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థాన ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ మార్నేని రాఘవ, ఈవో దామా నాగేశ్వరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అదేవిధంగా మద్దిపాడు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అర్చకులు మద్దిపాటి వెంకటరమణ దీక్షితులు, గోపయ్య పంతులు ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి.



మహాలక్ష్మి ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న భక్తులు



అచలానంద ఆశ్రమంలో..

ఉప్పుగుండూరులో..



అమ్మవారికి సారె అందిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

నాగులుప్పలపాడు: మండలంలోని పలు గ్రామాలలో సామూహిక వరలక్ష్మీవ్రతాలను మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఉదయం నుండే దేవాలయాలు మహిళా భక్తులతో కిక్కిరిశాయి. ఉప్పుగుండూరులోని అంకమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవాలయంలో వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. పూజారి గోనుగుంట నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం అన్నసంతర్పణ చేశారు. వాసవీ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వరలక్ష్మి వ్రతాలలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు అమ్మవారికి సారె సమర్పించారు. కార్యక్రమంలో మోటుమర్రి నాగేశ్వరరావు, గోనుగుంట వీరబ్రహ్మాచారి, సాతులూరి సత్యనారాయణ, గోగినేని నాగేశ్వరావు, బెల్లం ఆంజనేయులు, యాదల ప్రకాశరావు, కొంజేటి వెంకటసురేష్‌బాబు, కొంజేటి జలంధర్, వేణు, పులకణం రాజేష్ పాల్గొన్నారు.



అచలానంద ఆశ్రమంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

హరిహరక్షేత్రంలో..

చీమకుర్తి: వరలక్ష్మీవ్రత పర్వదిన వేడుకలను శుక్రవారం మండల పరిధిలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చీమకుర్తి పట్టణంలోని హరిహర క్షేత్రం లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తన కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. మహిళా భక్తులు పెద్దఎత్తున పూజల్లో పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న శిద్దా రాఘవరావు

క్విస్‌లో విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు



మాట్లాడుతున్న జయంత్‌బాబు

ఒంగోలు విద్య, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు బ్రిడ్జికోర్సు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు కళాశాల పూర్వ విద్యార్థులతో ఉపన్యాసలు ఇప్పిస్తున్నారు. కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం సర్వీసెస్ కంపెనీలో ఉన్నత స్థానంలో ఉన్న జయంత్‌బాబు శుక్రవారం తన అనుభవాలను కొత్త విద్యార్థులతో పంచుకున్నారు. టెక్నాలజీలో వస్తున్న మార్పులు, ఉద్యోగ అవకాశాలను వివరించారు. విద్యార్థులు తమ గ్రూపులోని సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధించాలని, అవసరమైన సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాలలోని అధునాతన వసతులను సద్వినియోగంచుకోవాలని కోరారు. కళాశాల అధినేత సూర్యకళ్యాణ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గాయత్రిలకు కృతజ్ఞతలు తెలిపారు.

మాధవ్ పర్యటన విజయవంతంపై హర్షం

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్ నాయకత్వంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సారథ్యం యాత్ర విజయవంతం పట్ల ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. కార్యకర్తల అంకితభావానికి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా సాయిబాబా నగరోత్సవం

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కర్నూల్‌రోడ్ సాయిబాబా నగర్‌లోని శ్రీషిర్డి సాయినాథ దేవస్థానంలో ఆలయ వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి బాబా నగరోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మందిర నిర్వాహకులు టీవీ.శ్రీరామమూర్తి మాట్లాడుతూ శనివారం ఉదయం బాబా వారికి పూలాభిషేకం, అనంతరం భక్తులకు అన్నసమారాధన ఉంటాయని తెలిపారు. కనుక భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు నార్ల రాజశేఖర్, పల్లపోతు వెంకటేశ్వరరావు, మేడికొండ మోహన్‌రావు, ఆకుతోట చంద్ర, సోమిశెట్టి కృష్ణ, తెలిదేవులపల్లి సాయి, సుబ్రహ్మణ్యం, టి.ఆంజనేయులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాపునాడు కో ఆర్డినేటర్‌గా సుధాకర్

ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కాపునాడు జిల్లా కో ఆర్డి నేటర్‌గా చెంగలశెట్టి సుధాకర్‌ను నియమించినట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాపునాడు అధ్యక్ష, కార్యదర్శులు పోగుల మల్లిఖార్జున్, దాసరి పిచ్చయ్యనాయుడు తెలిపారు. శుక్రవారం ఒంగోలులోని కాపునాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఒంగోలు, కొండపి నియోజకవర్గాలకు కో ఆర్డినేటర్‌లను నియమించినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలలో కూడా కో ఆర్డినేటర్‌లను, కమిటీలను నియమించి కాపునాడు బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. కాపు రిజర్వేషన్ కోసం, అలాగే కాపుల హక్కుల సాధనకు కాపునాడు భవిష్యత్ కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో జాయింట్ సెక్రటరీ నారాయణ, సభ్యులు ఆకుల చలమయ్య, గంటా కన్నయ్య, గాజుల కృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు

బీజేపీలో చేరిన డాక్టర్ కృష్ణారావు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఒంగోలుకు చెందిన ప్రముఖ డాక్టర్ ఎం.కృష్ణారావు బీజేపీలో చేరారు. ఒంగోలు నగరంలో కృష్ణమల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేసి గత 20 ఏళ్ళ నుంచి వైద్య సేవలు అందిస్తున్న ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ పురోభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని ఆయన తెలిపారు.

జాన్సన్‌కు నివాళులు

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): తెలుగు సినీ పరిశ్రమలో తన పాటలతో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన గొప్ప రచయిత మోదుకూరి జాన్సన్ అని పలువురు ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు. జాన్సన్ 89వ జయంతిని శుక్రవారం స్థానిక మంచిపుస్తకం కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్‌రావు మాట్లాడుతూ జాన్సన్ పలు నాటకాలు, సినిమాలకు మాటలు, పాటలు అందించి అగ్నికవిగా పేరు పొందారన్నారు. కత్తి కళ్యాణ్ మాట్లాడుతూ న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించి గొప్ప రచయితగా ఎదిగారని చెప్పారు. కరుణా మయుడు వంటి సినిమాకు ఆయన రాసిన మాటలు, పాటలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. కార్యక్రమంలో భీమవరపు సుబ్బారావు, వి.పేరయ్య, దాసరి సుందరం, టి.వెంకటస్వామి, రెబ్బవరపు ఉదయ్, వీరభద్రాచారి, ధనరాజుపల్లి ఆంజనేయులు, వీ.శివరావు, ఏఎల్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే దామచర్ల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఆదరణ పథకం ద్వారా ఉచిత విద్యుత్ పథకం అమలు చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు నాయీ బ్రాహ్మణులు శుక్రవారం ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల షాపులకు 200 యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్ అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరి రమేష్, పెళ్కూరి చినవెంకటేశ్వర్లు, పిల్లుట్ల సుధాకర్, అన్నవరపు వెంకట్రావు, గుంటూరు సారధి తదితరులు పాల్గొన్నారు.

పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్‌కు సత్కారం



ఛైర్మన్ సీతారామయ్యను సత్కరిస్తున్న సభ్యులు

ఒంగోలు(రూరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఉత్తమ సేవలు అందించిన ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (పీడీసీసీబీ)కు అవార్డు దక్కడంపై ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యను సీవీఎన్ రీడింగ్ సభ్యులు ఘనంగా ఘనంగా సత్కరించారు. ఇటీవల ఛైర్మన్ సీతారామయ్య ఆప్కాప్ నిర్వహించిన సభలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు చేతులు మీదగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒంగోలులో సీవీఎన్ రీడింగ్ రూమ్ పాలకవర్గసభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి అభినందించారు. అనంతరం పలు అంశాలపై వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీవీఎన్ రీడింగ్ రూమ్ అధ్యక్షుడు ఇ.గురునాథరావు, కార్యదర్శి కె.రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు ఆర్.నితిన్‌రెడ్డి, కోశాధికారి ప్రతాప్, జాయింట్ సెక్రటరీ టి.నవీన్, ఈసీలు శేషుబాబు, కిరణ్, రామకృష్ణ, బాలకృష్ణ, పూర్ణచంద్రరావు, శ్రీధర్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీగిరి గిరిప్రదక్షిణ



గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రీగిరి గిరి ప్రదక్షిణ సేవా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఒంగోలులో గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక రథంపై అలిమేలు మంగ, పద్మావతి, వేంకటేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులను ఉంచి కోర్ట్ సెంటర్ బాపూజీ గోశాల వద్ద నుంచి కేశవస్వామిపేట, సీతారంపురం, గద్దలగుంట, రాజాపానగల్ రోడ్ మొదలైన రహదారులలో కొనసాగిన గిరిప్రదక్షిణ శ్రీగిరి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంది. అనంతరం పురోహితులు భక్తులకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ చేశారు. కమిటీ నిర్వాహకులు బొమ్మిరెడ్డి రాఘవ రెడ్డి, దేసు కృష్ణారావు పర్యవేక్షణ చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నోబిడ్‌లతో పొగాకు రైతుల అగచాట్లు

● వ్యాపారుల తీరుపై తీవ్ర నిరసన



బేళ్లను ఇళ్లకు తీసుకుపోతున్న రైతులు

ఒంగోలు(రూరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఒంగోలు పొగాకు వేలంకేంద్రం-2లో జరుగుతున్న వేలంలో నోబిడ్‌లు భారీగా నమోదు అవుతున్నాయి. శుక్రవారం జరిగిన వేలంలో 166 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. మొత్తం 740 బేళ్లు వేలానికి రాగా 510 బేళ్లు మాత్రమే కొనుగోలు చేశారు. పలు కారణాలతో మిగతా బేళ్లను కొనుగోలు చేయకపోవడంతో వాటిని తమ ఇళ్లకు తీసుకుపోయారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నోబిడ్‌లతో తమకు తీవ్ర నష్ట వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని పొగాకు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మహిళకు గాయాలు

మద్దిపాడు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): స్కూటీ అదుపుతప్పి మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం గుండ్లాపల్లి ఫ్లైఓవర్‌పై జరిగింది. మార్టూరుకు చెందిన ఆర్.సీతామహాలక్ష్మి తన స్కూటీపై ఒంగోలు నుంచి మార్టూరు వెళుతుండగా ఒక్కసారిగా లారీ రావడంతో అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కింది. దీంతో ఆమె తలకు గాయాలు కాగా ప్రైవేటు వాహనంలో మేదరమెట్ల వైద్యశాలకు తరలించారు.

వసతి గృహ విద్యార్థులకు నీటి కష్టాలు..!

● ఒంగోలు ఎస్సీ హాస్టల్-2 విద్యార్థుల అవస్థలు

● పట్టించుకోని వార్డెన్





కార్పొరేషన్‌కు చెందిన పైపులైన్, చేతిపంపు నుంచి నీరు పట్టుకుంటున్న విద్యార్థులు

ఉన్నతంగా చదువుకునేందుకు ఉన్న ఊరు వదిలి ఒంగోలు విచ్చేసిన వసతి గృహ విద్యార్థులకు నీటి కష్టాలు వెంటాడుతున్నాయి. ఒక వైపు మండుతున్న ఎండలకు గొంతు తడిచే పరిస్థితి లేకపోగా, నాలుగు రోజులుగా కనీసం స్నానాలు కూడా కరువయ్యాయి. వివరాల్లోకెళితే.. ఒంగోలు నగరం అంజయ్య రోడ్‌లోని ప్రభుత్వ ఎస్సీ హాస్టల్-2లో ఇంటర్ నుంచి డిగ్రీ వరకు విద్యనభ్యసిస్తున్న 150 మంది విద్యార్థులు ఉన్నారు. వారు నీటి కోసం అల్లాడిపోతున్నారు. హాస్టల్‌లో ఏర్పాటు చేసిన మోటరు చెడిపోవడంతో కనీసం మరమ్మతులు కూడా చేయించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత వార్డెన్ మునికుమార్ దృష్టికి తీసుకెళ్ళినా స్పందించకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కొందరు విద్యార్థులు తిరిగి ఇళ్ళకు వెళ్ళిపోగా, కొందరు అక్కడే ఉంటూ దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కనీసం వాడుకోవడానికి కూడా నీరు లేని పరిస్థితి ఇక్కడ చోటు చేసుకుంది. దీంతో సమీపంలోని కార్పొరేషన్‌కు చెందిన చేతిపంపు (బోరింగ్) నుంచి ఉప్పునీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి హాస్టల్‌లోని నీటి సమస్య పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

- ఒంగోలు కార్పొరేషన్ (ఆంధ్రజ్యోతి)

ఓటర్ల జాబితా సమగ్ర సవరణను వ్యతిరేకించాలి

● వామపక్ష నాయకుల ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్) ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదమని వామపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను దేశంలోని ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్కే.మాబు మాట్లాడుతూ మరో రెండు నెలల్లో జరగనున్న బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో అధికారాన్ని కాపాడుకునేందుకు ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు, విదేశీ ఓటర్లు ఉన్నారనే కారణంతో ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా 64 లక్షల ఓట్లను తొలగించారని విమర్శించారు. తాను భారత పౌరుడినని నిరూపించుకోవాల్సిన బాధ్యతను ఓటర్లపై పెట్టడమంటే రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు నిరాకరించడమేనని స్పష్టం చేశారు. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సీహెచ్.సాగర్ మాట్లాడుతూ బీజేపీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని మత సామరస్యాన్ని, ప్రజాస్వామ్యవస్థలను నాశనం చేస్తుందని ఆరోపించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జీవీ.కొండారెడ్డి మాట్లాడుతూ ఎప్పుడో చేపట్టాల్సిన ఓటర్ల సవరణ ప్రక్రియను బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టడం కుట్రదాగి ఉందని ఆరోపించారు. ధర్నాకు సీపీఐఎంఎల్(న్యూడెమోక్రసీ), పలు ట్రేడ్ యూనియన్లు, ఇతర సంఘాలు మద్దతు ప్రకటించాయి. కార్యక్రమంలో నాయకులు కంకణాల ఆంజనేయులు, రమేష్, పెంట్యాల హనుమంతరావు, జె.జయంతిబాబు, కాలం సుబ్బారావు, జి.రమేష్, బంకా సుబ్బారావు, బి.రఘురాం, వి.బాలకోటయ్య, టి.రాము, పెంట్యాల కల్పన, కేజీ.మస్తాన్, ఉబ్బా ఆదిలక్ష్మి, జి.శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, టి.మహేష్, సీహెచ్.రాంబాబు, భక్తసింగ్‌రాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నగరం 'పచ్చ'గుండేలా..!

ఒంగోలు నగర అభివృద్ధి.. సుందరీకరణ కోసం కార్పొరేషన్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఇప్పటికే రహదారుల విస్తరణ.. మరోవైపు సెంటర్ డివైడర్లు, ప్రభుత్వ కార్యాలయాల ప్రహరీలకు అందమైన రంగులతో, ఆకట్టుకునే బొమ్మలతో ముస్తాబు చేశారు. ఇకపై నగరంలో పచ్చని మొక్కలు పెంచే దిశగా కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఒంగోలు నగరానికి సుమారుగా 5వేల మొక్కలును దిగమతి చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం.. నగర వీధులలో వీటిని నాటనున్నారు. అందులో సగం మొక్కలు నీడనిచ్చే చెట్లు ఉంగా, మిగిలిన సగం వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలను తీసుకొచ్చారు. కడియం నుంచి తీసుకొచ్చిన ఐదువేల మొక్కలను కార్పొరేషన్ కార్యాయలంలో ఉంచగా, ఇళ్ళలో పెంచుకునేవారికి కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు.

- ఒంగోలు కార్పొరేషన్(ఆంధ్రజ్యోతి)



కార్పొరేషన్ కార్యాలయంలోకి మొక్కలను దించుతున్న కూలీలు

ఘనంగా శ్రీవారి పవిత్రోత్సవాలు



వస్త్రాలను సమర్పిస్తున్న న్యాయాధికారి నరేంద్రరెడ్డి దంపతులు

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి పవిత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం జూనియర్ సివిల్ న్యాయాధికారి కంది నరేంద్రరెడ్డి, స్వప్న దంపతులు స్వామి వారికి మేల్ ఛాట్ వస్త్రాలను సమర్పించారు. అనంతరం వారికి వేదపండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అర్చకులు పరాంకుశం సీతారామాచార్యులు ప్రత్యేక పూజలు, చతుర్వేద పారాయణ మొదలైన కార్యక్రమాలను వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి ఛైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, అర్జిత సేవల ధర్మకర్త సీవీ.రామకృష్ణా రావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, లక్ష్మీకుమారి, డాక్టర్ శ్రీనివాసచరణ్‌రాజీవ్, ఆలూరు జైశంకర్ తదితరులు పర్యవేక్షించారు.

ముమ్మరంగా వరినాట్లు

● సాగర్ కాలువలకు నీరు విడుదల

● ఆయకట్టు భూముల్లో సాగు ఆరంభం

దర్శి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): దర్శి ప్రాంతంలో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. ఈ ఏడాది ఊహించని విధంగా శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు ముందుగానే నిండిన విషయం తెలిసిందే. వరద నీరు ఇంకా వస్తుండటంతో సాగర్ కాలువలకు నీరు విడుదల చేశారు. దీంతో ఆయకట్టు భూముల్లో రైతులు వరిసాగు ఆరంభించారు. బోర్ల వసతి ఉన్న రైతులు గత నెలలోనే వరినార్లు పోశారు. ప్రస్తుతం సాగర్ కాలువలకు నీరు విడుదల కావటంతో ఆ ప్రాంత రైతులు ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. మండలంలోని తూర్పువీరాయపాలెం, బోట్లపాలెం, చెరువుకొమ్ముపాలెం, పాపిరెడ్డిపాలెం, దర్శి తదితర ప్రాంతాల రైతులు వరినాట్లు వేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సక్రమంగా వర్షాలు లేకపోవటంతో సాగర్ ఆయకట్టులో అధికశాతం పైర్లు వేయలేదు. ఆయకట్టు భూములు ఖాళీగా ఉండటంతో దుక్కులు దున్ని పెట్టారు. దీంతో ప్రస్తుతం వరినాట్లు వేసుకునేందుకు అనుకూలంగా ఉంది. గత 20 సంవత్సరాల కాలంలో జూలై నెలలోపు శ్రీశైలం, సాగర్ డ్యామ్‌లు నిండటం ఇదే ప్రథమం. జలాశయాలు నిండు కుండలా కళకళలాడుతుండటంతో సాగునీటికి ఢోకాలేదు. దీంతో అన్నదాతలు ఆనందంతో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు.



మాగాణి కోసం దమ్ము చేస్తున్న ట్రాక్టర్



చెరువుకొమ్ముపాలెంలో వరినాట్లు వేస్తున్న కూలీలు

అవీ..ఇవీ



వై పాలెంలో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

దుకాణాల వద్ద రాఖీ సందడి

ఎర్రగొండపాలెం రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి):అక్కా తమ్ముళ్ళు, అన్నా చెల్లెళ్ళ మధ్య ఆత్మీయ బంధానికి ప్రతీకగా శ్రావణ మాసంలో పౌర్ణమి రోజు నిర్వహించే వేడుకే రక్షాబంధన్. ఈ రక్షబంధన్ శనివారం కావడంతో శుక్రవారం ఉదయం నుంచి ఎర్రగొండపాలెంలోని పలు దుకాణాల వద్దకు యువతులు, మహిళలు చేరుకోని వారికి నచ్చిన రాఖీలు కొనుగోలు చేస్తున్నారు. ప్రసుత్తం మార్కెట్‌లో వివిధ రకాల రాఖీలు అకట్టుకుంటున్నాయి. వీటితో పాటు కొంత మంది ఆన్‌లైన్ ద్వారా వారికి నచ్చినవి బుక్ చేసుకుంటున్నారు. స్థానికంగా దుకాణాల్లో రూ.5 నుంచి రూ.500 వరకు అందుబాటులో ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు.



కరపత్రాలు చూపుతున్న టీడీపీ నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

● ఒంగోలు పార్లమెంటు

టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య

పెద్ద దోర్నాల, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఒంగోలు పార్లమెంటు టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య అన్నారు.మండలంలోని అయినముక్కుల గ్రామం ఎస్సీ కాలనీలో సుపరిపానలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లయ్య ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలును ప్రజలకు వివరించారు. ఇప్పటికే అమలు చేసిన పథకాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. అన్ని వర్గా ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పాటు పడే కూటమి ప్రభుత్వానికి అండగా ఉందామని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎలకపాటి మరియబాబు, దర్శనం ఏసోబు, నాగేశ్వరరావు, సామేలు, నాగయ్య, శేఖర్, ఆదాము, వెంకటేశ్వర్లు, నాగార్జున పాల్గొన్నారు.



ఫ్రెషర్స్ డేలో విద్యార్థులతో మాట్లాడుతున్న వార్డెన్ మురళి

వసతిగృహంలో విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలి

రాచర్ల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వసతి గృహంలో చదువుకునే విద్యార్థులు సోదరభావంతో స్నేహపూర్వకంగా ఉండాలని వసతి గృహ సంక్షేమాధికారి ఎస్. మురళి అన్నారు. మండలంలోని అనుములవీడు బీసీ బాలుర వసతి గృహంలో శుక్రవారం ఆయన ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కొత్తగా హాస్టల్‌లో చేరిన విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ప్రేమగా, గౌరవంగా చూడాలని, జూనియర్లు అనే చిన్నచూపు చూడొద్దు అని అన్నారు. ముఖ్యంగా విద్యపై దృష్టిసారించాలని, మంచి ఫలితాలు సాధిం తల్లిదండ్రులకు, హాస్టల్‌కు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక పెద్దలు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

11 కేవీ విద్యుత్ లైన్ పరిశీలన

రాచర్ల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అనుములవీడు ఎస్సీ కాలనీలో దళితుల ఇళ్లపై నుంచి వెళుతున్న 11 కేవీ విద్యుత్ లైన్‌ను తొలగిస్తామని రాచర్ల విద్యుత్ శాఖ ఏఈ కె. బాలగురవయ్య అన్నారు. 11 కేవీ విద్యుత్ లైన్‌తో పొంచి ఉన్న ప్రమాదం అని గత గురువారం ఆంధ్రజ్యోతి లో వచ్చిన కథనానికి స్పందించిన ఆయన శుక్రవారం ఎస్సీ కాలనీలో విద్యుత్ లైన్‌ను పరిశీలించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వారి అనుమతితో పొంచి ఉన్న ముప్పును తొలగించి సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏఈ వెంట లైన్‌మన్ రహమత్ బాష, హెల్పర్ రామిరెడ్డి ఉన్నారు.

పట్టణాభివృద్ధే ధ్యేయంగానే ముందుకు

● భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నూతన మాస్టర్ ప్లాన్

● అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నూతన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించామని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక కాలేజీ రోడ్డులోని శుభం కన్వెన్షన్ హాలులో శుక్రవారం మార్కాపురం మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక విభాగం, ఒంగోలు అర్బన్ డెవలప్‌ఎమెంట్ అథారిటీ(ఒడా)లు రూపొందించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ 2002వ సంవత్సరంలో మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారన్నారు. మళ్లీ 20 సంవత్సరాలకు నూతన ప్లాన్‌ను తయారు చేయాల్సివున్నా అప్పట్లో కరోనా పరిస్థితుల వలన వాయిదా పడిందన్నారు. 23 సంవత్సరాల తర్వాత మళ్లీ మాస్టర్ ప్లాన్ ఏర్పాటు చేసకుంటున్నామన్నారు. ఈ ప్లాన్ 2041 వరకు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రూపొందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా త్వరలో మార్కాపురం జిల్లా కాబోతుందన్నారు. ఈ నేపథ్యంలో రహదారులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పెరుగుతున్న వాహనాల సంఖ్య, ట్రాఫిక్ ఇబ్బందుల నేపథ్యంలో ప్రధాన రహదారులు ఎక్కడా 60 అడుగులకు లోపు ఉండే అవకాశం లేదన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాలంటే రహదారులను విస్తరించాల్సి ఉందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. పట్టణ అభివృద్ధే ముఖ్యమని రాజకీయాలకు తాము ఎక్కడా చోటు ఇచ్చే ప్రసక్తే లేదని అన్నారు. ఆక్రమణల విషయంలో స్వపక్షానికి చెందిన వారైనా ఉపేక్షించేదిలేదన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ అప్రూవల్ లేని నిర్మాణాలు ఉండకూడదన్నారు. అనుమతులు లేని లేఅవుట్‌లు ఉంటే ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకోవాలన్నారు. ప్రస్తుతం తయారు చేసిన మాస్టర్ ప్లాన్‌లో మార్కాపురం, తర్లుపాడు, పెద్దారవీడు మండలాల్లోని పలు గ్రామాలు ఉన్నాయన్నారు. కానీ ఆయా గ్రామాల ప్రజల అభిప్రాయాలను సేకరించిన తరువాతే వాటిని పట్టణంలో కలిపేందుకు నిర్ణయిస్తారన్నారు. ఎక్కడా బలవంతంగా గ్రామాలను కలిపే చర్యలు ఉండవన్నారు. మాస్టర్ ప్లాన్‌పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఒడా) ప్లానింగ్ అధికారి బాబూరావు, మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, తహసీల్దార్ కె.చిరంజీవి, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

స్థానిక పెద్దనాగులవరం రోడ్డులో నూతనంగా మంజూరైన డ్రైన్ పనులకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.37 లక్షలతో 430 మీటర్ల మేర డ్రైన్ నిర్మాణం చేపట్టినట్లు కమిషనర్ డీవీఎస్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ స్థానిక పెద్దనాగులవరం రోడ్డులో మురుగు కాలువలు లేకపోవడంతో రహదారులపైనే పారుతోందన్నారు. వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. శివారు కాలనీల్లో నెలకొన్న సమస్యలన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. త్వరలో రెండోవైపు కూడా ఒడా నిధులతో డ్రైన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఏఈ భూపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు పి.ఇబ్రహీంఖాన్, హుసేన్‌ఖాన్, బాబు, కౌన్సిలర్ నాలి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



పుల్లలచెరువు రహదారిలో ఏర్పడిన మార్జిన్లు, గుంతలు



అదే రహదారి నేడు అద్దంలా మారింది

అద్దంలా రహదారులు

● ఎరిక్షన్ బాబు చొరవతో రూ. 2 కోట్ల నిధులతో మరమ్మతులు

● హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

ఎర్రగొండపాలెం రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): నిన్న మొన్నటి వరకు ఆ రహదారిలో వాహనాలపై వెళ్లాలంటే భయపడుతూ ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉంది. కానీ నేడు అలా కాదు ఆ రహదారి అద్దంలా మారింది ఆ రహదారే పుల్లలచెరువు రోడ్డు. ఎర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువు వెళ్లే రహదారి అధ్వానంగా ఉండటంతో పాటు మార్జిన్లు ప్రమాదకరంగా ఉన్నాయి. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఈ నేపథ్యంలో ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు విషయాన్ని రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ రహదారిలో 10 కిలో మీటర్ల వరకు మరమ్మతుల కోసం సుమారు రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేయించారు. గత నెల 17వ తేదీన అందుకు సంబంధించి పనులకు ఎరిక్షన్ బాబు నాయకులు, అధికారులతో కలసి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్ ఆ పనులను వేగంగా పూర్తి చేశారు. దీనితో ఆ రహదారి అద్దంలా మారడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ముమ్మరంగా కాల్వ పనులు

రాచర్ల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుడిమెట్ట పంచాయతీ పరిధిలోని జి. కొత్తపల్లి గ్రామ సమీపంలో కోతకు గురైన కాలువ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కొమరోలు మండలంలోని నల్లగుంట్ల అటవీ ప్రాంతం నుంచి ఈ కాల్వ రాచర్ల మండలం గుడిమెట్ల శంకరుని చెరువుకు అనుసంధానంగా ఉంది. ఆ ప్రాంతంలో కురిసే వర్షాల వలన వచ్చే వరదనీరు ఈ కాలువ ద్వారా గుడిమెట్ల శంకరుని చెరువుకు చేరుతుంది.

అయితే గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు వరద ఉధృతి అధికమై కొత్తపల్లి సమీపంలో ఈ కాలువ కోతకు గురై భారీ నష్టం జరిగి రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం కలిగింది. తద్వారా చెరువుకు చేరవలసిన నీరు అంతా వృథా అం౨౨ పో వ డ వే ం కాకుండా ఆయకట్టు రైతులు, గ్రామ ప్రజలు తాగు, సాగునీరుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యను స్థానిక నాయకులు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఆయన తక్షణమే ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి దాదాపు రూ.75లక్షల నిధులు మంజూరు చేయించి కాలువ పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీంతో పనులు ప్రారంభించిన అధికారులు, కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈ కాల్వ పనులు పూర్తయితే చెరువుకు నీరు చేరి తమకు సాగు, తాగు నీరు సమృద్ధిగా అందుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



పరిశీలిస్తున్న ఆర్‌అండ్‌బి ఏఈ సుధాకర్



అమ్మవారికి అభిషేకం చేస్తున్న దేవస్థాన కమిటీ ప్రతినిధులు

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

గిద్దలూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మహిళలు శ్రావణ శుక్రవార పూజలను వేడుకగా జరుపుకున్నారు. శ్రావణమాసంలోని శుక్రవారం నాడు పలుచోట్ల సామూహికంగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు వాడకట్టు రంగసత్యనారాయణ దంపతులు, కమిటీ ప్రతినిధులు, మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలలో పాల్గొన్నారు. అమ్మవారికి పంచామృతాభిషేకం చేశారు. వాసవి ఆర్యవైశ్య మహిళ మండలి అధ్యక్షురాలు బాదం పుష్ప ఆధ్వర్యంలో మహిళ మండలి సభ్యులు 30కి పైగా ప్రసాదాలను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు వరలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా సుమారు 2వేల మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

కంభంలో

కంభం : కంభం, అర్ధవీడు మండలాల్లో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కంభంలో శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం, కోట సత్యవరాంబదేవి ఆలయం, తదితర దేవాలయాలలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. గృహాలలో మహిళలు ఇరుగుపొరుగు వారిని పిలిచి తాంబూలాలు ఇచ్చి ముత్తైదువుల ఆశీర్వాదాలు తీసుకున్నారు.

మార్కాపురంలో..

మార్కాపురం వన్‌టౌన్ : శ్రావణ మాసంలో మూడవ శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని మార్కాపురం పట్టణంలో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు ఆచరించారు. పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో రాజ్యలక్ష్మీ, మార్కండేశ్వర స్వామి ఆలయంలో జగదాంబ, పోలేరమ్మ ఆలయంలో పోలేరమ్మ, తదిరత ఆలయాలలో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.



మార్కాపురంలో ప్రత్యేక అలంకరణలో వరలక్ష్మీ అమ్మవారు

పెద్దదోర్నాలలో

పెద్ద దోర్నాల :వరలక్ష్మీ దేవి వ్రతాన్ని మండల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయం, తిమ్మాపురంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయం, తదితర గ్రామాల్లోని అమ్మవారి దేవాలయాల్లో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొని పూజలు చేశారు. అనంతరం ప్రసాదం పంపిణీ నిర్వహించారు.

ఎర్రగొండపాలెంలో

ఎర్రగొండపాలెం: శ్రా వణ శుక్ర వారం ప్రత్యేకించి వరలక్ష్మీవ్రతం కావడంతో శుక్రవారం మహిళలు భక్తి శ్రద్ధతో వరలక్ష్మీ దేవి అమ్మవారికి కొత్తచీరలు సమర్పించి, పూలు, ఫలాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వాసవీకన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో ఆర్య వైశ్య మహిళలు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

నేడు జేవీవీ జిల్లా మహాసభ

గిద్దలూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్ఎస్‌ప్లాజా ఆవరణలో ఈనెల 9వ తేదీ శనివారం జిల్లా 18వ జనవిజ్ఞాన వేదిక జిల్లాస్థాయి మహాసభ నిర్వహిస్తున్నట్లు జేవీవీ రాష్ట్ర నాయకులు పి.స్వరూపారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభకు ఎందరో శాస్త్రవేత్తలు, మేధావులు, వైద్యులు హాజరు కానున్నారని, జిల్లా నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకుంటారని పేర్కొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం - తల్లీ బిడ్డ క్షేమం

పుల్లలచెరువు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): పుల్లలచెరువు మండలంలోని రెంటపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ అంబులెన్స్‌లో ప్రసవించింది. శుక్రవారం రెంటపల్లికి చెందిన కె.సునీతకు పురిటినొప్పులు రావడంతో 108 కాల్ సెంటరుకు ఫోన్ చేశారు.దీంతో ఎమర్జెన్సీ టెక్నీషియన్స్ నాని, కిశోర్,బంధువుల సహకారంతో మహిళకు మార్గ మధ్యంలో ప్రసవం చేయించారు. మహిళ ఆడబిడ్డకు జన్మనిచ్చింది.



విలేకరుల సమావేశంలో మట్లాడుతున్న ఆర్‌ఎం సత్యనారాయణ

స్త్రీశక్తి పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

● ఆర్‌ఎం సత్యనారాయణ

పొదిలి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న స్త్రీశక్తి పథకాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఒంగోలు రీజినల్ మేనేజర్ సత్యనారాయణ కోరారు. అందులో భాగంగా రెండురోజులుగా పొదిలి డిపోలో మకాంవేసి బస్సుల మరమ్మతులు, మహిళలకు సౌకర్యాలు, రూట్ మ్యాప్‌లను సిబ్బందికి అవసరమైన సలహాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మహిలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బస్టాండ్ ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచించారు. ముఖ్యంగా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని మహిళా ప్రయాణికులు కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండేరూట్లలో ట్రిప్పులను పెంచేందుకు, బస్సుల సంఖ్యను అవసరమైతే పెంచనున్నట్లు తెలిపారు. రద్దీని బట్టి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలో 385 ఆర్టీసీ బస్సులతో పాటు మరో 100 అద్దె బస్సులను ఈపథకానికి కేటాయించనున్నట్లు తెలిపారు. పొదిలి డిపో నుంచి 70 బస్సులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. దర్శి దొనకొండ, పొదిలి మార్కాపురం షటిల్ సర్వీసులు నడిపేందుకు ప్రణాళిక వేస్తున్నామన్నారు. బస్సులకు అవసరమైన మరమ్మతులను ఆయన స్వయంగా దగ్గర ఉండి పర్యవేక్షించారు. నిత్యం జిల్లాలో లక్షా 50వేల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు 15 నుంచి ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళలు ప్రయాణించేటప్పుడు విధిగా ఆధార్, ఓటరు, రేషన్‌కార్డ్ లాంటి గుర్తింపు కార్డులను వెంట తెచ్చుకోవాలన్నారు. ప్రస్తుతం ఆక్యుపెన్సీ రేటు 70శాతంగా ఉందని, ఇకనుంచి 90శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.



ఎమ్మెల్యే నారాయణరెడ్డికి సమస్యను వివరిస్తున్న పొగాకు రైతులు

పొగాకు రైతుల సమస్యలను పరిష్కరిస్తా

● ఐటీసీ అధికారులతో మాట్లాడి

కొనుగోలుకు ఒప్పించిన ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): పొగాకు రైతుల సమస్యను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వారికి హామీ ఇచ్చారు. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మార్కాపురం, తర్లుపాడు మండలాలకు చెందిన వైట్‌బర్లీ పొగాకు పండించిన రైతులు తనను కలిశారన్నారు. ఐటీసీ కంపెనీ పూర్తిగా కొనుగోళ్లు నిలిపివేసిందని తెలిపారన్నారు. చిన్నపాటి కంపెనీలు అసలు కొనుగోలుకు మొగ్గుచూపడం లేదని తెలిసిందన్నారు. దీంతో తాను ఐటీసీ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడానన్నారు. నియోజకవర్గ పరిధిలో సుమారు 12 వేల క్వింటాళ్ల మేర కొనుగోళ్లు చేసేందుకు కంపెనీ ప్రతినిధులు అంగీకరించారని తెలిపారు. వ్యాపారులు, రైతులు సఖ్యతతో ఉండి దిగుబడులు అమ్ముకోవాలని సూచించానని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు పుచ్చనూతల గోపీనాథ్‌చౌదరి, కాయకాకుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

35 మద్యం బాటిళ్లు స్వాధీనం

● మహిళ అరెస్ట్

కొనకనమిట్ల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని చినారికట్ల గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళను పొదిలి ఎక్సైజ్ సీఐ అరుణకుమారి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఆమెతెలిపిన వివరాల ప్రకారం చినారికట్ల జంక్షన్‌లో మద్యం బెల్టుషాపు నిర్వహిస్తుందనే సమాచారంతో దాడులు చేశామని ఈదాడులలో తోట సుబ్బరత్తమ్మ అనే మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి 35 బాటిళ్ల స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్ట్ చేసినట్లు సీఐ అరుణకుమారి తెలిపారు. నిందితురాలిని శనివారం కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.



మద్యం అమ్ముతూ పట్టుబడ్డ మహిళ



బేస్తవారపేటలో మాట్లాడుతున్న పుల్లయ్య

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

బేస్తవారపేట,ఆగస్టు8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని చేపట్టిన సీపీఐ బస్సు యాత్రకు బేస్తవారపేటలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రజా నాట్యమండలి నిర్వహించిన ఆట పాటల ద్వారా ప్రజలకు వినిపించారు.ఈనెల 20వతేదీ నుంచి 25వతేది వరకు ఒంగోలు పట్టణంలో జరిగే మహాసభలకు ప్రజలు తరలిరావాలని శుక్రవారం బేస్తవారపేటలో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతు నాయకులు,సీనియర్ కమ్యూనిస్టు నాయకులు, రైతుసంఘం, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

దొనకొండ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): గౌతమీ డిగ్రీ కాలేజీలో చదువుతున్న విద్యార్థులు పోస్టుమెట్రిక్ అనంతర ఉపకార వేతనాల రెన్యూవల్స్‌కు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నాని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన అర్హతకల్గిన విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జూదరుల అరెస్ట్

వెలిగండ్ల, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని కంకణంపాడు పంట పొలాల్లో శుక్రవారం పేకాట ఆడుతున్నట్టు సమాచారం అందిందని ఎస్ఐ కృష్ణపావని తెలిపారు. సిబ్బందితో కలిసి స్థావరంపై దాడిచేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. వారినుంచి రూ.5,510 నగదు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీ

ముండ్లమూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పసుపుగల్లు గ్రామానికి చెందిన గూడాల శ్రీనివాసరెడ్డికి చెందిన ద్విచక్ర వాహనం గురువారం రాత్రి చోరీకి గురైంది. శ్రీనివాసరెడ్డి గ్రామంలో జరుగుతున్న ఒక వివాహానికి వెళ్ళారు. ఆ తరువాత చూసుకోగా ద్విచక్ర వాహనం లేదు. శుక్రవారం శ్రీనివాసరెడ్డి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

కనిగిరి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): హనుమంతునిపాడు మండలం వీరరామాపురం గ్రామంలో పిడుగుపాటుకు వ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోన దానయ్య (50) శుక్రవారం సాయంత్రం పొలంలో పనిచేస్తున్నాడు. ఒక్కసారిగా గాలులు, ఉరుములతో వర్షం పడుతుండటంతో సమీపంలో ఉన్న రేకుల షెడ్డులోకి వెళుతున్నాడు. ఈక్రమంలో సమీపంలో పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

35 మద్యం బాటిళ్లు స్వాధీనం

కొనకనమిట్ల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని చినారికట్ల గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళను పొదిలి ఎక్సైజ్ సీఐ అరుణకుమారి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఆమెతెలిపిన వివరాల ప్రకారం చినారికట్ల జంక్షన్‌లో మద్యం బెల్టుషాపు నిర్వహిస్తుందనే సమాచారంతో దాడులు చేశామని ఈదాడులలో తోట సుబ్బరత్తమ్మ అనే మహిళను అదుపులోకి తీసుకొని ఆమెవద్ద నుంచి 35 బాటిళ్ల స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్ట్ చేసినట్లు సీఐ అరుణకుమారి తెలిపారు. నిందితురాలిని శనివారం కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.

విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలి

రాచర్ల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వసతి గృహంలో చదువుకునే విద్యార్థులు సోదరభావంతో స్నేహపూర్వకంగా ఉండాలని వసతి గృహ సంక్షేమాధికారి ఎస్. మురళి అన్నారు. మండలంలోని అనుములవీడు బీసీ బాలుర వసతి గృహంలో శుక్రవారం ఆయన ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కొత్తగా హాస్టల్‌లో చేరిన విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ప్రేమగా, గౌరవంగా చూడాలని, జూనియర్లు అనే చిన్న చూపు చూడొద్దు అని అన్నారు. ముఖ్యంగా విద్యపై దృష్టిసారించాలని, మంచి ఫలితాలు సాధిం తల్లిదండ్రులకు, హాస్టల్‌కు మంచి పేరు తేవాలని సూచించారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

పెద్ద దోర్నాల, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఒంగోలు పార్లమెంటు టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య అన్నారు.మండలంలోని అయినముక్కుల గ్రామం ఎస్సీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లయ్య ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలును ప్రజలకు వివరించారు. ఇప్పటికే అమలు చేసిన పథకాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. అన్ని వర్గా ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడే కూటమి ప్రభుత్వానికి అండగా ఉండామని కోరారు. కార్యక్రమంలో ఎలకపాటి మరియ బాబు, దర్శనం ఏసోబు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరినాట్లు

- సాగర్ కాలువలకు నీరు విడుదల
- ఆయకట్టు భూముల్లో సాగు ఆరంభం

దర్శి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): దర్శి ప్రాంతంలో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. ఈ ఏడాది ఊహించని విధంగా శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు ముందుగానే నిండిన విషయం తెలిసిందే. వరద నీరు ఇంకా వస్తుండటంతో సాగర్ కాలువలకు నీరు విడుదల చేశారు. దీంతో ఆయకట్టు భూముల్లో రైతులు వరిసాగు ఆరంభించారు. బోర్ల వసతి ఉన్న రైతులు గత నెలలోనే వరినార్లు పోశారు.



చెరువుకొమ్ముపాలెంలో వరినాట్లు వేస్తున్న కూలీలు



మాగాణిలో దమ్ము చేస్తున్న రైతు

ప్రస్తుతం సాగర్ కాలువలకు నీరు విడుదల కావటంతో ఆ ప్రాంత రైతులు ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. మండలంలోని తూర్పువీరాయపాలెం, బోట్లపాలెం, చెరువుకొమ్ముపాలెం, పాపిరెడ్డిపాలెం, దర్శి తదితర ప్రాంతాల రైతులు వరినాట్లు వేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సక్రమంగా వర్షాలు లేకపోవటంతో సాగర్ ఆయకట్టులో అధికశాతం పైర్లు వేయలేదు. ఆయకట్టు భూములు ఖాళీగా ఉండటంతో దుక్కులు దున్ని పెట్టారు. దీంతో ప్రస్తుతం వరినాట్లు వేసుకునేందుకు అనుకూలంగా ఉంది. గత 20 సంవత్సరాల కాలంలో జూలై నెలలోపు శ్రీశైలం, సాగర్ డ్యామ్‌లు నిండటం ఇదే ప్రథమం. జలాశయాలు నిండుకుండలా కళకళలాడుతుండటంతో సాగునీటికి ఢోకాలేదు. దీంతో అన్నదాతలు ఆనందంతో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

దొనకొండ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం పూజలను ప్రజలు శాస్త్రోక్తంగా జరుపుకున్నారు. శ్రావణమాసంలోని 3వ శుక్రవారం నాడు పలు చోట్ల సామూహికంగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. దొనకొండలోని శ్రీఆనంద ఆశ్రమంలో ధర్మకర్త కాకర్ల భైరవానందస్వామి నేతృత్వంలో వరలక్ష్మీ వ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, కలసపూజ, శ్రీవరలక్ష్మీ అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు భైరవానందస్వామి తీర్థప్రసాదాలు అందించి మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల వెంకటరెడ్డి, మంచా మీనాకుమారి, తదితరులు పాల్గొన్నారు.



దొనకొండ: ఆనంద ఆశ్రమంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పామూరు: ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మిదేవి



దర్శి: కనకదుర్గమ్మదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

దర్శి: మండలంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలు వైభవంగా జరిగాయి. అనాదిగా శ్రావణమాసంలో పౌర్ణమికి ముందువచ్చే శుక్రవారం రోజు మహిళలు నోములు నోచి వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తారు. అమ్మవారికి నియమనిష్టలతో వ్రతం చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయనేది భక్తుల నమ్మకం. దర్శి పట్టణంలోని కనకదుర్గమ్మ, పోలేరమ్మ, వాసవీకన్యకా పరమేశ్వరీదేవి, లక్ష్మీ సమేతా వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. మహిళలు వ్రతాలు నిర్వహించారు.

ముండ్లమూరు: మండలంలోని పలు దేవాలయాల్లో సామూహిక వ్రతాలు నిర్వహించారు. పెదఉల్లగల్లు వెంకటేశ్వర స్వామి ఆలయం, పులిపాడు శివాలయం, బొప్పుడివారిపాలెంలోని పోలేరమ్మ ఆలయం, ఈదర రాజ రాజేశ్వరిదేవి ఆలయం, మారెళ్ళ చెన్నమల్లేశ్వర స్వామి దేవాలయం, నూజెండ్లపల్లిలో పోలేరమ్మ ఆలయాల్లో మహిళలు పూజలు నిర్వహించారు.

తాళ్లూరు: వరలక్ష్మీ అమ్మవారి ప్రీతిపాత్రమైన మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రావటంలో వ్రతనోముల పూజలు మహిళలు ఘనంగా నిర్వహించారు. అలాగే, బొద్దికూరపాడుగ్రామంలోని శ్రీగంగా పర్వతవర్ధిని సోమేశ్వర స్వామిఆలయంలో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మ వారిని పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్యక్రమంలో పూజారులు ఎన్.రమణయ్య, ఉద్దండం రమణయ్య, జివాసు, తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి: కేటీఆర్ టెక్నో స్కూల్‌లోని శ్రీలక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత మహోత్సవాలు ఘనంగా జరిగాయి. పట్టణ నలుమూలల నుంచి పెద్దఎత్తున మహిళలు తరలివచ్చి వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు కొప్పరపు సత్యాలు, మాలకొండేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పామూరు: స్థానిక శ్రీవల్లీ భుజంగేశ్వరస్వామి, ఆకులవీధిలో గల మహాలక్ష్మమ్మ గుడిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవి వ్రతాలు, విశేషపూజలు జరిపారు. సీఎస్‌పురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈసందర్భంగా కుంకుమార్చన, పంచామృత అభిషేకాలు నిర్వహించారు.

అధ్వానంగా రోడ్లు



గోతులమయంగా సీఎస్‌పురం రోడ్డు

- ప్రమాదకరంగా మార్జిన్‌లు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పామూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): మండలంలో పలురోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ప్రధానంగా రోడ్డు మార్జిన్‌లు ప్రమాదకరంగా మారాయి. కొద్దిపాటి వర్షానికే రోడ్లు ఛిద్రమవుతున్నాయి. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చకపోవడంతో ప్రమాదాలను తలపిస్తున్నాయి. పామూరు నుంచి నుచ్చుపొద గ్రామానికి వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు మార్జిన్ గుంతల మయమైంది. అడుగుకో గుంత ఏర్పడి ఉండటంతో వర్షం నీరు రోడ్డు మార్జిన్ గుంతల్లోకి చేరుతుంది. దాంతో ఎదురుగా వచ్చే వాహనాలు రోడ్డు మార్జిన్ దిగినప్పుడు ప్రధానంగా ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అధ్వానంగా తయారైన రోడ్డు మార్జిన్‌లు

అలాగే, స్థానిక సీఎస్‌పురం రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్‌వద్ద రోడ్డు మరమ్మతు పనులు చేపట్టలేదు. దీంతో గత ఐదు సంవత్సరాలుగా రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షం కురిసినప్పుడల్లా రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు నిలువచేరుతున్నది. దాంతో వాహనదారులతో పాటు పాదాచారులు పడరానిపాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

దొనకొండ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ మొక్కలునాటి సంరక్షించాలని టీడీపీ లీగల్‌సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ అన్నారు. గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యార్థులు ముందుకురావాలని పిలుపునిచ్చారు. చంద్రన్న పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామాపురం గ్రామంలో శుక్రవారం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ చేయూతనందించి గ్రామాలు పచ్చదనంతో నిండేలా సహకరించాలని కోరారు. వాతావరణంలో సమతుల్యత ఉండాలంటే ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

పీసీపల్లి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీ రామారావు అని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మండలంలోని చిరుకూరివారిపల్లి గ్రామంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త కొప్పల్లి సురేష్‌చౌదరి సహకారంతో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ పార్టీ స్థాపించిన 9నెలల్లోనే అధికారాన్ని చేపట్టి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు ఎన్టీఆర్ అండగా నిలిచారని అన్నారు. ఎన్టీఆర్ జీవితాన్ని రాబోయే తరాలకు తెలియజెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతిఒక్కరూ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం పనిచేసి తెలుగుదేశం పార్టీ ఉన్నతికి కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ స్ఫూర్తితో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని అందిస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని చెప్పారు.

కనిగిరి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్టు డాక్టర్ ఉగ్ర తెలిపారు. త్వరలో ఇంటింటికీ తాగునీటిని అందిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణకు వచ్చిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తొలుత తెలుగుదేశం జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్, కొప్పల్లి సురేష్‌చౌదరి, గడ్డం బాలసుబ్బయ్య, యారవ రమాశ్రీనివాస్, పువ్వాడి వెంకటేశ్వర్లు, బేరి పుల్లారెడ్డి, బొల్లా నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గఫార్

ప్రతి ఇంటిపై జాతీయజెండాను ఎగురేయాలి

కనిగిరి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ పిలుపుతో ప్రతి ఇంటిపై జాతీయజెండాను ఎగురేయాలని మున్సిపల్ చైర్మన్ గఫార్ అన్నారు. పట్టణ సమీపంలోని కాశిరెడ్డి కాలనీలో క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగాపూ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అలాంటి మహనీయుల త్యాగాలకు గుర్తుకు లభించిన స్వాతంత్ర్యం దినోత్సవాన్ని ఈనెల 15న ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశమంతటా ప్రతి ఇంటిపై భారత జాతీయజెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలన్నారు. నేటి పౌరులు భారతీయ సంస్కృతి, వారసత్వ ప్రాముఖ్యత, దేశభక్తి గొప్పతనాన్ని భావిభారత పౌరులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో గుడ్ హెల్ప్ రమేష్‌బాబు, గంధం శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాలక్ష్మమ్మ జాతర



మహాలక్ష్మమ్మ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ముండ్లమూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉమామహేశ్వర అగ్రహారంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీమహాలక్ష్మమ్మ అమ్మవారి 30వ జాతర మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. ఉదయాన్నే పొంగళ్ళు పెట్టి నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. గ్రామానికి చెందిన వడియరాజుల వంశస్తులు గత కొన్ని దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్న వడపప్పు, పానకాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం గ్రామంతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ పిల్లా పాపలను చల్లంగా చూడు మహాలక్ష్మమ్మ అమ్మా అంటూ వేడుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున భక్తులకు అన్నదానం నిర్వహించారు. విద్యుత్ దీపాలంకరణలతో ఆలయాన్ని తీర్చిదిద్దారు. భక్తులకు ప్రధాన అర్చకులు త్రిపురాభట్ల సుబ్రహ్మణ్యం, ఆంజనేయశర్మ, చివుకుల రాధాకృష్ణమూర్తి తీర్థప్రసాదాలు అందజేశారు. వడియరాజుల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటుచేశారు.

నేడు కోదండ రామాలయం ప్రతిష్ఠ

మండలంలోని సుంకరవారిపాలెం గ్రామంలో శ్రీకోదండ రామాలయం ప్రతిష్ఠ మహోత్సవం శనివారం జరగనుంది. కోటి రూపాయల విరాళాలతో గ్రామస్థులు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మూడు రోజుల నుంచి పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. చివరిరోజు సీతారామ లక్ష్మణలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ జరగనున్నట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అలాగే 12 అడుగుల ఆంజనేయస్వామి శిలా విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించనున్నారు.

స్త్రీశక్తి పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి



మాట్లాడుతున్న ఆర్ఎం సత్యనారాయణ

పొదిలి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న స్త్రీశక్తి పథకాన్ని పటిష్ఠంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఒంగోలు రీజినల్ మేనేజర్ సత్యనారాయణ కోరారు. అందులో భాగంగా రెండురోజులుగా పొదిలి డిపోలో మకాంవేసి బస్సుల మరమ్మతులు, మహిళలకు సౌకర్యాలు, రూట్ మ్యాప్‌లను సిబ్బందికి అవసరమైన సలహాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మహిలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బస్టాండ్ ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచించారు. ముఖ్యంగా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని మహిళా ప్రయాణికులు కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండేరూట్లలో ట్రిప్పులను పెంచేందుకు, బస్సుల సంఖ్యను అవసరమైతే పెంచనున్నట్లు తెలిపారు. రద్దీని బట్టి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

జిల్లాలో 385 ఆర్టీసీ బస్సులతోపాటు మరో 100 అద్దె బస్సులను ఈపథకానికి కేటాయించనున్నట్లు తెలిపారు. పొదిలి డిపో నుంచి 70 బస్సులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. దర్శి దొనకొండ, పొదిలి మార్కాపురం షటిల్ సర్వీసులు నడిపేందుకు ప్రణాళిక వేస్తున్నామన్నారు. బస్సులకు అవసరమైన మరమ్మతులను ఆయన స్వయంగా దగ్గర ఉండి పర్యవేక్షించారు. నిత్యం జిల్లాలో లక్షా 50వేల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు 15 నుంచి ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళలు ప్రయాణించేటప్పుడు విధిగా ఆధార్, ఓటరు, రేషన్‌కార్డ్ లాంటి గుర్తింపు కార్డులను వెంట తెచ్చుకోవాలన్నారు. ప్రస్తుతం ఆక్యుపెన్సీ రేటు 70శాతంగా ఉందని, ఇకనుంచి 90శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.

పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

మార్కాపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): పొగాకు రైతుల సమస్యను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వారికి హామీ ఇచ్చారు. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.

మార్కాపురం, తర్లుపాడు మండలాలకు చెందిన వైట్‌బర్లీ పొగాకు పండించిన రైతులు తనను కలిశారన్నారు. ఐటీసీ కంపెనీ పూర్తిగా కొనుగోళ్లు నిలిపివేసిందని తెలిపారన్నారు. చిన్నపాటి కంపెనీలు అసలు కొనుగోలుకు మొగ్గుచూపడం లేదని తెలిసిందన్నారు. దీంతో తాను ఐటీసీ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడానన్నారు. వ్యాపారులు, రైతులు సఖ్యతతో ఉండి దిగుబడులు అమ్ముకోవాలని సూచించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు పుచ్చనూతల గోపీనాథ్‌చౌదరి, కాయకాకుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు జేవీవీ జిల్లా మహాసభ

గిద్దలూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్ఎస్‌ప్లాజా ఆవరణలో శనివారం జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు జేవీవీ రాష్ట్ర నాయకులు పి.స్వరూపారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభకు ఎందరో శాస్త్రవేత్తలు, మేధావులు, వైద్యులు హాజరుకానున్నట్టు తెలిపారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకుంటారని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
శనివారం 9 ఆగస్టు 2025







గుంటూరు అష్టలక్ష్మి ఆలయంలో..



రేపల్లె: నాగదేవి అలంకరణలో బూరుగులమ్మ

వరలక్ష్మీ వ్రతాలు.. పూజలు

శ్రావణ మాసం మూడో శుక్రవారం రోజు మహిళలు వరలక్ష్మీవ్రతాలు ఆచరించారు. వ్రతాలు.. పూజలతో వాడవాడ లా ఆధ్యాత్మిక వాతావ రణం నెలకొంది. ఆలయా లు, ఇళ్లల్లో కూడా మహిళలు వరలక్ష్మీ వ్రతాలు చేసుకుని అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో కొలిచారు. ఆలయాల్లో అమ్మవార్ల ను ప్రత్యేకంగా అలంకరించిన అర్చకులు పంచా మృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాల్లో నిర్వహించిన శ్రావణమాస పూజలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.



ప్రత్యేక అలంకరణలో చందోలు బగళాముఖి అమ్మవారు

రూపు రేఖలు మారుతున్నాయి!

జాతీయ రహదారి 167(ఏ)తో నూతన శోభ



పర్చూరు వద్ద రూపుదిద్దుకుంటున్న వాడరేవు - పిడుగురాళ్ల హైవే

- ప్రధాన మార్గంలోకి వస్తున్న గ్రామాలు
- కనుమరుగు అవుతున్నవి మరికొన్ని...

పర్చూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వాడరేవు - పిగుడురాళ్ల జాతీయ రహదారి 167(ఏ) నిర్మాణంతో పరిసర గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి. కొన్ని ప్రధాన రహదారి పక్కనే కళకళలాడుతుండగా.. మరి కొన్ని రహదారి నిర్మాణంతో.. కనుమరుగు అవుతు న్నాయి. రహదారి నిర్మాణంతో పర్చూరుకు ప్రాధాన్యత తగ్గే పరిస్థితి నెలకొంది. తెలంగాణ, రాజధాని, వాడరేవు తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాల రాకపోకలతో ఇప్పటి వరకు ఈ ప్రాంతం కిటకిట లాడింది. హైవే వినియోగంలోకి వస్తే పర్చూరుకు వాహనాల రాక పోకలు అత్యధిక శాతం తగ్గుతాయి. దీని ప్రభావం పలు వ్యాపారాలపై పడుతుందని అంచనా. మరో వైపు హైవే నిర్మాణంతో సాధారణ వ్యవసా య భూముల ధరలకు సైతం రెక్క లొచ్చాయి.

పర్చూరు మండలం చెన్నుంబొట్ల అగ్రహారం అభి వృద్ధి చెందే పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటి వరకు ప్రధా న రహదారి పక్కన ఉన్న తిమ్మరాజుపాలెం గ్రామం నుంచి రాకపోకలు సాగుతున్నాయి. రహదారి అగ్ర హారం మీదుగా వెళ్లడంతో.. పాత రోడ్డు వెలవెల పో నుంది. అన్నంబొట్లవారిపాలెం సమీపంలో రోడ్డు నిర్మా ణం జరగటంతో ఆ గ్రామం రూపురేఖలు మరింతగా మారనున్నాయి. రెవెన్యూ కార్యాలయం సమీపంలోని ఉప్పుటూరు వద్ద హైవేకు అనుసం ధానం చేస్తూ అం డర్ బ్రిడ్జి నిర్మా ణంతో ఆ గ్రా మం నూతన కళను సం తరించు కోనుంది. నిన్న మొ న్నటి వరకు గ్రా మీణ రోడ్లకు పరి మితం అయిన గ్రామాలు నేడు జాతీయ రహదారి రాకతో.. మరింత అభివృద్ధి చెందనున్నాయి.



పర్చూరు - చిలకలూరిపేట రోడ్డులో దేవరపల్లి వద్ద హైవే రోడ్డు నిర్మాణానికి ముందు ఉన్న రోడ్డు... ఇప్పటి రోడ్డు

అంతన్నారు.. ఇంతేనా?

చివరి ఆకు వరకు కొంటాం.. ఎవరూ ఆందోళన చెందొద్దు.. అధైర్య పడొద్దు.. అని పాలకుల హామీతో పొగాకు రైతుల్లో ఆనందం నెలకొంది. అయితే ఒక్కో రైతు దగ్గర 20 క్వింటాళ్లే కొంటామన్న ప్రభుత్వ తాజా ప్రకటనతో అయోమయం.. ఇంతలోనే 30 క్వింటాళ్లు తీసుకు రమ్మంటూ రైతుల సెల్‌ఫోన్లకు మార్క్‌ఫెడ్ నుంచి మెసేజ్‌లతో రైతుల్లో గందరగోళం. మొత్తం మీద పొగాకు కొనుగోళ్లకు సంబంధించి అసలు ఎంత పరిమాణంలో కేంద్రా లకు తీసుకు వెళ్లాలో అర్థం కాక రైతులు కలవరం చెందుతున్నారు. ఫోన్లకు వచ్చిన మెసేజ్ ప్రకారం కేంద్రాలకు పొగాకు తీసుకెళ్తే అక్కడ కొనుగోలు చేయకపోవడంతో మళ్లీ ఇళ్లకు తీసుకువచ్చేందుకు వ్యయప్రయా సలకు గురికావాల్సి వస్తుండటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని అదనుగా తీసుకున్న కంపెనీలు తాము చెప్పిందే రేటుగా చెలరేగి పోతున్నాయి. ఈ గందర గోళంతో ప్రభుత్వంపై తొలుత వచ్చిన సానుకూలత.. జరుగుతున్న పరిణా మాలతో కొంతవ్యతిరేకతగా మారు తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.



బాపట్ల కొనుగోలు కేంద్రం వద్ద పొగాకు బేళ్లతో బారులు తీరిన ట్రాక్టర్లు (పాత చిత్రం)

- పరిమితి ప్రకటనతో రైతుల్లో అసహనం
- రైతులకు వస్తోన్న మెసేజ్‌లపైనా అస్పష్టతే
- 20 క్వింటాళ్ల నిర్ణయం కంపెనీలకు వరమయ్యేనా?

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

చివరి ఆకువరకు కొంటానని చెప్పి ప్రభుత్వం బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పొగాకు కొనుగోళ్లను ప్రారంభించింది. నాలుగు జిల్లాల పరిధిలో మార్క్‌ఫెడ్ ఇప్పటికే 11,100 మెట్రిక్ టన్నుల బర్లీ పొగాకును కొనుగోలు చేసింది. అయితే అం తా సవ్యంగా సాగిపోతోంది అనుకునేంతలో ఒక్కో రైతు దగ్గర 20 క్వింటాళ్లే కొంటా మంటూ ప్రభుత్వం తీసు కున్న నిర్ణయం పొగాకు రైతులను కలవరపెడు తోంది. మిగిలిన పొగా కును కంపెనీల చేత కొనే ఏర్పాటు చేయిస్తా మనే నిర్ణయం ప్రభు త్వం తీసుకుంది. అయితే అధికారులు మాత్రం 30 క్వింటాళ్ల తీసుకురమ్మంటూ రైతుల సెల్‌ఫోన్లకు మెసేజ్‌లు పంపిస్తున్నారు. దీంతో 30 క్వింటాళ్లతో కొనుగోలు కేంద్రాలకు చేరుకుంటున్న రైతులు మిగిలిన పది క్వింటాళ్లను తిరిగి తీసుకెళ్లాల్సి వస్తోంది. రైతుల వద్ద ఉన్న బర్లీ పొగాకు చివరి ఆకు వరకు కొను గోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసు కుంటుందని తాజాగా పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు ప్రకటిం చారు. కానీ ఈ విషయంలో రైతుల్లో గందరగోళం కొనసాగుతూనే ఉంది.

మీ పొగాకు పంట మద్దతు ధర (HDR 120 Rs /కే జి , HDM 90 Rs /కే జి , HDX 60Rs /కే జి) తో కొనుగోలు కేంద్రం వారు BAPATLA (జిల్లా) , KARAMCHEDU (మ) ,JARUBULAVARIPALEM , ADIPUDI PACS కొనుగోలు కేంద్రం వారు రైతు సేవా కేంద్రం వద్ద 05-AUG-2025నాడు నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేయదరు. మీ నమోదు సంఖ్య: CM21846066. మీ కొనుగోలు పరిమితి : 30 క్వింటాల్ వరకు. ధన్యవాదాలు. -GOVTAP

30 క్వింటాళ్ల వరకు కొనుగోలు పరిమితి అని ఓ రైతు సెల్‌కు వచ్చిన మెసేజ్

వ్యూహాత్మకంగా కంపెనీలు..

పొగాకు కొనుగోళ్లపై మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగగానే సమాంతరంగా అంతోఇంతో కంపెనీలు కూడా దాదాపు అదే ధరకు బర్లీని కొంటూనే వస్తున్నాయి. కానీ ప్రభుత్వం తీసుకున్న పరిమితి నిర్ణయంతో మార్కెట్ నుంచి తాత్కాలికంగా వారు వైదొలిగారనేది సమాచారం. మార్క్‌ఫెడ్ కొనగా మిగిలింది కంపెనీల చేత కొనుగోలు చేయిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఆ ప్రయత్నాలన్నీ విఫలమయ్యే కదా మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించింది. మళ్లీ అవే మాటలు ప్రభుత్వం చెప్పడాన్ని రైతులు విశ్వసించడంలేదు. పరిమితి నిర్ణయం కంపెనీలకు వరంలా మారే అవకాశం ఉందనేది ట్రేడ్‌వర్గాల అంచనా.

సమన్వయం.. సన్నద్ధత లోపాలు

ఆయా విభాగాల మధ్య సమన్వ య లోపంతో పాటు కొనుగోళ్లపై ముందస్తు సన్నద్ధతలో లోటుపాట్లు బర్లీ రైతులను కలవరపెడు తున్నా యి. రైతుల వద్ద (మిగతా 6వ పేజీలో)

ఉపాధి అక్రమాలు.. రూ.2.04 కోట్లు!

బల్లికురవ/అద్దంకి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): బల్లికురవ మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల్లో భారీ గా అక్రమాలు వెలుగు చూశాయి. 2024-25 ఆర్థిక సంవ త్సరం సోషల్ ఆడిట్ బృందం ప్రజావేదికలో తనిఖీ వివరా లు వెల్లడించింది. వైసీపీ ప్రభుత్వంలో నియమితులైన క్షేత్ర స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించి, అక్రమాలకు పాల్పడినట్లు తేటతెల్లమైంది. ప్రజా వేదిక లైవ్ ఆడిట్ రెండు రోజుల పాటు కొనసాగింది. అంగన్వాడీ కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు కూడా మస్టర్లు వేశారని విమర్శలున్నాయి. ఒకే పనిని రెండు మూడు సార్లు మార్పు చేసి చూపించినట్లు నిర్ధారణ అయింది. ఉపాధి హామీ పథకంలో రూ.12 కోట్ల విలువైన పనులు జరగగా.. తనిఖీ బృందాలు రూ.4 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు గుర్తించాయి. చివరిగా రూ.2,04,78,000 అక్రమాలు జరిగి నట్లు నిర్ధారించారు. మరో రూ.1.10 కోట్ల అక్రమాలకు సం బంధించి క్వాలిటీ కంట్రోల్ బృందం పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని నిర్ణయించారు.

- గ్రామాల వారీగా పరిశీలిస్తే.. వి.కొప్పెరపాడులో రూ.50 లక్షలు, అంబడిపూడిలో రూ.49.33 లక్షలు, ఉప్పుమాగు లూరు లో రూ.39.67 లక్షలు, ముక్తేశ్వరంలో రూ.35 లక్షలు, బల్లి కురవలో రూ.12 లక్షలు, వల్లాపల్లిలో రూ.1.57 లక్షలు, మల్లా యపాలెంలో రూ.8 లక్షలు, వెలమవారిపాలెంలో రూ.1.04 లక్షలు, వైదనలో రూ.3.78 లక్షలు, కొప్పెరపాలెంలో రూ.8.30 లక్షలు, కొమ్మినేనివారిపాలెంలో రూ.96 వేలు, వేమవరంలో రూ.80 వేలు, గుంటుపల్లిలో రూ.65 వేలు, కొణిదెన లో రూ.16వేలు, చెన్నుపల్లిలో రూ.16 వేలు, గొర్రెపాడులో రూ.4,800లు అ క్రమాలు జరిగినట్లు గుర్తించారు.

- మరో రూ.1.10 కోట్ల పనులపై క్వాలిటీ కంట్రోల్ తనిఖీ..
- తవ్వేకొద్దీ వెలుగు చూస్తున్న అవకతవకలు
- అర్ధరాత్రి వరకు బల్లికురవలో మండల ప్రజా వేదిక
- పెద్ద ఎత్తున కూలీల సొమ్ము స్వాహా..



ప్రజావేదికలో వివరాలను తెలుసుకుంటున్న జిల్లా పీడీ విజయలక్ష్మి

మరోసారి తనిఖీ చేయాల్సిన గ్రామాలు

నక్కబొక్కలపాడు రూ.24 లక్షలు, కొమ్మినేనివారిపాలెంలో రూ.12 లక్ష లు, వేమవరంలో రూ.20 లక్షలు, అంబడిపూడిలో రూ.1.61 లక్షలు, కొణిదెనలో రూ.7 లక్షలు, చెన్నుపల్లి రూ.2.70 లక్షలు, గొర్రె పాడులో రూ.14.63 లక్షలు, వల్లాపల్లి లో రూ.6.38 లక్షలు, కె.రాజుపాలెంలో రూ.5 లక్షలు, కూకట్ల పల్లిలో రూ.8 లక్షలు, వెలమవారిపాలెంలో రూ.8.80 లక్షలకు సంబంధించి కొన్ని పనులను క్వాలిటీ కంట్రోల్ బృందం తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని నిర్ణయించారు.

చీరాలలో గవర్నర్ అబ్దుల్ నజీర్



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్పీ తుషార్ డూడీ

చీరాల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగత పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వాడరేవు ఐటీసీ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్‌డూడీ, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ మర్యాద పూర్వకంగా గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. శనివారం సాయంత్రం తిరిగి గవర్నర్ రాజ్‌భవన్‌కు చేరకుంటారని అధికారులు తెలిపారు. గవర్నర్ పర్యటన నేపథ్యం లో బాంబ్, డాగ్ స్క్వాడ్ సేఫ్ హాస్పిటల్ నిర్వహించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఆర్డీవో

బాపట్ల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వసతి గృహాలలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాల ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్డీవో పి.గ్లోరియా తెలిపారు. పట్టణంలోని అ క్బర్‌పేటలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకు ల పాఠశాల, జూనియర్ కళాశాలను శుక్రవా రం అధికారులతో కలిసి ఆమె సందర్శించారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో పాఠశాల ప్రాంగణంలో చేపట్టాల్సిన చర్యలు గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంటశాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పా రు. జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రికి తీసుకె ళ్ళి చికిత్స చేయించాలన్నారు. దోమలు వ్యా పించకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి క్యాన్‌లపై మూతలు పెట్టాలన్నారు. నీటి ట్యాంక్‌ల శుభ్రతపై చర్యలు తీసుకోవాల ని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ సలీమా, మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ సీహెచ్ కరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 18 డెంగీ కేసులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి ● అధికారులను ఆదేశించిన కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): 'ఇప్పటి వరకు జిల్లా లో 18 డెంగీ కేసులు నమోదయ్యాయి.. సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమ త్తంగా ఉండాలి..' అని కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశాలు జారీ చేశారు. జ్వరాలపై శుక్రవారం ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అం దుబాటులో ఉండాలని తెలిపారు. ప్రభుత్వం పూర్తిస్థాయి లో జాగ్రత్తలు తీసుకుంటుందని ప్రజలు ఆందోళన చెందా ల్సిన అవసరం లేదన్నారు. ప్రతీ గ్రామంలో ఫాగింగ్ తప్ప నిసరిగా నిర్వహించాలని, వారంలో ఒకరోజు డ్రైడే గా పాటించి నీటి నిల్వలను తొలగించాలన్నారు. జ్వర సర్వేలు నిరంతరం కొనసాగించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు, ఐవీఫ్లు యిడ్స్, మంచాలు ముందస్తుగా సిద్ధం చేయాలని చెప్పారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్సకే పరిమితం కావాలని చెప్పారు. సంక్షేమం హాస్టళ్లలో దోమల ని వారణ చర్యలు చేపట్టాలన్నారు. వైద్యసిబ్బంది ప్ర తి డెంగీ కేసును ఖచ్చితంగా నివేదించాలన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందన్నారు. సెలవుదినాల్లో కూడా అధి కారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండా లని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. విజయమ్మ, డీపీవో ప్రభాకరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ అనంతరాజు, జిల్లా వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యం, డీఆ ర్‌డీఏ పీడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

అరవింద వారధికి ముప్పు

చెంతనే విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు పట్టించుకోని అధికారులు



అరవింద వారధి పక్కనే జరుగుతున్న ఇసుక తవ్వకాలు

కొల్లూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలతో మాకు పని లేదు... ఎక్కడైనా తవ్వేస్తాం... ఏదైనా చేసే స్తాం... అన్న రీతిలో ఇసుక అక్రమ తవ్వకాలు కొనసాగు తున్నాయి. కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితం చేసిన ప్పటికీ తవ్వకాల్లో కొన్ని నియమ నిబంధనలు పొందుప రిచింది. కానీ అక్రమార్కులు అవేమి మాకు వర్తించవు అన్నట్లు వంతెన వెంబడి అక్రమ తవ్వకాలు చేస్తూ సొ మ్ము చేసుకుంటున్నారు. కొల్లూరు మండలం పెసర్లంక అరవింద వారధి వద్ద నిత్యం వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. రాత్రి, పగ లు తేడా లేకుండా ఇసుక అక్రమ తవ్వకాలు సాగుతు న్నప్పటికీ లంక గ్రామాల ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసి నా అధికారుల నుంచి ఎటువంటి స్పందన ఉండటం లే దని, ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే హడావుడి చేసి తరువాత అక్రమార్కులతో వారు కూడా జోడీ కట్టి తమ పనులు చక్కబెట్టుకుంటున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయి. ఇటీవల కృష్ణానదికి వరద నీరు పొ టెత్తడంతో వారధి వద్ద ఇసుక తవ్వేందుకు అనుకూలం గా లేకపోవడంతో చింతల్లంక గ్రామం వద్ద ఉన్న పెదరే వులో ఇసుక తవ్వకాలు ప్రారంభించారు. ట్రాక్టర్లు తిరిగే ప్రాంతం వద్ద ప్రభుత్వ పాఠశాల ఉండటం, ట్రాక్టర్ల రణ గణ ధ్వనులు పాఠశాలలోని విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నట్లు గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇ చ్చారు. సమాచారం అందుకున్న ఎస్ఐ, తన సిబ్బంది అ రవింద వారధిపై నిఘా వేసి ఇసుకతో వస్తున్న ట్రాక్టర్ల ను నిలువరించి స్టేషన్‌కు తరలించారు. పోలీసులు వార ధి వద్ద కాపలా ఉన్నారన్న విషయం తెలుసుకున్న మరి కొంత మంది ట్రాక్టర్ల నిర్వాహకులు ఇసుకను అన్‌లోడ్ చేసి ఖాళీ ట్రాక్టర్లతో నిష్క్రమించారు. కృష్ణానదిలో వరద నీరు కూడా చాలా వరకు తగ్గడంతో ఇసుక మేటలు బ యట పడ్డాయి. దీంతో మళ్లీ అక్రమార్కులు అరవింద వారధికి పది మీటర్ల లోపే ఇసుక తవ్వకాలు చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు

● ఆలయాలకు పోటెత్తిన మహిళా భక్తులు

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వరలక్ష్మీవ్రతం పండుగను శుక్రవారం మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరంలోని పలు దేవాలయాలలో సైతం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. స్థానిక మంగమూరు రోడ్ అచలానంద ఆశ్రమంలో ఏర్పాటుచేసిన వరలక్ష్మీ వ్రతాలలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీపరిపూర్ణ సిద్ధానంద స్వామి ఆ ధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన చేశారు. అదేవిధంగా బీవీఎస్ హాలు దగ్గర ఉన్న శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో వరలక్ష్మీవ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొనగా ఆలయ అర్చకులు వారి చేత వ్రతాలను నిర్వహింపజేశారు. ఇక కేశవస్వామిపేట శ్రీవిజయదుర్గా దేవస్థానం, లాయర్‌పేట శ్రీ సాయిబాబా మందిరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం, సంతపేట సాయిబాబా మందిరంలోని శ్రీనాగలక్ష్మి దేవస్థానం మొదలైన పలు దేవాలయాలకు మహిళలు పెద్దసంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

మద్దిపాడు మండలంలో..

మద్దిపాడు: మల్లవరంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు నారాయణం వెంకటాచార్యులు, రాజశేఖర్ ఆచార్యులు ఆధ్వర్యంలో జరిగిన వ్రతాలలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థాన ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ మార్నేని రాఘవ, ఈవో దామా నాగేశ్వరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అదేవిధంగా మద్దిపాడు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అర్చకులు మద్దిపాటి వెంకటరమణ దీక్షితులు, గోపయ్య పంతులు ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి.



మహాలక్ష్మి ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న భక్తులు



అచలానంద ఆశ్రమంలో..

ఉప్పుగుండూరులో..

నాగులుప్పలపాడు: మండలంలోని పలు గ్రామాలలో సామూహిక వరలక్ష్మీవ్రతాలను మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఉదయం నుండే దేవాలయాలు మహిళా భక్తులతో కిక్కిరిశాయి. ఉప్పుగుండూరులోని అంకమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవాలయంలో వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. పూజారి గోనుగుంట నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం అన్నసంతర్పణ చేశారు. వాసవీ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వరలక్ష్మి వ్రతాలలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు అమ్మవారికి సారె సమర్పించారు. కార్యక్రమంలో మోటుమర్రి నాగేశ్వరరావు, గోనుగుంట వీరబ్రహ్మాచారి, సాతులూరి సత్యనారాయణ, గోగినేని నాగేశ్వరావు, బెల్లం ఆంజనేయులు, యాదల ప్రకాశరావు, కొంజేటి వెంకటసురేష్‌బాబు, కొంజేటి జలంధర్, వేణు, పులకణం రాజేష్ పాల్గొన్నారు.



అమ్మవారికి సారె అందిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు



అచలానంద ఆశ్రమంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

హరిహరక్షేత్రంలో..

చీమకుర్తి: వరలక్ష్మీవ్రత పర్వదిన వేడుకలను శుక్రవారం మండల పరిధిలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చీమకుర్తి పట్టణంలోని హరిహర క్షేత్రం లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తన కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. మహిళా భక్తులు పెద్దఎత్తున పూజల్లో పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న శిద్దా రాఘవరావు

క్విస్‌లో విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు

ఒంగోలు విద్య, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు బ్రిడ్జికోర్సు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు కళాశాల పూర్వ విద్యార్థులతో ఉపన్యాసలు ఇప్పిస్తున్నారు. కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం సర్వీసెస్ కంపెనీలో ఉన్నత స్థానంలో ఉన్న జయంత్‌బాబు శుక్రవారం తన అనుభవాలను కొత్త విద్యార్థులతో పంచుకున్నారు. టెక్నాలజీలో వస్తున్న మార్పులు, ఉద్యోగ అవకాశాలను వివరించారు. విద్యార్థులు తమ గ్రూపులోని సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధించాలని, అవసరమైన సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాలలోని అధునాతన వసతులను సద్వినియోగంచుకోవాలని కోరారు. కళాశాల అధినేత సూర్యకళ్యాణ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గాయత్రిలకు కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న జయంత్‌బాబు

మాధవ్ పర్యటన విజయవంతంపై హర్షం

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్ నాయకత్వంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సారధ్యం యాత్ర విజయవంతం పట్ల ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. కార్యకర్తల అంకితభవానికి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా సాయిబాబా నగరోత్సవం

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కర్నూల్‌రోడ్ సాయిబాబా నగర్‌లోని శ్రీషిర్డి సాయినాథ దేవస్థానంలో ఆలయ వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి బాబా నగరోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మందిర నిర్వాహకులు టీవీ.శ్రీరామమూర్తి మాట్లాడుతూ శనివారం ఉదయం బాబా వారికి పూలాభిషేకం, అనంతరం భక్తులకు అన్నసమారాధన ఉంటాయని తెలిపారు. కనుక భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు నార్ల రాజశేఖర్, పల్లపోతు వెంకటేశ్వరరావు, మేడికొండ మోహన్‌రావు, ఆకుతోట చంద్ర, సోమిశెట్టి కృష్ణ, తెలిదేవులపల్లి సాయి, సుబ్రహ్మణ్యం, టి.ఆంజనేయులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే దామచర్ల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయీబ్రాహ్మణులు

ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఆదరణ పథకం ద్వారా ఉచిత విద్యుత్ పథకం అమలు చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడుకు వారు కృతజ్ఞతులు తెలిపారు. ఈమేరకు నాయీ బ్రాహ్మణులు శుక్రవారం ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల షాపులకు 200 యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్ అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరి రమేష్, పెళ్ళూరి చినవెంకటేశ్వర్లు, పిల్లుట్ల సుధాకర్, అన్నవరపు వెంకట్రావు, గుంటూరు సారధి తదితరులు పాల్గొన్నారు.

పీడీసీసీ బ్యాంకు చైర్మన్‌కు సత్కారం



చైర్మన్ సీతారామయ్యను సత్కరిస్తున్న సభ్యులు

ఒంగోలు(రూరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఉత్తమ సేవలు అందించిన ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (పీడీసీసీబీ)కు అవార్డు దక్కడంపై చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యను సీవీఎన్ రీడింగ్ సభ్యులు ఘనంగా ఘనంగా సత్కరించారు. ఇటీవల చైర్మన్ సీతారామయ్య ఆప్కాప్ నిర్వహించిన సభలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు చేతులు మీదగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒంగోలులో సీవీఎన్ రీడింగ్ రూమ్ పాలకవర్గసభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి అభినందించారు. అనంతరం పలు అంశాలపై వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీవీఎన్ రీడింగ్ రూమ్ అధ్యక్షుడు ఇ.గురునాథరావు, కార్యదర్శి కె.రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు ఆర్.నితిన్‌రెడ్డి, కోశాధికారి ప్రతాప్, జాయింట్ సెక్రటరీ టి.నవీన్, ఈసీలు శేషుబాబు, కిరణ్, రామకృష్ణ, బాలకృష్ణ, పూర్ణచంద్రరావు, శ్రీధర్ పాల్గొన్నారు.

ఘనంగా గిరిప్రదక్షిణ




గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రీగిరి గిరి ప్రదక్షిణ సేవా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఒంగోలులో గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక రథంపై అలిమేలు మంగ, పద్మావతి, వేంకటేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులను ఉంచి కోర్టు సెంటర్ బాపూజీ గోశాల వద్ద నుంచి కేశవస్వామిపేట, సీతారంపురం, గద్దలగుంట, రాజాపానగల్ రోడ్ మొదలైన రహదారులలో కొనసాగిన గిరిప్రదక్షిణ శ్రీగిరి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంది. అనంతరం పురోహితులు భక్తులకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ చేశారు. కమిటీ నిర్వాహకులు బొమ్మిరెడ్డి రాఘవ రెడ్డి, దేసు కృష్ణారావు పర్యవేక్షణ చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నోబిడ్‌లతో పొగాకు రైతుల అగచాట్లు

● వ్యాపారుల తీరుపై తీవ్ర నిరసన

ఒంగోలు(రూరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఒంగోలు పొగాకు వేలంకేంద్రం-2లో జరుగుతున్న వేలంలో నోబిడ్‌లు భారీగా నమోదు అవుతున్నాయి. శుక్రవారం జరిగిన వేలంలో 166 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. మొత్తం 740 బేళ్ల వేలానికి రాగా 510 బేళ్ల మాత్రమే కొనుగోలు చేశారు. పలు కారణాలతో మిగతా బేళ్లను కొనుగోలు చేయకపోవడంతో వాటిని తమ ఇళ్లకు తీసుకుపోయారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నోబిడ్‌లతో తమకు తీవ్ర నష్ట వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని పొగాకు రైతులు డిమాండ్ చేస్తున్నారు.



బేళ్లను ఇళ్లకు తీసుకుపోతున్న రైతులు

మహిళకు గాయాలు

మద్దిపాడు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): స్కూటీ అదుపుతప్పి మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం గుండ్లాపల్లి ఫ్లైఓవర్‌పై జరిగింది. మార్టూరుకు చెందిన ఆర్.సీతామహాలక్ష్మి తన స్కూటీపై ఒంగోలు నుంచి మార్టూరు వెళుతుండగా ఒక్కసారిగా లారీ రావడంతో అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కింది. దీంతో ఆమె తలకు గాయాలు కాగా ప్రైవేటు వాహనంలో మేదరమెట్ల వైద్యశాలకు తరలించారు.

వసతి గృహ విద్యార్థులకు నీటి కష్టాలు..!

● ఒంగోలు ఎస్సీ హాస్టల్-2 విద్యార్థుల అవస్థలు

● పట్టించుకోని వార్డెన్

ఉన్నతంగా చదువుకునేందుకు ఉన్న ఊరు వదిలి ఒంగోలు విచ్చేసిన వసతి గృహ విద్యార్థులకు నీటి కష్టాలు వెంటాడుతున్నాయి. ఒక వైపు మండుతున్న ఎండలకు గొంతు తడిచే పరిస్థితి లేకపోగా, నాలుగు రోజులుగా కనీసం స్నానాలు కూడా కరువయ్యాయి. వివరాల్లోకెళితే.. ఒంగోలు నగరం అంజయ్య రోడ్‌లోని ప్రభుత్వ ఎస్సీ హాస్టల్-2లో ఇంటర్ నుంచి డిగ్రీ వరకు విద్యనభ్యసిస్తున్న 150 మంది విద్యార్థులు ఉన్నారు. వారు నీటి కోసం అల్లాడిపోతున్నారు. హాస్టల్‌లో ఏర్పాటు చేసిన మోటరు చెడిపోవడంతో కనీసం మరమ్మతులు కూడా చేయించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత వార్డెన్ మునికుమార్ దృష్టికి తీసుకెళ్ళినా స్పందించకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కొందరు విద్యార్థులు తిరిగి ఇళ్ళకు వెళ్ళిపోగా, కొందరు అక్కడే ఉంటూ దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కనీసం వాడుకోవడానికి కూడా నీరు లేని పరిస్థితి ఇక్కడ చోటు చేసుకుంది. దీంతో సమీపంలోని కార్పొరేషన్‌కు చెందిన చేతిపంపు (బోరింగ్) నుంచి ఉప్పునీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి హాస్టల్‌లోని నీటి సమస్య పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

- ఒంగోలు కార్పొరేషన్ (ఆంధ్రజ్యోతి)





కార్పొరేషన్‌కు చెందిన పైపులైన్, చేతిపంపు నుంచి నీరు పట్టుకుంటున్న విద్యార్థులు

కాపునాడు కోఆర్డినేటర్‌గా సుధాకర్

ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కాపునాడు జిల్లా కోఆర్డి నేటర్‌గా చెంగలశెట్టి సుధాకర్‌ను నియమించినట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాపునాడు అధ్యక్ష, కార్యదర్శులు పోగుల మల్లిఖార్జున్, దాసరి పిచ్చయ్యనాయుడు తెలిపారు. శుక్రవారం ఒంగోలులోని కాపునాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఒంగోలు, కొండపి నియోజకవర్గాలకు కో ఆర్డినేటర్‌లను నియమించినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలలో కూడా కోఆర్డినేటర్‌లను, కమిటీలను నియమించి కాపుడునాడు బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. కాపు రిజర్వేషన్ కోసం, అలాగే కాపుల హక్కుల సాధనకు కాపునాడు భవిష్యత్ కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో జాయింట్ సెక్రటరీ నారాయణ, సభ్యులు ఆకుల చలమయ్య, గంటా కన్నయ్య, గాజుల కృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు

బీజేపీలో చేరిన డాక్టర్ కృష్ణారావు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఒంగోలుకు చెందిన ప్రముఖ డాక్టర్ ఎం.కృష్ణారావు బీజేపీలో చేరారు. ఒంగోలు నగరంలో కృష్ణమల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేసి గత 20 ఏళ్ళ నుంచి వైద్య సేవలు అందిస్తున్న ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ పురోభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని ఆయన తెలిపారు.

ఓటర్ల జాబితా సమగ్ర సవరణను వ్యతిరేకించాలి

● వామపక్ష నాయకుల ఆందోళన

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్) ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదమని వామపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను దేశంలోని ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్‌కే.మాబు మాట్లాడుతూ మరో రెండు నెలల్లో జరగనున్న బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో అధికారాన్ని కాపాడుకునేందుకు ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు, విదేశీ ఓటర్లు ఉన్నారనే కారణంతో ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా 64 లక్షల ఓట్లను తొలగించారని విమర్శించారు. తాను భారత పౌరుడినని నిరూపించుకోవాల్సిన బాధ్యతను ఓటర్లపై పెట్టడమంటే రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు నిరాకరించడమేనని స్పష్టం చేశారు. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సీహెచ్.సాగర్ మాట్లాడుతూ బీజేపీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని మత సామరస్యాన్ని, ప్రజాస్వామ్యవస్థలను నాశనం చేస్తుందని ఆరోపించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జీవీ.కొండారెడ్డి మాట్లాడుతూ ఎప్పుడో చేపట్టాల్సిన ఓటర్ల సవరణ ప్రక్రియను బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టడం కుట్రదాగి ఉందని ఆరోపించారు. ధర్నాకు సీపీఐఎంఎల్(న్యూడెమోక్రసీ), పలు ట్రేడ్ యూనియన్లు, ఇతర సంఘాలు మద్దతు ప్రకటించాయి. కార్యక్రమంలో నాయకులు కంకణాల ఆంజనేయులు, రమేష్, పెంట్యాల హనుమంతరావు, జె.జయంతిబాబు, కాలం సుబ్బారావు, జి.రమేష్, బంకా సుబ్బారావు, బి.రఘురాం, వి.బాలకోటయ్య, టి.రాము, పెంట్యాల కల్పన, కేజీ.మస్తాన్, ఉబ్బా ఆదిలక్ష్మి, జి.శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, టి.మహేష్, సీహెచ్.రాంబాబు, భక్తసింగ్‌రాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

వైభవంగా శ్రీనివాసుని కల్యాణం



స్వామి వారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

చినగంజాం, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి) : భూ సమేత భావనారాయణస్వామి దేవస్థానంలో వెంకటేశ్వరస్వామి తిరునక్షత్రం(జన్మనక్షత్రం) శ్రావణాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మోహనలక్ష్మీనరసింహాచార్యులు స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను విశేషంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. వేదపండితులు పరాశరం రామాచార్యులు వేదమంత్రోచ్చరణతో దంపతులతో స్వామి వారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. నిర్వహకులు గుద్దంటి పిచ్చయ్య, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నగరం 'పచ్చ'గుండేలా..!

ఒంగోలు నగర అభివృద్ధి.. సుందరీకరణ కోసం కార్పొరేషన్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఇప్పటికే రహదారుల విస్తరణ.. మరోవైపు సెంటర్ డివైడర్లు, ప్రభుత్వ కార్యాలయాల ప్రహరీలకు అందమైన రంగులతో, ఆకట్టుకునే బొమ్మలతో ముస్తాబు చేశారు. ఇకపై నగరంలో పచ్చని మొక్కలు పెంచే దిశగా కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఒంగోలు నగరానికి సుమారుగా 5వేల మొక్కలును దిగుమతి చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం.. నగర వీధులలో వీటిని నాటునున్నారు. అందులో సగం మొక్కలు నీడనిచ్చే చెట్లు ఉంగా, మిగిలిన సగం వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలను తీసుకొచ్చారు. కడియం నుంచి తీసుకొచ్చిన ఐదువేల మొక్కలను కార్పొరేషన్ కార్యాయలంలో ఉంచగా, ఇళ్ళలో పెంచుకునేవారికి కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు.

- ఒంగోలు కార్పొరేషన్(ఆంధ్రజ్యోతి)



కార్పొరేషన్ కార్యాలయంలోకి మొక్కలను దించుతున్న కూలీలు

ఘనంగా శ్రీవారి పవిత్రోత్సవాలు



వస్త్రాలు సమర్పిస్తున్న న్యాయాధికారి నరేంద్రరెడ్డి దంపతులు

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి పవిత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం జూనియర్ సివిల్ న్యాయాధికారి కంది నరేంద్రరెడ్డి, స్వప్న దంపతులు స్వామి వారికి మేల్ ఛాట్ వస్త్రాలను సమర్పించారు. అనంతరం వారికి వేదపండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అర్చకులు పరాంకుశం సీతారామాచార్యులు ప్రత్యేక పూజలు, చతుర్వేద పారాయణ మొదలైన కార్యక్రమాలను వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి ఛైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, అర్చిత సేవల ధర్మకర్త సీవీ.రామకృష్ణా రావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, లక్ష్మీకుమారి, డాక్టర్ శ్రీనివాసచరణ్‌రాజీవ్, ఆలూరు జైశంకర్ తదితరులు పర్యవేక్షించారు.

రాతి మండప నిర్మాణానికి విరాళం



విరాళాన్ని అందజేస్తున్న రామాంజనేయులు, లక్ష్మి దంపతులు

అద్దంకి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం రాతి మండపం నిర్మాణానికి పంగులూరు మండలం ఆరికట్లవారిపాలేనికి చెందిన ప్రస్తుతం అద్దంకి పట్టణంలోని బ్రహ్మానందం కాలనీ రోడ్డులో నివాసం ఉంటున్న మాగులూరి దశరథ రామాంజనేయు లు, లక్ష్మి దంపతులు శుక్రవారం రూ.1,01,116లు ఈఓ తిమ్మానాయుడుకు అందజేశారు. టీడీపీ నేత మాగులూరి గోపి పాల్గొన్నారు.

ముమ్మరంగా వరినాట్లు


● సాగర్ కాలువలకు నీరు విడుదల

● ఆయకట్టు భూముల్లో సాగు ఆరంభం

దర్శి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): దర్శి ప్రాంతంలో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. ఈ ఏడాది ఊహించని విధంగా శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు ముందుగానే నిండిన విషయం తెలిసిందే. వరద నీరు ఇంకా వస్తుండటంతో సాగర్ కాలువలకు నీరు విడుదల చేశారు. దీంతో ఆయకట్టు భూముల్లో రైతులు వరిసాగు ఆరంభించారు. బోర్ల వసతి ఉన్న రైతులు గత నెలలోనే వరినార్లు పోశారు. ప్రస్తుతం సాగర్ కాలువలకు నీరు విడుదల కావటంతో ఆ ప్రాంత రైతులు ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు. మండలంలోని తూర్పువీరాయపాలెం, బొట్లపాలెం, చెరువుకొమ్ముపాలెం, పాపిరెడ్డిపాలెం, దర్శి తదితర ప్రాంతాల రైతులు వరినాట్లు వేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సక్రమంగా వర్షాలు లేకపోవటంతో సాగర్ ఆయకట్టులో అధికశాతం పైర్లు వేయలేదు. ఆయకట్టు భూములు ఖాళీగా ఉండటంతో దుక్కులు దున్ని పెట్టారు. దీంతో ప్రస్తుతం వరినాట్లు వేసుకునేందుకు అనుకూలంగా ఉంది. గత 20 సంవత్సరాల కాలంలో జూలై నెలలోపు శ్రీశైలం, సాగర్ డ్యామ్‌లు నిండటం ఇదే ప్రథమం. జలాశయాలు నిండుకుండలా కళకళలాడుతుండటంతో సాగునీటికి ఢోకాలేదు. దీంతో అన్నదాతలు ఆనందంతో ముమ్మరంగా వరినాట్లు వేస్తున్నారు.



మాగాణి కోసం దమ్ము చేస్తున్న ట్రాక్టర్



చెరువుకొమ్ముపాలెంలో వరినాట్లు వేస్తున్న కూలీలు

అంతన్నారు.. ఇంతేనా..?

(5వ పేజీ తరువాయి)

పెద్దఎత్తున బర్లీ నిల్వలు ఉన్నాయని తెలిసినా అందుకు తగ్గట్లు గిడ్డంగుల లభ్యత ఉందో లేదో తెలుసుకోవడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న గోడౌన్లలో కొనుగోలు చేసిన బర్లీ నిల్వలను మార్క్‌ఫెడ్ ఉంచింది. ఇంకా రైతుల వద్ద దాదాపు లక్ష క్వింటాళ్ల వరకు నిల్వలు ఉన్నట్లు అధికారులే చెబుతున్నారు. ఇప్పుడు గోడౌన్లను వెదకడం యంత్రాంగానికి సవాల్‌గా మారింది. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు గంటల తరబడి, కొన్ని సందర్భాల్లో అయితే తేదీ మారే వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కేంద్రాల వద్ద రైతులు నిరీక్షించకుండా ఉండేందుకే స్లాట్ సిస్టమ్ అని చెప్పిన మార్క్‌ఫెడ్ ఇప్పుడు చేతులెత్తేయడం కూడా రైతుల విమర్శలకు కారణమైంది. రెండే గ్రేడ్లు అని ముందు చెప్పిన మార్క్‌ఫెడ్ మూడుగా విభజించి కొనుగోలు చేయడంతో పాటు ధరల విషయంలో కూడా అదే రీతిన వ్యవహరిస్తోందనేది రైతుల ఫిర్యాదు. ఇలా అనేక బాలారిష్టాలతో రైతులు కలవరం చెందుతున్నారు.

అవీ..ఇవీ..

కల్యాణ మండపం పునర్నిర్మాణానికి విరాళం

చీరాల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : చీరాల ఎన్‌వీఎస్ అండ్ ఎస్‌జేఆర్ ఆర్యవైశ్య కల్యాణ మండపం పునర్నిర్మాణానికి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చక్కానారాయణ రూ.1,01,116ను విరాళంగా అందజేశారు. అలాగే శ్రీమహదేవ వేదగోశాలకు రూ.10 వేల విలువైన బీరువా, గోవుల ఆహారార్థం రూ.1116 అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తోడ్పాటు అందించినట్లు చెప్పారు. అన్నిరకాల వేడుకలకు వ్యయం వృథా చేయకుండా సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు రామకృష్ణ, గురుప్రసాద్, నారాయణమూర్తి, తిరుపతిరావు, సుబ్బారావు, జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

మార్టూరు, ఆగస్టు8(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆదివారం గ్రీన్‌స్పార్క్ ఫౌండేషన్, ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అ వకాశాన్ని మార్టూరు ప్రాంత ప్రజానీకం వినియోగించుకోవాలని వారు కోరారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

● ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు


పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలిస్తున్న ఆర్‌డీవో

పందిళ్లపల్లి (చీరాల), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ విధిగా చేపట్టాలని, నిరక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు హెచ్చరించారు. కలెక్టర్ వెంకటమురళీ ఆదేశాల మేరకు వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామంలో ఎంపీడీవో రాజేష్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల వైరల్‌వ్యాధులు ప్రబలడంతో అప్రమత్తమైన అధికారులు చెత్త సేకరణ, బ్లీచింగ్ వంటి వాటిపై దృష్టి సారించారు. అందుకు సంబంధించిన పనులను ఆర్డీవో శుక్రవారం తహసీల్దార్ గోపీకృష్ణతో కలిసి పర్యవేక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. వారి వెంట ఈవోఆర్డీ అన్నం శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

దోమల నివారణకు చర్యలు

అద్దంకి : విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాలతో అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణ చర్యలకు ఉపక్రమించారు. అద్దంకి పట్టణంలో మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతంలో ఆయిల్‌బాల్స్ ఏర్పాటు, ఎబిట్ పిచికారికి చర్యలు చేపట్టినట్లు కమీషనర్ రవీంద్ర తెలిపారు. అన్ని ప్రాంతాలలో ఫాగింగ్ చేపడుతున్నట్లు, మురుగునీరు నిల్వ ఉండకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం


ఎన్నికైన నూతన కమిటీ

చీరాల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగవ తరగతి ఉద్యోగుల చీరాల తాలూకా నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం చీరాల డ్రయినేజీ అతిధి గృహంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులుగా మురళీకృష్ణ, కార్యదర్శిగా సాయికుమార్, కోశాధికారిగా సులోచన ఏకగ్రీవమయ్యారు. ఎన్నికల అధికారిగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు వ్యవహరించగా కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు, శేషుబాబు, శ్రీనివాసరావు, సుధాకర్, శ్రీను నూతన కమిటీను సత్కరించారు.

యువ ఆంధ్ర ప్రో కబడ్డీకి రిఫరీగా శ్రావణి


వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రావణి

వేటపాలెం(చీరాల), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : యువ ఆంధ్ర ప్రో కబడ్డీ సీజన్-1 పోటీలకు వేటపాలెం జిల్లా పరిషత్ వ్యాయామ ఉపాధ్యాయినీ జరుబుల శ్రావణి ఎంపికయ్యారు. ఉమ్మడి ప్రకాశం నుండి సుమారు 30 జాతీయ స్థాయి పోటీల్లో శ్రావణి సత్తాచాటారు. దీంతో శ్రావణిని రిఫరీగా ఎంపిక చేస్తూ ఆంధ్ర కబడ్డీ రిఫరీస్ బోర్డ్ శుక్రవారం ప్రకటించింది. ఈ నెల 15 నుండి 25 వరకు పోటీలను నిర్వహించనుననట్లు శ్రావణి తెలిపారు. అయితే పోటీలకు సంబంధించి వైజాగ్, విజయవాడలో వేదికలను పరిశీలిస్తున్నట్లు శ్రావణి తెలిపారు. ఆమెను పలువురు అభినందించారు.

ఎంఈవో-2గా శ్రీనివాసరావు బాధ్యతలు


బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు

అద్దంకి, ఆగస్టు 8(ఆంధ్ర జ్యోతి): అద్దంకి మండల ఎంఈవో-2గా కేవీ. శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన చక్రాయపాలెం హైస్కూల్ హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. చీరాల డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, అద్దంకి ఎంఈవో-1 గంగాధరరావు సమక్షంలో బాధ్యతలు తీసుకున్నారు. రెండున్నర దశాబ్దాలుగా అద్దంకి మండలంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు అందుకున్నారు.

గ్రంథపఠనం తెచ్చిన విజయం

● కానిస్టేబుల్ కొలువు సాధించిన ఎనిమిది మంది యువకులు ● ఇక్కడే పోటీ పరీక్షల పుస్తకాల అధ్యయనం


గ్రంథాలయంలో పుస్తకాలను చదువుతున్న యువకులు

చీరాల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వారంతా పేద కుటుంబాలకు చెందిన యువకులు. తల్లిదండ్రులు కూలీనాలీ చేసి చదివించారు. వీరికోసం అప్పులు కూడా చేశారు. అయితే పెద్దల కష్టాన్ని వమ్ము చేయకూడదనే నిశ్చయించుకున్నారు. ఎలాగైనా పోలీసు కొలువు సాధించాలనే ధృడసంకల్పంతో చీరాలశాఖ గ్రంథాలయాన్ని కేరాఫ్‌గా మార్చుకున్నారు. పట్టిందే పట్టుగా పుస్తక పఠనం సాగించారు. ఇక్కడి కాంపిటేటివ్ పుస్తకాలపై కుస్తీపట్టి ఎనిమిది మంది యువకులు ఇటీవల విడుదలైన ఫలితాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. దీంతో విజ్ఞాన వెలుగులు పేదిట్లో ప్రసరించాయి.

గ్రంథాలయంతో ప్రయోజనం

గ్రేడ్-2 చీరాలశాఖ గ్రంథాలయం 1956 ఏర్పడింది. ఆనాటి నుంచి ఎంతో మంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది ఉన్నతంగా రాణించారు. అలాగే పుస్తక ప్రియులు, చిన్నారులు సైతం ఇక్కడ జ్ఞాన సంపాదన కోసం ఇక్కడకు వస్తుంటారు. అందుకు అనుగుణంగా నిర్వాహకులు కూడా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించి ఉత్సాహ పరుస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా గ్రంథాలయం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు శాశ్వత భవనం లేక ఇప్పటికే పలుచోట్లకు మారింది. ఈక్రమంలో నేటికీ కూడా అదే అద్దె భవనంలో నిర్వహణ కొనసాగుతుంది. పైగా ప్రస్తు తం పైఅంతస్థులో ఉండడం తో చాలా వరకు పాఠకులు అసౌకర్యం చెందుతున్నారు. ప్రయోజనకరమైన గ్రంథాలయాన్ని అనుకూలమైన ప్రదేశంలో నిర్మిస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు కోరుతు న్నారు.

గ్రంథాలయం చక్కని వేదిక



మత్స్యకార కుటుంబంలో జన్మించాను. అనుకోని రీతిలో అనారోగంతో నాన్న మృత్యువాత పడ్డారు. దీంతో అమ్మ కష్టపడి రోజువారీ కూలీతో నన్ను, తమ్ముడిని చదివించింది. అమ్మకష్టం వృధా కాకూడదని భావించాను. కొంతమంది పెద్దల సూచనలతో చీరాల గ్రంథాలయంలో రోజు పుస్తకాలు చదవడం ప్రారంబించాను. కష్ట పడ్డాను. దీంతో ఇటీవల ఏపీ ఎస్పీ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాను. లైబ్రరీతో చక్కని ప్రయోజనం ఉంది. ఇంకా సౌకర్యాలు మెరుగు పరిస్తే యువకులకు ప్రయోజనం.

- బలగం వెంకటేష్, వాడరేవు

నా జీవితంలో చక్కని అవకాశం



అమ్మా, నాన్న కూలీ నాలీచేసి చదివించారు. ఎలాగైనా ఉద్యోగం సాధించాలని అనుకున్నాను. అయితే శిక్షణ పొందేందుకు ఆర్థిక లేమి వెంటాడింది. అయితే వ్యక్తిగత క్రమశిక్షణతో చీరాల శాఖ గ్రంథాలయానికి పాఠకునిగా మారాను. ప్రతి అంశంపై తరువుగా దృష్టి సారించాను. దీంతో సివిల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందాను. లైబ్రరీ నా జీవితంలో ఓ మధుర జ్ఞాపకం. అయితే వసతులు మెరుగు పరిస్తే ఎంతోమంది యువతీ యువకులకు లైబ్రరీ ఉపయోగపడుతుంది.

- దాసరి నవీన్, చీరాల

పోటీ పరీక్షల పుస్తకాలు లేక కొన్నిసార్లు ఇబ్బందులు



పోటీ పరీక్షలో విజయం సాధించడానికి ఎప్పటికప్పుడు కాపింటేటివ్ బుక్స్ చదవాల్సి ఉంటుంది. ఉద్యోగ ప్రయత్నాల్లో బాగంగా ఇక్కడ లైబ్రరీలో పుస్తకాలు చదివేందుకు కొంతకాలం రోజు పర్చూరు నుండి వచ్చాను. అయితే దూరాభారంతో స్థానికంగానే గదిని అద్దెకు తీసుకుని లైబ్రరీలో పుస్తకాలు చదివాను. ఇక్కడ జనరల్ నాలెడ్జ్, కాంపిటేటివ్ పుస్తకాలు ప్రయోజనాన్ని ఇచ్చాయి. అయితే కొన్నిసార్లు అప్‌డేట్ పుస్తకాలకు అగచాట్లు తప్పలేదు. గ్రంథాలయానికి దాతలు సహకరించడంతో పరిస్థితి చక్కబడింది.

- సాయికుమార్, పర్చూరు

ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యకు పరిష్కారం

● ఏడేళ్లుగా ఎదురు చూసిన వారికి ఎట్టకేలకు పరిష్కారం
● మంత్రి గొట్టిపాటి చొరవకు రైతుల కృతజ్ఞతలు


నూతన ట్రాన్స్‌ఫార్మర్‌తో మిన్నేకల్లు రైతులు అధికారులు

సంతమాగులూరు ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మిన్నేకల్లు గ్రామంలోని వ్యవసాయ బోర్లకు ప్రభుత్వం విద్యుత్ కనెక్షన్లు ఇచ్చింది. ఏడేళ్లుగా ఆపరిష్కృతంగా ఉన్న సమస్యకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో పరిష్కారం లభించిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మిన్నేకల్లు గ్రామానికి చెందిన 25 మంది రైతులు తంగేడుమల్లి మేజర్ చివరి ఆయకట్టులో భూములు ఉన్నాయి. ఇక్కడకు సక్రమంగా నీరు సరఫరా కాకపోవడంతో రైతులే వ్యవసాయ బోర్లు ఏర్పాటు చేసుకున్నారు. అయితే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం వీరు ఏడేళ్లగా అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారు. దీంతో చేసేది లేక బోర్లలోని నీటి ట్రాక్టర్ల జనరేటర్లు, ఆయిల్ ఇంజన్ల ద్వారా తోడుకొన్నారు. దీంతో ఏటా ఒక్కో ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు అదనపు ఖర్చు వస్తోంది. దీంతో ఈ విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన అధికారులతో మాట్లాడారు. మొత్తం 2.5 కిలోమీటర్ల నూతన లైన్ ఏర్పాటు చేయడం, లోవోల్టేజీ రాకుండా ఏడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమని గుర్తించారు. ఆ మేరకు రూ. 30 లక్షల మేర ఖర్చవుతుందని అంచనా వేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 మంది రైతుల దరఖాస్తు చేసుకోగా, రైతులకు ప్రభుత్వం ఇంత మొత్తం వెచ్చించే అవకాశం లేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి ఆమోదింపజేశారు. ప్రతి రైతు కేవలం తన వాటాగా రూ.6,200 డీడీ ద్వారా తీసుకొన్నారు. మిగిలిన నిధులను ప్రభుత్వం వెచ్చించింది. విద్యుత్ శాఖ అద్దంకి డీఈ నల్లూరి మస్తాన్‌రావు, సంతమాగులూరు ఏఈ దీపక్ రెడ్డిల పర్యవేక్షణలో రెండున్నర నెలల కాలంలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ల అమర్చి పనులు పూర్తి చేశారు. వ్యవసాయ సీజన్‌కు ముందే విద్యుత్‌సరఫరా రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినులు ఎంపిక


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వేటపాలెం(చీరాల), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జాతీయ క్రీడాదినోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలు గుంటూరులో సోమవారం నుంచి గురువారం వరకు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు వేటపాలెం బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు ఎంపికయ్యారు. వాలీబాల్ విభాగంలో గాయత్రి, బిందు, కబడ్డీ పోటీలకు షేక్ నస్రీన్, ఎల్ వైష్ణవి ఎంపికయ్యారు. బాపట్లలో శుక్రవారం ఆ మేరకు జరిగిన సెలక్షన్స్‌లో వీరు ప్రతిభ చాటారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయిని సరోజని, వ్యాయామ ఉపాధ్యాయులు దేవభిక్షం, శ్రావణి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

గోతుల రోడ్డులో ట్రాక్టర్ బోల్తా

● బల్లికురవ-మార్టూరు రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం


మార్టూరు-బల్లికురవ మధ్య గోతిలో పడిన ట్రాక్టర్

బల్లికురవ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): గోతులలో అదుపు తప్పి క్రషర్ల వైపు నంచి మార్టురు వైపు వెళుతున్న ట్రాక్టర్ బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంతో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. బల్లికురవ నుండి మార్టురు వెళ్లే అర్‌అండ్‌బీ రోడ్డు నాలుగు కిలోమీటర్ల మేర పూర్తిగా దెబ్బతింది. శుక్రవారం స్టోన్‌క్రషర్ల నుంచి ముక్కలోడ్‌తో మార్టురు వెపు వెళుతున్న ట్రాక్టర్ నక్కబొక్కలపాడు గ్రామ పోలిమేర డొంక సమీపంలో ట్రక్కు టైరు గోతిలో పడింది. దీంతో ఒక్కసారిగా అదుపు తప్పి నడిరోడ్డుపై ట్రక్కు బోల్తా కొట్టింది. దీంతో బల్లికురవ మార్టురు రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గ్రానైట్ ముడిరాయి లారీల రాక పోకలు నిలిచి పోయాయి. తరచు గోతుల దెబ్బకు రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ప్రజలు పేర్కొంటున్నారు.

మద్యం మత్తులో కిందపడి వ్యక్తి మృతి

వేటపాలెం(చీరాల), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మద్యంమత్తులో వెనక్కు కట్టెలపై పడి మృతిచెందిన ఘటన వేటపాలెం మండలంలోని అనుమల్లిపేటలో శుక్రవారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తన్నేపల్లి జగదీష్(48) రోజువారీ కూలీ. ఈక్రమంలోనే మద్యం సేవించి ఆ మత్తులో ఇంటి పరిసరాల్లో ప్రమాదవశాత్తు జారివెనుక వైపు ఉన్న కట్టెలపై పడ్డాడు. దీంతో తలకు వెనుక భాగంలో కట్టెలు గుచ్చుకొని అక్కడిక్కడే మృతిచెందాడు. ఘటనపై వేటపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

అదనపు క్రమబద్ధీకరణ గడువు పొడిగింపు

అద్దంకి, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అదనపు లోడును క్రమబద్ధీకరించుకునే గడువును డిసెంబర్ 31 వరకు ప్రభుత్వం పొడిగించినట్లు అద్దంకి డివిజన్ విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు తెలిపారు. మార్చి 2025 నుండి జూన్31 వరకు అద్దంకి డివిజన్‌లో 2982 సర్వీసులు అదనపు లోడు క్రమబద్ధీకరించుకున్నారన్నారు. దీని ద్వారా రూ.90 లక్షలు విద్యుత్‌శాఖకు వచ్చాయన్నారు. 50 శాతం రాయితీతో అదనపు లోడు క్రమబద్ధీకరించుకునే అవకాశాన్ని మిగిలిన విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నీటి నిల్వలు లేకుండా అవగాహన కల్పించండి

ఫ్రైడే - డ్రైడే కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య


అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

అద్దంకిటౌన్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): నీటి నిల్వలు, వాటి వలన వచ్చే వ్యాధులుపై ప్రజలకు అవగాహన కల్పించి పాటించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో బత్తిన సింగయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్రైడే- డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రతి శుక్రవారం నీటిపాత్రలను ఎండబెట్టుకోవాలని తద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలల్లో నీటినిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన సూచనలు చేయాలన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా జ్వర బాధులను సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీవో ఆర్‌వీఎస్ ప్రసాదరావు, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ భరత్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యఖర్చుల నిమిత్తం ఎల్‌వోసీ అందజేత


ఎల్‌వోసీలను అందుకుంటున్న బాధితులు

మార్టూరు, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని పేదకుటుంబాలకు చెందిన, అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులకు వైద్యఖర్చులు నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ నిధులు రూ.6 లక్షలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంజూరు చేయించారు. అందుకు సంబంధించి, ఒక్కొక్కరికి రూ.2 లక్షల నిధులు మంజూరు కాగా, వాటి ఎల్‌వోసీలను శుక్రవారం మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో బాధితులకు కార్యాలయ ప్రతినిధులు అందజేశారు. వారిలో పర్చూరు మండలం గోరంట్లవారిపాలేనికి చెందిన తొండెపు పార్వతమ్మ, యద్దనపూడి మండలం జాగర్లమూడికి చెందిన మొరస తిరుపతిరాయుడు, మార్టూరు మండలం డేగరమూడికి చెందిన దాసరి గాయత్రికి సీఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో వెంకట్, అఖిల్‌లు పాల్గొన్నారు.

ట్రస్ట్ బోర్డు నియామకానికి నోటిఫికేషన్


ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం

అద్దంకి, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం ట్రస్ట్‌బోర్డు నియామకానికి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు ఈవో, అసిస్టెంట్ కమిషనర్ తిమ్మానాయుడు తెలిపారు. 11 మంది సభ్యుల నియామకానికి 20 రోజులలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దేవాదాయశాఖ అధికారులు పరిశీలించి, ట్రస్ట్‌బోర్డు సభ్యుల నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు. ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా ఇప్పటికే చుండూరి మురళీసుధాకర్‌రావు పేరు దాదాపు ఖరారు కాగా వివిధ సామాజిక వర్గాల నుండి సభ్యుల నియామకం చేపట్టనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తికావడంతో ఆశావాహులు ట్రస్ట్‌బోర్డు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

బల్లికురవ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి మహిళ భక్తులు ప్రతి ఇంట రంగవల్లులతో ఆలంకరించి గృహాలకు తోరణాలు కట్టి అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజలలో పాల్గొన్నారు. కూకట్లపల్లి గ్రామంలో రామలయం సమీపంలోని మహలక్ష్మీ చెట్టు వద్ద లలితా పరమేశ్వరి అమ్మవారి కుంకుమపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. బల్లికురవ గ్రామంలోని పావులూరి వంశస్థుల ఇలవేల్పు అయిన రేణుకమ్మ దేవాయలంలో వరలక్ష్మీ వ్రతంను నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారం పూజలు

అద్దంకి : శ్రావణమాసం శుక్రవారం పూజలను అద్దంకి పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయం నిర్వహించారు. అమ్మవారిని స్వర్ణాభరణాలతో అలంకరించారు. వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. హోమం నిర్వహించారు. 108 మంది మహిళలతో కుంకుమ పూజను నిర్వహించారు.

15న శింగరకొండలో వరలక్ష్మీ వ్రతాలు




అద్దంకిలో అమ్మవారికి స్వర్ణ కవచ అలంకరణ, రామకూరు కొండపై పూజలు, ధనలక్ష్మిగా అమ్మవారు




బల్లికురవలో రేణుకమ్మ దేవాలయం వద్ద పూజలు, కూకట్లపల్లిలో పూజల్లో పాల్గొన్న మహిళలు

శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 15న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు ఈవో అసిస్టెంట్ కమిషనర్ తిమ్మానాయుడు తెలిపారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు 10వ తేదీ లోపు దేవస్థానంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

గ్రామగ్రామాన వరలక్ష్మి వ్రతాలు

పంగులూరు : పౌర్ణమికి ముందువచ్చే లక్ష్మీ శుక్రవారాన్ని పురష్కరించుకుని మహిళాభక్తులు ఆలయాలలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఉపవాస దీక్షను చేపట్టిన మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం ఆచరించి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామకూరు గ్రామకొండపై కొలువుదీరిన శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి సన్నిధిలో పలువురు మహిళలు సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. అలయ అర్చకస్వామి వెంకటేష్ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వేటపాలెం(చీరాల) : వేటపాలెం మండలం అనుమల్లిపేటలో వేంచేసిన శ్రీమహాలక్ష్మీ చెట్టు మందిరం వద్ద శ్రావణమాసం సందర్భంగా భక్తులు ఘనంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ క్రమంలోనే అమ్మవారిని నగదుతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అలాగే నూతన నాణ్యములు సమర్పించారు. దీంతో ఉదయం నుంచే భక్తులు విశేషంగా పాల్గొని ఉత్సాహంగా పూజలు చేశారు.





సోమశిలకు 17,715 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అనంతసాగరం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగవ నుంచి శుక్రవారం 17,715 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో డ్యాం నీటిమట్టం 38.100 టీఎంసీలకు చేరుకోగా ఉత్తర కాలువకు 370, వరద కాలువకు 6వేలు, డెల్టాకు 3,600 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.



ఇందుకూరుపేట : పసుపుగొమ్మల అలంకరణలో చాముండేశ్వరి





నెల్లూరు : విశేష అలంకరణలో ఇరుకళల పరమేశ్వరి అమ్మవారు

వరలక్ష్మీ నమోస్తుతే!

- భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

- వివరాలు 8లో..



సోమశిల క్రస్ట్ గేట్లకు కొత్త రోప్‌ల అమరిక

ప్రారంభమైన పనులు ● ఇటీవల రూ.2.10 కోట్లు విడుదల

- వివరాలు 8లో..



అనుబంధానికి ప్రతీక రాఖీ

సోదరి సోదరుల మధ్య అనుబంధాన్ని తెలియజేసేదే రాఖీ పండుగ. శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారు. సోదరి తన సోదరుడికి రక్షా బంధన్‌ను కట్టి వారి శ్రేయస్సు, భద్రత కోసం ప్రార్థిస్తారు. ఇందుకు ప్రతీకగా సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు ఇస్తారు. స్వీట్లు పంచుకుంటారు. దేవతలు, ప్రకృతి ఆరాధన, ఆత్మీయత, అనురాగ బంధాలు, సకల పూజారాధనలు ఉంటాయి. సంప్రదాయ పద్ధతుల్లో శనివారం ఈ పండుగను జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇందుకు అవసరమైన రకరకాల రాఖీలను, మిఠాయిలు, బహుమతులను ముందురోజే కొనుగోలు చేసుకున్నారు. కాగా, శ్రావణ పౌర్ణమి రోజే జంధ్యాలను మార్చుకుంటారు. శనివారం బ్రాహ్మణులు తమ పాత జంధ్యాన్ని వదిలి శాస్త్రోక్తంగా కొత్త జంధ్యాలను ధరిస్తారు.

8లో..

గోకులం..
పాడిరైతుకు వరం

- జిల్లాకు 2వేల యూనిట్ల మంజూరు

ఉదయగిరి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయం తర్వాత రైతులకు పశు పోషణే ప్రధాన జీవనాధారం. అలాంటి పాడి పరిశ్రమకు మరింత చేయూత ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరం లాగానే ఈసారి కూడా ఉపాధి హామీ పథకం నిధులతో పాడి రైతులకు మినీ గోకులం షెడ్లు మంజూరయ్యాయి. పశు పోషకులకు 90 శాతం మేర సబ్సిడీ ఇవ్వనున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 1,122 గోకులం షెడ్లు మంజూరవగా, రైతులు నిర్మించుకుని నూరు శాతం బిల్లులు పొందారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా జిల్లాకు 2వేల గోకులం షెడ్లు మంజూరయ్యాయి. షెడ్డు నిర్మాణ నిమిత్తం యూనిట్ వ్యయాన్ని రూ.1.15 లక్షల నుంచి 2.30 లక్షల వరకు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే పలువురు పాడి రైతులు పశు వైద్యాధికారులు లేదా ఉపాధి హామీ పథకం ఏపీవోలకు దరఖాస్తులు అందజేస్తున్నారు. కొందరు రైతులు నిర్మాణాలు కూడా చేపట్టారు. డ్వామా పీడీ గంగాభవాని మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన 2 వేల షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి గోకులం షెడ్‌లు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేసినట్లు తెలిపారు.

గోకులం షెడ్డు రాయితీ వివరాలు (రూ.లలో)

షెడ్డు పరిధి	వ్యయం	సబ్సిడీ	లబ్ధిదారుడి వాటా
2 పశువులు	1,15,000	1,03,500	11,500
4 పశువులు	1,85,000	1,66,500	18,500
6 పశువులు	2,30,000	2,07,000	23,000



ఎమ్మార్పీకా..
అబ్బే.. వద్దు!

- 'బార్' యజమానుల నిట్టూర్పు
- వైసీపీ హయాంలో నిర్ణీత ధరకంటే ఎక్కువకు విక్రయాలు
- అప్పట్లో ఎగబడి దోచుకున్న వైనం
- నేడు నూతన పాలసీతో దోపిడీకి చెక్
- తమకు నష్టమేనంటూ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం?
- దరఖాస్తు వేసేందుకు వెనుకంజ?

నెల్లూరు (క్రైం) ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఈ నెలాఖరుతో బార్‌ల నిర్వహణ గడువు ముగియనుంది. ఈ నెల 15వ తేదీకే నూతన పాలసీని తీసుకొచ్చి 31వ తేదీలోపు బార్లు కేటాయించే ప్రక్రియను పూర్తి చేసి సెప్టెంబరు 1 నుంచి నూతన బార్లు ప్రారంభమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈక్రమంలో బార్లకు నూతన పాలసీపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టత ఇచ్చారు. అయితే, మంత్రి మాటలు విన్న బార్ల యాజమాన్యం విస్తుపోతోంది. వెంటనే సమావేశమై నూతన పాలసీతో తమకు గిట్టుబాటు కాదని, దరఖాస్తు చేసుకోవడం కూడా అనవసరమని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

● నూతన పాలసీతో బెంబేలు

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైన్‌షాపుల నిర్వహణ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాయి. దీంతో మద్యం షాపుల్లో ఎమ్మార్పీకే విక్రయించడం, మందుబాబులకు అవసరమైన బ్రాండ్లు దొరకడం, మర్యాద ఇవ్వడం వంటి చర్యలతో బార్లకు వెళ్లే మందుబాబుల సంఖ్య తగ్గిపోయింది. దీంతో ఎప్పుడెప్పుడు బార్ల కాల సమయం ముగుస్తుందా అని యాజమాన్యం ఎదురుచూస్తూ వచ్చింది. ఇదే సమయంలో ఈ నెల చివరకు బార్ల గడువు ముగియనున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మద్యం పాలసీని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. 50వేల జనాభా ఉంటే రూ.35లక్షలు, 50వేల నుంచి 5లక్షల జనాభా ఉంటే రూ.55లక్షలు, 5లక్షల జనాభా దాటితే రూ.75లక్షలు బార్ లైసెన్సు ఫీజుగా నిర్ణయించింది. లాటరీ విధానంలోనే బార్ల కేటాయింపు జరుగుతుందని, ఎమ్మార్పీకే బార్లకు మద్యం ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం తేల్చి చెప్పింది. దీంతోపాటు ప్రస్తుతం ప్రైవేటు మద్యం దుకాణాలకు రూ.7.5లక్షలతో పర్మిట్ రూములను కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో బార్ల యాజమాన్యం పూర్తిగా ఖంగుతింది. మంత్రి మాటలపై ఇటీవల సమావేశమైన యజమానులు కొత్తపాలసీ వల్ల గిట్టుబాటు కాదని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో జిల్లాలో ఎన్ని బార్లకు దరఖాస్తులు వస్తాయో వేచి చూడాలి.


నాడు ఇష్టానుసారంగా..

వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ మద్యం దుకాణాలను ఏర్పాటు చేసింది. ఇదే క్రమంలో బార్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొని జనాభా ప్రాతిపదికన కేటాయించి ధరల ప్రకారం బిడ్‌లు వేసుకునేలా అవకాశం కల్పించింది. ఆ పాలసీలో బార్లకు ఇచ్చే మద్యంలో ఎలాంటి కమీషన్ లేదని ఎమ్మార్పీ కంటే అధికంగా చెల్లిస్తే స్టాక్ ఇస్తామంటూ నిబంధనలు పెట్టింది. ఈ క్రమంలో జిల్లాలో 50బార్లకు పోటీపడి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుని వ్యాపారులు బార్లు దక్కించుకున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో గతంలో వైన్‌షాపుల్లో పనిచేసిన సిబ్బందే అధికంగా సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్‌గా చేరడం, ఆయా ప్రాంతాల్లో నాయకుల అనుమతులతో సిబ్బందిని ఎక్సైజ్ అధికారులు నియమించారు. మందుబాబులు ఎక్కువగా తాగే బ్రాండ్లను బార్లకు తరలించడం, వైన్‌షాపుల బయట మద్యం సేవిస్తే పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించడం, ఎక్సైజ్ అధికారులు కేసులు నమోదు చేశారు. దీంతో ఎక్కువ శాతం మంది బార్‌లవైపే మొగ్గుచూపారు. దీంతో బార్ల యాజమాన్యం ఎమ్మార్పీ కంటే రూ.100 నుంచి 200లకు అదనంగా వసూలు చేశారు. వైసీపీ ప్రభుత్వం ఉన్న రోజులన్నీ బార్లకు మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగింది.

తుమ్మలపెంటలో జలజీవన్ మిషన్ శిలాఫలకం, పైలాన్ ధ్వంసం

- టీడీపీ, వైసీపీ నేతల పరస్పర ఆరోపణలు
- పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదుతో కేసు నమోదు

8లో..



ఇంటర్ ఫలితాలను విడుదల చేసి ఐదు నెలలు గడుస్తున్నా డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియకు నోటిఫికేషన్ విడుదల కాకపోవడం గందరగోళానికి దారితీస్తోంది. ప్రవేశాల ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుందా అని విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఎదురుచూస్తున్నారు. సెప్టెంబరులోనైనా తరగతులు ప్రారంభమవుతాయా లేదా అన్న సందిగ్ధత అందరిలో నెలకొని ఉంది.

ఇంకెన్నాళ్లు!?

- డిగ్రీ అడ్మిషన్ల కోసం విద్యార్థుల ఎదురుచూపు
- ఇంటర్ ఫలితాలు వచ్చి ఐదు నెలలు
- నేటికీ నోటిఫికేషన్ విడుదల కాని వైనం
- ఆందోళనలో యాజమాన్యాలు

నెల్లూరు (విద్య), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని 5 నెలలు గడుస్తున్నా డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. డిగ్రీలో సింగిల్ మేజర్ విధానం కొనసాగించాలా లేదా డబుల్ మేజర్ విధానం ప్రవేశపెట్టాలా అనే ఆలోచనే ఈ జాప్యానికి కారణమని యాజమాన్యాలు చెబుతున్నాయి. గత ఏడాది వరకు సింగిల్ మేజర్ విధానం కొనసాగుతుండగా ఈ ఏడాది నుంచి డబుల్ మేజర్ విధానం ప్రవేశపెడతామని, ప్రతి కళాశాల అప్‌గ్రేడ్ చేసుకోవాలని ఉన్నత విద్యా మండలి సూచించింది. దీంతో ఆయా యాజమాన్యాలు నగదు చెల్లించి అనుమతులు సైతం తీసుకుని డబుల్ మేజర్ విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించాయి. అలాగే గతంలో ఉన్న ఆన్‌లైన్ ప్రవేశాలను ఈ ఏడాది ఆఫ్‌లైన్‌లో చేపడతారన్న ప్రచారం కూడా ఉండటం, ప్రభుత్వం సింగిల్ మేజర్ విధానంవైపు మొగ్గు చూపడం గందరగోళానికి కారణమైంది.

● మేజర్ విధానం అంటే

డిగ్రీలో సింగిల్, డబుల్ మేజర్ విధానం అంటే విద్యార్థి ఒకే ఒక్క ప్రధాన సబ్జెక్టును మేజర్‌గా తీసుకుని, మిగిలిన సబ్జెక్టులను మైనర్‌గా కానీ, సపోర్టివ్‌గా కానీ చదవాలి. ఉదాహరణకు బీఎస్సీ(ఫిజిక్స్)లో ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్ట్ కాగా, మిగిలిన కెమిస్ట్రీ, మ్యాథ్స్ వంటి సబ్జెక్టులు సపోర్టివ్‌గా ఉంటాయి. అలాగే డబుల్ మేజర్ విధానం అంటే రెండు ప్రధాన సబ్జెక్టులను మేజర్‌గా చదవాల్సి ఉంటుంది. ఉదాహరణకు బీఏ (హిస్టరీ, పొలిటికల్‌సైన్స్)లో హిస్టరీ, పొలిటికల్ సైన్స్ ప్రధాన సబ్జెక్టులుగా, వీటిని సమాన ప్రాధాన్యతతో చదివి, లోతుగా అవగాహన పెంచుకోవాల్సి ఉంటుంది.

● 10 వేలమంది ఎదురుచూపు

జిల్లావ్యాప్తంగా 61 డిగ్రీ కళాశాలలు ఉండగా, బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీఒకేషనల్, బీసీఏ, ఇంటిగ్రేటెడ్ కోర్సులు కలిపి 32 కోర్సులు అందుబాటులో ఉన్నాయి. గత ఏడాది అన్ని కళాశాలల్లో 9,087 అడ్మిషన్లు జరగ్గా ఈ ఏడాది 10 వేల మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. అడ్మిషన్ల ప్రక్రియ గందరగోళంగా ఉండడంతో ఈ ఏడాది ఇప్పటివరకు ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు. ప్రభుత్వం నుంచి కమిటీ వచ్చి డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, ఇతర విషయాలను పరిశీలించి పునరుద్ధరణ చేపట్టాలి. కానీ ఇప్పటివరకు ఇలాంటి ప్రక్రియ జిల్లాలో జరగకపోవడం విశేషం. ప్రభుత్వ నిర్ణయం ఆలస్యం కారణంగా డిగ్రీలో చేరాలనుకునే విద్యార్థులు అత్యధికమంది ఇతర కోర్సులపై వెళ్లిపోతున్నారని యాజమాన్యాలు చెబుతున్నాయి. అలాగే కళాశాలలకు విడుదల కావాల్సిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు కూడా విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2023-24 సంవత్సరానికి మూడు క్వార్టర్‌లు, 2024-25 సంవత్సరానికి మూడు క్వార్టర్‌లు బకాయిలు విడుదల చేయాల్సి ఉంది.

● ప్రవేశాలు గందరగోళం

గత వైసీపీ ప్రభుత్వం డిగ్రీ ప్రవేశాలను ఆన్‌లైన్ చేయడంతోపాటు మూడు ఫేజ్‌లలో నిర్వహించడంతో కళాశాలల్లో తరగతుల నిర్వహణ గందరగోళంగా మారింది. ప్రతి ఏడాది డిగ్రీలో చేరే విద్యార్థులు మొదటి ఫేజ్‌లో వచ్చిన కళాశాలలో ఇష్టమైన కోర్స్ రాకపోతే రెండో ఫేజ్‌లో పెట్టుకోవచ్చు. అదీ రాకపోతే మూడో ఫేజ్‌కు వెళ్లాలి. ఇలా జరగడం విద్యార్థుల్లో అసహనం, తరగతుల ప్రారంభంలో జాప్యం జరిగింది. ఈ ఆన్‌లైన్ ప్రవేశాల కారణంగా విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని యాజమన్యాలు చెపుతున్నాయి. కొన్నేళ్లుగా డిగ్రీ కోర్సులతో కూడా ఎన్నో సంస్థలు క్యాంపస్ ఎంపికల్లో ఉద్యోగాలు కల్పించడంతోపాటు విద్యావిధానంలో మార్పులు రావడంతో విద్యార్థులు ఆసక్తి పెంచుకుంటున్నారు. అయితే కొంతమందికి ఇష్టమైన కళాశాల, కోర్సులు రాకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. ఈ ఏడాదైనా ఈ గందరగోళానికి తెరదించి అడ్మిషన్ల ప్రక్రియకు నోటిఫికేషన్ విడుదల చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

20 ఏళ్ల కల..
నేడు సాకారం!

- భగత్‌సింగ్ కాలనీవాసులకు పట్టాలు
- వర్చువల్‌గా అందజేయనున్న సీఎం చంద్రబాబు
- మొదటి విడతలో 650 మందికి పంపిణీ
- 2వ విడతలో మిగిలినవారికి ఇస్తామన్న నారాయణ

నెల్లూరు (వెంకటేశ్వరపురం), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని భగత్‌సింగ్‌కాలనీ వాసుల 20ఏళ్ల కల నేడు సాకారం కానుంది. పెన్నానది ఆనుకొని ఉండే ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఉంటున్నా ఇళ్లకు శాశ్వత పట్టాలు మాత్రం అందలేదు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఏపీ కేబినెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులను ఒప్పించి, పట్టాల పంపిణీకి ఆమోదం లభించేలా చేశారు. 1400 నివాసాలు ఉన్న భగత్‌సింగ్‌కాలనీలో అందరికీ పట్టాలు పంపిణీ చేయనున్నారు. తొలివిడతగా 650 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శనివారం పట్టాలను పంపిణీ చేయనున్నారు.



భగత్‌సింగ్ కాలనీ వ్యూ

ప్రతి హామీని నెరవేరుస్తున్నాం : నారాయణ

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నట్లు రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. భగత్‌సింగ్‌కాలనీలో జరగనున్న పట్టాల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టాల పేరుతో పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చి ఈ ప్రాంతవాసులను మోసం చేసిందన్నారు. తాము ఇచ్చిన మాట ప్రకారం అందరికీ శాశ్వత పట్టాలు అందజేయనున్నట్లు చెప్పారు. ఆయన వెంట జేసీ కార్తీక్, కమిషనర్, నందన్, ఆర్డీవో అనూష, నాయకులు జహీర్, ముజీర్, జమీర్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

దంచి కొట్టిన వాన

- తెల్లవారుజాము 3 గంటలపాటు భారీ వర్షం

నెల్లూరు (హరనాథపురం), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున వర్షం దంచి కొట్టింది. వేకువజాము 3 నుంచి ఆరు గంటల వరకు ఏకధాటిగా కుండపోత వర్షం కురిసింది. మే నెలను తలపించేలా మండుతున్న ఎండల నుంచి జిల్లా ప్రజానీకానికి ఈ వర్షం కొంత ఊరటనిచ్చినట్టు అయ్యింది. కాగా, నగరంలోని మురుగు కాలువల్లో చెత్తాచెదారాలు పేరుకోవటంతో నీటి ప్రవాహం ముందుకు కదలక, రోడ్డుపై ప్రవహించింది. ప్రధాన అండర్ బ్రిడ్జీలలో నీరు చేరటంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. జిల్లాలో సగటు వర్షపాతం 26.5 మి.మీగా నమోదైంది. అత్యధికంగా ఉదయగిరిలో 102.4, అత్యల్పంగా మర్రిపాడులో 1.3 మి.మీ వర్షం కురిసింది.

రైలులో పొగలు.. ప్రయాణికుల బెంబేలు!

- 'గంగా కావేరి'కి తప్పిన ప్రమాదం

మనుబోలు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : గాలికి పోటీగా దూసుకెళుతున్న ఎక్స్‌ప్రెస్ రైలులోని ఓ బోగిలోని చక్రాల మధ్య దట్టమైన పొగ రావడాన్ని ప్రయాణికులు గుర్తించారు. ఏదో ప్రమాదం జరగబోతుందని భయపడ్డారు. ఎలాగోలా రైలులో ఉన్న సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో లోకోపైలెట్ జాగ్రత్తగా రైలును ఆపివేశాడు. నెల్లూరు జిల్లా మనుబోలు రైల్వే స్టేషన్ సమీపంలోని 102ఎల్‌సీ గేటు వద్ద శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చాప్రా నుండి చెన్నై వెళుతున్న గంగా కావేరి ఎక్స్‌ప్రెస్ మనుబోలు స్టేషన్ దాటిన తరువాత ఇంజన్ పక్కనే ఉన్న బోగి కిందిభాగం నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయి. ఇది గమనించిన ప్రయాణికులు రైలును ఆపేందుకు ప్రయత్నించి లోకోపైలెట్‌కు తెలియజేశారు. దీంతో రైలు నిలపగానే హడావుడిగా కిందకు చాలామంది దిగేశారు. వెంటనే రైల్వే సిబ్బంది పొగలు వచ్చిన ప్రదేశాన్ని పరిశీలించారు. బ్రేకులు పట్టేయడం, చక్రాల రాపిడి వల్ల పొగలు వచ్చాయని తెలపడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సాంకేతిక మరమ్మతులు, అన్ని పరిశీలించాక తిరిగి రైలు చెన్నై వైపు పరుగులు అందుకుంది. దీనివల్ల రైలు అర్ధగంటపాటు నిలిచింది.



బోగి కింద పొగలు వచ్చిన భాగాన్ని పరిశీలిస్తున్న రైల్వే సిబ్బంది

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	102
స్కిన్ చికెన్	190
స్కిన్‌లెస్	212

కోడిగుడ్ల ధర (100): 490

కోదండరాముడి సేవలో ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చాగొల్లు వడ్డెరపాలెంలో శుక్రవారం జరిగిన కోదండరాముడి ఉత్సవాల్లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆలయంలో నిర్మించుకున్న కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. అనంతరం కాలనీలోని సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం పెద్దలు కుంచాల శ్రీనివాసులు, తన్నీరు వెంకటరమణయ్య, ఉప్పుటూరి అంకారావు, ఉప సర్పంచి గుంజి రమణమ్మ, గుంజి శ్రీనివాసులు, తన్నీరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా వసతిగృహాలు

● అరుణమ్మ, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్

ఇంటర్వ్యూ

కావలిటౌన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా వసతి గృహాలు పనిచేస్తున్నాయని అసిస్టెంట్ బీసీ వెల్ఫేరు ఆఫీసర్ వీ. అరుణమ్మ తెలిపారు. పేద బీసీ విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ గృహాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

? : డివిజన్‌లో ఎన్ని బీసీ సంక్షేమ వసతి గృహాలున్నాయి.

! : ఏడు బీసీ వసతి గృహాలుండగా, కొత్త మరో నాలుగు కలవడంతో మొత్తం 11 అయ్యాయి.

? : అందులో బాలురకు ఎన్ని.. బాలికలకు ఎన్ని..

! : 8 బాలురకు, 3 బాలికలకు వసతి గృహాలున్నాయి. అందులో ఒకటి బాలుర పోస్ట్ మెట్రిక్ చదివేవారిది.

? : మొత్తం సీట్లెన్ని... ఎన్ని భర్తీ అయ్యాయి.

! : మొత్తం సీట్లు 1,140. భర్తీ అయినవి 679.

? : ఎలాంటి పౌష్టికాహారం అందిస్తున్నారు.

! : వారానికి 3 రోజులు చికెన్, 5 రోజులు గుడ్లు, ప్రతిరోజూ అరటి పండు, చిక్కీలు, పాలు, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నాం.

? : ఉత్తీర్ణత శాతం ఎలా ఉంది.

! : 88శాతంగా ఉంది.

? : అన్నింటికీ సొంత భవనాలేనా?

! : బాలుర పోస్ట్ మెట్రిక్ వసతి గృహం, యల్లాయపాలెంలోని రెండు వసతి గృహాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి.

ఊరూరా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

● ప్రత్యేక అలంకరణల్లో అమ్మవార్లు ● భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



కావలి : గీతామందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు



కందుకూరు : కోదండ రామాలయంలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు



కలిగిరి : సిద్ధనకొండూరులో వ్రతం చేస్తున్న మహిళలు

కావలి(టౌన్), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కలుగోళ శాంభవి ఆలయం, గీతా మందిరం, సత్యనారాయణస్వామి ఆలయం, విష్ణాలయం, ముసునూరులోని మహాలక్ష్మమ్మ ఆల యం, హనుమత్ క్షేత్ర, శ్రీసాయిక్షేత్రం వెంగళరా వునగర్‌లోని ఆలయాల్లో శుక్రవారం మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. లక్ష్మీదేవికి శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ పూజలు నిర్వహిస్తే కోరుకున్న కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. భక్తుల తాకిడితో ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. కాగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కలుగోళ్ల శాంభవిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆయన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధక్రిష్ణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● **బిట్రగుంట :** బోగోలు మండలంలో శ్రావణ శుక్ర వారం సందర్భంగా పలు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. కొండ బిట్ర గుంటలో ఆలయ ప్రధాన అర్చకులు సత్యనా రాయణ చార్యుల ఆధ్వర్యంలో సామూహిక వర లక్ష్మీ వ్రతం చేశారు. కార్యక్రమానికి కొడవలూరు మండలం గండవరానికి చెందిన చింతం వెంక టశేషారెడ్డి-వాణీ మాధవి, చిన్నవెంకటశేషారెడ్డి- సులక్షణ, పోనుగోటి బాలకిరన్‌రెడ్డి-వెంకట కవిత ఉభయ కర్తలుగా వ్యవహరించారు. అలాగే చె న్నారెడ్డి పాలెం, కొత్తూరులోని కోదండరామా లయం, నాగవరపమ్మ ఆలయాల్లో వ్రత పూజ లు నిర్వహించారు.

● **అల్లూరు :** వరలక్ష్మీ వ్రతా న్ని మండలంలోని అన్నీ శక్తి ఆలయాల్లో శుక్ర వారం నిర్వహించారు. పట్టణ పరిధిలోని పోలేరమ్మ ఆలయం, గంగమ్మ, కలుగోళమ్మ, అంకమ్మ, మహాలక్ష్మమ్మ, కన్యకా పరమేశ్వరి అమ్మవార్ల ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లు ప్రత్యేక అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళా భక్తులతో ఆలయాలు కిక్కిరిశాయి.



కొండాపురంలోని ఓ ఇంటిలో అలంకరించిన లక్ష్మీదేవి ప్రతిమ

● **కందుకూరు :** పట్టణంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, వందలాది మహిళలు పాల్గొన్నారు. పట్టణంలోని పెద్దబజారులో ఉన్న కోదండరామాలయంలో అ ర్చకులు అనిల్‌స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీదేవి అ మ్మవారిని చందనం, కరెన్సీనోట్లతో అలంకరిం చారు. అనంతరం సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహించగా, మద్దాళి సుబ్రహ్మణ్యం, శశికళ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. మండలంలోని మాచవరం అయ్యల్‌రెడ్డి కొండపైన వరలక్ష్మీవ్రతాన్ని నిర్వహించగా మహిళలు పాల్గొన్నారు. గ్రామదేవత అంకమ్మ అమ్మవారిని వేలాదిభక్తులు దర్శించుకున్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరికి వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో సారెను సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

● **కలిగిరి :** గ్రామంలోని మ హలక్ష్మమ్మ, కలిగిరిరమ్మ ఆలయాలతోపాటు సిద్ధనకొండూరులోని సిద్ధేశ్వరస్వామి ఆలయం లో శుక్ర వారం భక్తులు వరలక్ష్మీ వ్రతం చేశారు. సిద్ధనకొండూరులో ఆలయ అర్చకులు పంచా గ్నుల శ్రీకాంత్‌శర్మ, హేమ చరణ్ శర్మల ఆధ్వర్యంలో జరిగిన సామూహిక వరలక్ష్మీవ్రత కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● **కొండాపురం :** వరలక్ష్మీ వ్రత పూజలు శుక్రవారం మండలంలోని అన్నీ గ్రామాల్లో ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవా ర్లను పూలతో ప్రత్యేకంగా అలం కరించి పూజలుచేశారు.

● **లింగసముద్రం :** మండ లంలోని పలు గ్రామాల్లోని శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. మండలంలోని పెదప వని, చినప వని, వీఆర్ కోట, లింగసముద్రం, మొగిలిచెర్ల తదితర గ్రామాలలోని ఆలయాలను సందర్శించిన మహిళా భక్తులు లక్ష్మీదేవి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. లింగసముద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో లక్ష్మీదేవి అమ్మవారికి గణపతి పూజ, వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిరుజల్లులకే మడుగులు

● రోడ్డుపై నిలుస్తున్న నీరు... ప్రజల ఇక్కట్లు



కావలి, ఆగస్టు8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెంగళ రావునగర్ బోర్డు సమీపంలో ఉన్న ఉదయగిరి రోడ్డుపై చిరుజల్లులు కురిసినా, రోజుల తరబడి నీరు నిల్వ ఉంటుంది. దీంతో నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో రాక పోకలకు వాహనచోదకులతోపాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. కావలి-ఉదయగిరి రోడ్డు ప్రస్తుతం నేషనల్ హైవేలో చేరింది. అక్కడ ఉన్న తారు రోడ్డుపై వర్షపునీరు పెద్దపెద్ద మడుగులుగా నిల్వ చేరింది. ఆ రోడ్డుపై పడిన వర్షపునీరు దక్షిణం వైపున ఉన్న కాలు వలోకి వెళ్లాల్సి ఉండగా, ఆ కాలువను ఆక్రమణదారులు పూర్తిగా మూసేశారు. దీనికితోడు రోడ్డు వెంబడి వెలసి న ఆక్రమణ దారులు తమ దుకాణాల ముందు ఎత్తుగా మట్టి తోలుకోవటంతో ఇక ఆ నీరు ఎటూ పోయేందుకు వీలు లేక అక్కడే నిలిచి పోతున్నాయి. ఇప్పటికైనా ము న్సిపల్ అధికారులు కానీ, నేషనల్ హైవే అధికారులు కానీ స్పందించి రోడ్డుపై నీరు నిల్వ చేరకుండా చర్యలు చేపట్టాలి.

అభివృద్ధి పనులకు నిధులివ్వాలని సీఎంకు వినతి



సీఎంకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఉం డవల్లిలో సీఎం చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించి ని ధులు విడుదల చేయాలని విజ్ఞప్తిచేశారు. కందుకూరు ఉత్తర బైపాస్‌రోడ్డు నిర్మాణ ఆవశ్య కతను వివరించారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు రూ.50 కోట్లు నిధులు విడుదల చే యాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మె ల్యే తెలిపారు. అలాగే గుడ్లూరు మండలం చినలాటిరిపి వద్ద ఉద్యాన కళాశాలకు స్వంత భవనాల నిర్మాణానికి నిధులు, మండల కేంద్రాలైన వలేటివారిపాలెం, లింగసముద్రం గ్రామాల మధ్య డబుల్‌రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబుకు విన్నవించారు. అభివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమంలో నిధులు విడుదలకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.

కర్మక్రతువుల భవనం ప్రారంభం

కావలి, ఆగస్టు 8 (ఆంధ్ర జ్యోతి): పట్టణంలో క ర్మక్రతువుల కోసం పాతూరు శివాలయం పక్క న నిర్మించిన భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ప్రారంభించారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ అద్దె ఇళ్లలో ఉండే వ్యక్తులు చనిపోయినపుడు వారి మృతదే హాలను ఆ ఇళ్ల యజమానులు ఉంచటానికి అ భ్యంతరాలు చెబుతున్నారని తెలిపారు. దీంతో వారికి సరైన వసతిలేక పడుతున్న ఇబ్బంది లను తాను గుర్తించి భవనం నిర్మిస్తానని ఎన్ని కల్లో హామీ ఇచ్చానన్నారు. తాను తలచిన కా ర్యం శివుడి ఆజ్ఞతో నేడు నెరవేరిందన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణదాతలను, నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటీ బాధ్యులు కేతిరెడ్డి బాలక్రిష్ణారెడ్డి, గిరిసాల శివ, జలదంకి రమణయ్య, డాక్టర్ మాధవరెడ్డి, హోమియో క్రిష్ణారెడ్డి, ఏ. రమేష్‌రెడ్డి నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇదేందయ్యా... చెరువు కట్టను ఇలా తవ్వేశారు ?

● ఆందోళనలో ఆయకట్టు రైతులు



అనుమతి లేకుండా తవ్వేసిన జలదంకి పెద్దచెరువుకట్ట

జలదంకి, ఆగస్టు8(ఆంధ్రజ్యోతి): స్థానిక పెద్ద చెరువుకట్టను ఆనుకుని జాతీయరహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా పెద్దచెరువు కట్టను గట్టుపల్లి రోడ్డుకూడలి సమీపంలో ఆరుడుగుల మీటరు వెడల్పుకు పైగా ఎన్‌హెచ్ 167బీజీ గుత్తేదారు తవ్వించేశారు. చెరువుకట్టను లోతుగా తవ్వడం చూసి ఆయకట్టు రైతులు ఇదేందయ్యా.. చెరువుకట్టను ఇలా తవ్వేశారని నోరెళ్లబెడుతున్నారు. పలువురు రైతులు అక్కడ పనిచేస్తున్న సూపర్‌వైజర్లను అడిగితే మాకేంతెలీదు మా పైవాళ్ల పనులు చేయమన్నారు చేస్తున్నాం... అని సమాధానమిస్తున్నారు. జలవనరులశాఖ అధికారుల దృష్టికి పలువురు గ్రామపెద్దలు ఈ విషయాన్ని తీసుకెళ్లగా మాకెలాంటి సమాచారం లేదని, మేమెలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పుకొస్తున్నారు. కట్ట తవ్వడంపై ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎంఈవో-1గా మాల్యాద్రి బాధ్యతలు



ఎంపీడీవో శ్రీనివాసులుకు నియామక పత్రం అందచేస్తున్న ఎంఈవో-1 మాల్యాద్రి

లింగసముద్రం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఎంఈవో-1గా కే. మాల్యాద్రి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసులును కలిసిన ఆయన తన నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో-2 ఎంవీ శివకుమార్, హెచ్‌ఎం కే సూర్యప్రకాశరావు, పలువురు ఉపాధ్యాయులు మాల్యాద్రికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో అందరి సహకారంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని, అందుకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని కోరారు.

ఆర్వోప్లాంట్‌కు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచు బసవయ్య నాయుడు

ఉలవపాడు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మన్నేటికోటలో ఆర్వోప్లాంట్‌కు శుక్రవారం సర్పంచు పులివర్తి బసవయ్య నాయుడు భూమిపూజ నిర్వహించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్లాంట్‌కు అవసరమైన మిషనరీ సరఫరా చేయగా, పంచాయతీ నిధులతో ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు చిమ్మిరి వంశీకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

అల్లూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అల్లూరు, నార్తుమోపూరు సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఏఈ మస్తాన్ షరీఫ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రెండు సబ్‌స్టేషన్లలో పూర్తిగా సరఫరాను నిలిపివేస్తున్నామని, ఈ కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

307 పొగాకు బేళ్ల తిరస్కరణ

కలిగిరి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం రైతులు మొత్తం 540పొగాకు బేళ్లు అమ్మకానికి తీసుకొచ్చారు. వేలంలో 11కంపెనీల ప్రతినిధులు పాల్గొని 233బేళ్లు కొనుగోలు చేశారు. నోబిడ్-276, సీఆర్-14, జంపింగ్‌లాట్స్-17కారణాలతో 307బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కిలో గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.150, సగటు ధర రూ.201.90గా నమోదైంది.

ఒరిగిన స్తంభంతో పొంచిన ముప్పు



పోలినేనిపాలెం ఎస్సీ కాలనీ సమీపంలోని పొలాల్లో ఒరిగిన విద్యుత్ స్తంభం

వలేటివారిపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలినేనిపాలెం ఎస్సీ కాలనీ సమీపంలోని పొలాల్లో మెయిన్‌లైన్ విద్యుత్ స్తంభం పూర్తిగా ఒరిగిపోయింది. దీంతో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. ఈ స్తంభం ఏ క్షణంలోనైనా కూలిపోయే అవకాశం ఉందని ఎస్సీ కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురిసి కొద్దిపాటి గాలి వీచిందంటే చాలు ఒరిగిపోయిన స్తంభం కూలి పోతుందని కాలనీ వాసులు చెబుతున్నారు. ఆ స్తంభం కూలితే పొలాలకు వెళ్లే మూగజీవాలు మృత్యువాతపడే అవకాశాలు ఉన్నాయి. అంతేకాక వ్యవసాయ కూలీలకు పొలాలకు వెళ్లే సమయాల్లో ప్రమాదం పొంచి ఉంది. అయినా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా వారు స్పందించి స్తంభాన్ని మార్చాలని వారు కోరుతున్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి



విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్న మాజీ ఎంపీపీ బాలకోటయ్య, తదితరులు

లింగసముద్రం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకుడు పూరిమిట్ల బాలకోటయ్య చెప్పారు.శుక్రవారం స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో ఫ్రెషర్స్‌డేను వార్డెన్ మాల్యాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సవిత్ర సోలార్ కంపెనీ ఎండీ అన్నంగి వెంకటరమేష్ అందచేసిన స్టీలు ప్లేట్లు, గ్లాసులను వారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొట్టె వెంకయ్య, గ్రామపెద్ద కదిరి వెంకటయ్యనాయుడు, పరిమి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా పుష్కరిణి పనులు



బిట్రగుంట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం కొండ బిట్రగుంటలో శ్రీవారి పుష్కరిణి పునఃనిర్మాణ పనులు శరవేగంతో సాగుతున్నాయి. స్థానిక టీడీపీ నేత విజయ్‌కుమార్ యాదవ్, రంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోనేటిలోని నీటితొలగింపు పూర్తైంది. ఈ నెల 10న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులచే శంకుస్థాపన కార్యక్రమం ఉండటంతో పనులు మరింత ఊపందుకున్నాయి.

7వ వార్డులో 'సుపరిపాలనలో తొలిఅడుగు'



కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

కందుకూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 7వ వార్డులో స్థానిక టీడీపీ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌస్‌బాషా, రూబీ, ఖాదర్ బాషా, నాయబ్‌రసూల్, షేక్ చంటి తదితరులు పాల్గొన్నారు. 7వ వార్డులో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీచేస్తున్న టీడీపీ నాయకులు

వాహనాలకు జరిమానాలు



మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగిస్తున్న ఎస్‌ఐ శివనాగరాజు

కందుకూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలో శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. మోడిఫైడ్ సైలెన్సర్లు, మోడిఫైడ్ నెంబరు ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలకు జరిమానాలు విధించారు. పట్టణ ఎస్‌ఐ శివనాగరాజు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించటంతో పాటు అటువంటి సైలెన్సర్లు, నెంబరుప్లేట్లను తొలగించారు. సీఐ అన్వర్‌బాషా ఆధ్వర్యంలో పట్టణంలోని పామూరుబస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీలక్ష్మీశ్రీనివాస కల్యాణమండపంలో ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆటోడ్రైవర్లు విధిగా డ్రైవింగ్ లైసెన్సు, వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ఆటోలు నడిపినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వారంలో పరిశుభ్రమైన నీరు



వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న కందుకూరు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నవకిశోర్

లింగసముద్రం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాళ్లపాడు-రోళ్లపాడు మంచినీటి పథకం నుంచి వారంలో పరిశుభ్రమైన నీటిని సరఫరా చేసేందుకు కృషి చేస్తామని కందుకూరు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నవకిశోర్ చెప్పారు.శుక్రవారం ఏఈ రాజశేఖర్‌తో కలిసి ఆయన గుడ్లూరు, రాళ్లపాడు-రోళ్లపాడు మంచినీటి పథకాలను, వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు.ఈ ప్లాంటులోని మూడు ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు.వీటిలో రెండు బెడ్ల నుంచి మాత్రమే మంచినీరు ఫిల్టర్ అవుతోందని, ఒక ఫిల్టర్ బెడ్ నుంచి నీరు ఫిల్టర్ కావడం లేదన్నారు. ఈ ఫిల్టర్ బెడ్‌లోని చిన్నచిన్న రాయిలాంటి గ్రావెల్, ఇసుక తక్కువగా ఉందని, అలాగే ఈ బెడ్‌లోని పైపులు కూడా మరమ్మతులకు గురయ్యాయని తెలిపారు. వారంలో మరమ్మతు చేయించి, పరిశుభ్రమైన మంచినీటిని సరఫరా చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్ పాల్గొన్నారు.



కొత్తూరులో మురుగులో ఉన్న మంచినీటి పైపు

మురుగులో మంచినీరు కల్తీ

కోవూరు పంచాయతీ పరిధిలోని కొత్తూరు దళిత కాలనీలో రక్షిత తాగునీటి పథకం పైపు పగిలిపోవడంతో తాగునీరంతా మురుగు కాలువలో కలుస్తోంది. అంతేకాదు.. తాగునీటి పైపులోకి మురుగునీరు ప్రవహిస్తోంది. అది కాస్త.. కొళాయిల ద్వారా ఇళ్లల్లోకి చేరుతోంది. దీంతో మురుగు నీటినే వడగట్టుకుని తాగుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సిబ్బందితో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేదని మహిళలు వాపోయారు. ఇదే మురుగునీరు మరికొన్నాళ్లు తాగితే రోగాలబారిన పడడం ఖాయమని ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

- కోవూరు, (ఆంధ్రజ్యోతి)



చినుకు రాలింది.. చెట్టు చిగురించింది!

● కనువిందు చేస్తున్న ఉదయగిరి దుర్గం కొండలు

ఉదయగిరి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అడపా దడపా కురుస్తున్న వర్షాలకు చెట్లు చిగురు తొడుగుతున్నాయి. కొండలు పచ్చదనం పరుచుకుంటున్నాయి. ఉదయగిరి దుర్గం, కోర్పుకొండలతోపాటు ఈప్రాంతంలో ఉన్న వెలుగొండ అడవులు పచ్చదనం సంతరించుకోవడంతో చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఆ పచ్చటి అందాలు, ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ప్రజలు మైమరిచిపోతున్నారు.



చెల్లెమ్మకు ఆలయం

నిత్యం పూజలు చేస్తున్న ఓ అన్నయ్య

అందరూ ప్రేమకు చిహ్నంగా గుడులు కడితే.. ఓ అన్నయ్య మాత్రం రోడ్డు ప్రమాదంలో మరణించిన తన చెల్లిని మర్చిపోలేక ఏకంగా ఇంటి వద్దే ఆలయం నిర్మించి అందులో తన చెల్లి విగ్రహాన్ని పెట్టి నిత్యం పూజలు చేస్తున్నాడు. మండలంలోని కాకుటూరు గ్రామానికి చెందిన చెంచయ్య, లక్ష్మమ్మ దంపతులకు ఐదుగురు సంతానం. వారిలో శివప్రసాద్, సుబ్బలక్ష్మి ఇద్దరు చిన్నప్పటి నుండి కలిసి మెలిసి ప్రేమాను రాగాలతో పెరిగారు. దీంతో సుబ్బలక్ష్మి డిగ్రీ పూర్తి చేసి 2009లో అటవీ శాఖలో ఉద్యోగం సాధించింది. 2011లో తన చెల్లి సుబ్బ లక్ష్మితో కలిసి శివ ప్రసాద్ (అన్నయ్య) నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్ సమీపంలో నడుచుకుం టూ వస్తుం డగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తీవ్రం గా గాయపడిన సుబ్బలక్ష్మిని ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గ మధ్యంలోనే కన్ను మూసిం ది. శివప్రసాద్ మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అప్పటినుంచీ చెల్లిని మర్చిపోలేక శివప్రసాద్ తీవ్ర మనో వేదనకు గురయ్యాడు. చెల్లి పటానికి రోజూ పూజలు చేసేవాడు. ఆ తర్వాత రెండేళ్లకు (2013లో) గుంటూరు జిల్లా తెనాలిలో ప్రత్యేకంగా చెల్లి విగ్రహాన్ని తయారు చేయించాడు. ఇంటి వద్దే గుడి కట్టించి, సుబ్బలక్ష్మి విగ్రహాన్ని ప్రతిష్టించి నిత్యం పూజలు చేస్తున్నాడు.

- వెంకటాచలం, (ఆంధ్రజ్యోతి)





వ్యక్తిగతీకరించిన రాఖీలు



బ్రాస్‌లెట్ రాఖీలు



సోదరీ సోదరుల రక్షా బంధం

● నేడు రాఖీ పౌర్ణమి

● మార్కెట్‌లో వేల రకాల రాఖీలు



రాఖీలను కొనుగోలు చేస్తున్న విద్యార్థులు

నెల్లూరు (సాంస్కృతికం), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : సోదర సోదరీ మణుల మధ్య ఆత్మీయత, ప్రేమానురాగాలకు ప్రతీకగా చెప్పుకునేది రాఖీ పండుగ. ఏటా శ్రావణ పౌర్ణమి రోజున ఈ రక్షా బంధన్‌ను దేశ వ్యాప్తంగా జరుపుకుంటారు. సోదరీ మణులు సోదరుల చేతికి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించి వారు ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. అలాగే సోదరులు తమ అక్కాచెల్లెళ్లకు కలకాలం తోడుగా ఉంటానని భరోసా ఇవ్వడమే ఈ పండుగ అంతరార్థం. రాఖీ పండుగ పురాతనమైనది. దీనికి సంబంధించిన పురాణ, ఇతిహాసాలు, చారిత్రక గాథలు ఎన్నో ఉన్నాయి. ఈ పండుగను చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ సంవత్సరం శ్రావణ పౌర్ణమి విశేషమైనదని జ్యోతిష పండితులు చెబుతున్నారు. 1930 ఆగస్టు 9న ఉన్న గ్రహస్థితి మళ్లీ 2025 ఆగస్టు 9న పునరావృతం అవుతోందని అంటున్నారు.




రుద్రాక్ష రాఖీలు



సంప్రదాయ రాఖీలు





● రాఖీలు - రకాలు

రాఖీ పండుగ సందర్భంగా మార్కెట్లో అనేక రకాల రాఖీలు అందుబాటులో ఉన్నాయి. సంప్రదాయ రాఖీలు, ఫ్యాన్సీవి, కుంకుమ రాఖీలు, మౌలీ రాఖీలు, కార్టూన్ రాఖీలు, జరీ రాఖీలు, చెక్క రాఖీలు, స్టోన్ రాఖీలు, లుంబా రాఖీలు ఉన్నాయి. ఇవేకాక ఆర్డర్‌పై ప్రియమైన వారి ఫొటోలతో కూడా రాఖీలు చేసిస్తున్నారు.

నేడు ఆదివాసీ దినోత్సవం

నెల్లూరు (హరనాథపురం), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని గిరిజన భవన్‌లో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నా మని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ మల్లికార్జునరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవు తుందని, మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, కలెక్టర్ ఆనంద్ పాల్గొంటారని తెలిపారు.

మహిళల ఉచిత ప్రయాణానికి ఘనంగా స్వాగతం పలకాలి

● ఆర్టీసీ సిబ్బందితో డీసీటీఎం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో అందించనున్న ఉచిత ప్రయాణానికి ఘనంగా స్వాగతం పలకాలని నెల్లూరు జోనల్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కే రమేష్ పిలుపునిచ్చారు. నెల్లూరులోని ఆర్టీసీ 1వ డిపో గ్యారేజ్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, సిబ్బందితో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఉచిత ప్రయాణ పథకం విజయ వంతం అయ్యేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఇందు లో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల పాత్ర కీలకమని తెలిపారు. ఎటువంటి ఫిర్యాదు రాకుండా చూడాలని ఆదేశించారు.

క్రస్ట్ గేట్లకు ఉన్న పాతరోప్స్



సోమశిల క్రస్ట్‌గేట్లకు కొత్త రోప్స్ పనులు

అనంతసాగరం ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి కీలక వ్యవస్థగా ఉన్న క్రస్ట్‌గేట్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.2.10 కోట్లతో పనులు పూర్తిచేసేలా నిధులు మంజూరు కాగా ఆ దిశగా పనులు ప్రారంభించారు. గత వైసీపీ హయాంలో డ్యాం అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు మనుగడ కాపాడేలా పాలకులు చర్యలు చేపట్టారు. రాష్ట్ర సాంకేతిక సలహాదారు, విశ్రాంత జలవనరుల ఇంజనీరు కన్నయ్యనాయుడు ఇటీవల సోమశిలను సందర్శించారు. క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి చేయాల్సిన అత్యవసర పనుల వివరాలు ప్రభుత్వానికి నివేదించారు. వెంటనే సీఎం చంద్రబాబునాయుడు ఆ పనులకు ఆమోదం తెలపగా నిధులు మంజూరు చేయడం జరిగింది, గతంలో గ్రీజు కూడా పూయకుండా వదిలేసిన గేట్ల రోప్‌లు అధ్వానస్థితికి చేరుకుని ప్రమాదభరితంగా ఉన్నాయి. వాటి స్థానంలో కొత్త రోప్స్ ఏర్పాటు పనులు ప్రారంభం అయ్యాయి. 12 గేట్ల రోప్స్‌ను మార్చేలా నిపుణులు కొలతలు తీసి అమర్చే పనుల్లో నిమగ్నమయ్యారు.

వృద్ధుడి అదృశ్యంపై కేసు

నెల్లూరు(క్రైం), ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): నెల్లూరులోని కామాటివీధికి చెందిన రామచంద్రన్ అనే వృద్ధుడి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు రామచంద్రన్ వీఆర్సీ సెంటర్‌లో ఫ్యాన్సీ షాపు నిర్వహిస్తున్నారు. గతనెల 27వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆయన కోసం గాలించినా జాడ తెలియలేదు. ఈ క్రమంలో షాపులో ఓ లెటర్‌ను గుర్తించారు. తాను అప్పులపాలయ్యానని, తనకోసం వెతకవద్దని అందులో రాసి ఉంది. కుటుంబ సభ్యులు శుక్రవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు దర్యాప్తు చేస్తున్నారు.

వరలక్ష్మీ నమోస్తుతే!

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

నెల్లూరు (సాంస్కృతికం), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇంటింటా భక్తులు వరలక్ష్మీదేవిని ప్రత్యేకంగా కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజించారు. ఆలయాలు, అపార్ట్‌మెంట్లలో సామూహికంగా వ్రతాన్ని వైభవంగా నిర్వ హించారు. అమ్మవారి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీ విశేష అలంకారాలు, పూలంగిసేవ కనువిందు చేశాయి. పెంచలకోన, నరసింహ కొండ, నెల్లూరులోని రాజరాజేశ్వరి, ఇరుకళల పరమేశ్వరి, కన్యకాపరమేశ్వరి తదితర ఆలయాల్లో పెద్దఎత్తున పూజలు జరిగాయి.



పొదలకూరు : 60వేల గాజుల అలంకరణలో శ్రీ లక్ష్మి అమ్మవారు



రాపూరు : పెంచలకోనలో విశేష అలంకరణలో ఆదిలక్ష్మి



నెల్లూరు : కన్యకాపరమేశ్వరి ఆలయంలో భక్తులు



నెల్లూరు : రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో భక్తజనం

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

ఉలవపాడు, ఆగస్టు8 (ఆంధ్రజ్యోతి) : ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొనగా డ్రైవర్ మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం వీరేపల్లి జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు, చెన్నైకి చెందిన లారీ ఒంగోలు వైపు వెళుతోంది. మార్గమధ్యలో వీరేపల్లి వద్దకు వచ్చేసరికి హైవే డివైడర్ మధ్యలోని చెట్లకు నీళ్ల పెడుతున్న లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో డ్రైవర్ లారీలో ఇరుక్కుపోయాడు. అపస్మారకస్థితిలో ఉన్న అతన్ని హైవే మొబైల్ పోలీసులు, ఎస్సై అంకమ్మ లారీ నుంచి బయటకు తీసి హైవే అంబులెన్స్‌లో కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మార్గ మధ్యలో చనిపోవడంతో కావలి ఏరియా ఆసుపత్రి మార్చురీలో డ్రైవర్ మృతదేహాన్ని భద్రపరిచారు. మృతుడు చెన్నైలోని పాండురంగ నగర్‌కి చెందిన మహమ్మద్ రియాజ్ అని ఎస్సై తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

తుమ్మలపెంటలో జలజీవన్ మిషన్ శిలాఫలకం, పైలాన్ ధ్వంసం

● టీడీపీ, వైసీపీ నేతల పరస్పర ఆరోపణలు

● పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదుతో కేసు నమోదు

● సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు

కావలి రూరల్ ఆగస్టు 8 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని తుమ్మలపెంట పట్టపుపాలెం సెంటర్‌లో ఏర్పాటు చేసిన జలజీవన్ మిషన్ పథకం పైలాన్‌ను, శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు, ఇంటింటికి తాగునీరు అందించేందుకు 2021లో రూ. 33 కోట్ల కేంద్రం నిధులతో జలజీవన్ మిషన్‌ను గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, అప్పటి మంత్రి మేకపాటి గౌతంరెడ్డి చేతుల మీదుగా పైలాన్, శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఆ పైలాన్ చుట్టూ వైసీపీ నేతల ఇళ్ల స్థలాలు ఉండటం, ఆ సెంటర్‌లో స్థలానికి మంచి ధర పలకటంతో పైలాన్ చుట్టూ ఉన్న సుమారు 64 సెంట్ల ప్రభుత్వ భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అక్రమ లేఅవుట్‌లపై ఉక్కుపాదం మోపిన ఎమ్పీడీవో శ్రీదేవి, పోలీసుల సాయంతో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ స్థలానికి రక్షణ కల్పించారు. స్థలం చుట్టూ ట్రెంచ్ వేయించారు.

అర్ధరాత్రి విధ్వంసం

పైలాన్, శిలాఫలకం తమ స్థలాలకు అడ్డుగా ఉందని ఈనెల 6న అర్ధరాత్రి సమయంలో తుమ్మలపెంట సెంటర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేసి కొందరు వైసీపీ నేతలు ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్‌తో పైలాన్, శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. అర్ధరాత్రి విద్యుత్ సరఫరా నిలిపివేయటంతో అనుమానించిన కొందరు గ్రామస్థులు శిథిలాల తొలగింపును సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. శిథిలాలను అక్కడ నుంచి తీసుకెళ్లి స్థానిక వైసీపీ నేతకు చెందిన పొలంలో వేశారు. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న అన్నగారిపాలెం పంచాయతీ కార్యదర్శి పెనుగొండయ్య ఎమ్పీడీవో శ్రీదేవికి తెలియచేశారు. ఆమె ఆదేశాల మేరకు పెనుగొండయ్య రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నేతలు, గ్రామస్థులు పైలాన్‌ను, శిలాఫలకం శిథిలాలను పరిశీలించారు. రూరల్ సీఐ రాజేశ్వరరావు, ఎమ్పీడీవో శ్రీదేవి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పైలాన్‌ను, శిలాఫలకం కూల్చి శిథిలాలను తొలగించటంతోపాటు ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా ఏర్పాటు చేసిన ట్రెంచ్ కూడా తొలగించారు. దీంతో ఇది వైసీపీ నేతల పనేనని టీడీపీ నేతలు, గ్రామస్థులు ఆరోపిస్తుంటే... టీడీపీ నేతలే చేయించారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ రాజేశ్వరరావు, సిబ్బంది



తుమ్మలపెంటలో పైలాన్, శిలాఫలకం కూల్చివేసిన ప్రదేశంలో ఉన్న శిథిలాలు